
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
అమరావతి
విజయవాడ
20
★★★★★
శుక్రవారం 5 జనవరి 2018



పుస్తకం పట్టి ఎదిగాం



జెండా ఊపి పుస్తక ప్రియుల పాదయాత్రను ప్రారంభిస్తున్న యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, ఆంధ్రజ్యోతి సంపాదకుడు కె.శ్రీనివాస్ తదితరులు

- మెయిన్‌లో...



పోర్టుకు శంకుస్థాపన

ఖాయం

- అందనంత ఎత్తుకు జిల్లా ప్రగతి
- పక్కా ప్రణాళికతో పని విధానం
- కలెక్టర్ వ్యక్తి కాదు వ్యవస్థ
- బ్యూటిఫుల్ సిటీగా బెజవాడ
- కలెక్టర్ లక్ష్మీకాంతం

15

'కపట ప్రేమ'పై పోలీసు లాఠీ

- స్పృహ కోల్పోయిన నిందితుడు
- ఆస్పత్రి వద్ద బంధువుల ఆందోళన

7

శుద్ధి కథ అడ్డం తిరిగింది



ఆంధ్రజ్యోతికి చిక్కిన తాంత్రిక పూజల ఘటన తాజా విజువల్స్

- 26 అర్ధరాత్రి గుడిలోకి గుమ్మడికాయ, ఇతర పూజా సామగ్రి
- కథలల్లి... అల్లాడుతున్న అధికారులు
- బలిహరణ పూజల్లో పార్థసారథి దిట్ట అంటున్న అర్చక వర్గాలు



సీసీ టీవీ ఫుటేజీలో అర్చకుడు

'శుద్ధి' కథ అడ్డం తిరిగింది. తాంత్రిక పూజలపై కట్టుకథలల్లిన దుర్గగుడి అధికారులు ఇప్పుడు ఆ అల్లికలో చిక్కుకుని అల్లాడుతున్నారు. ఆ రోజు గుడిలోకి గుమ్మడికాయలను, పూజా సామగ్రిని తీసుకెళుతున్నట్టు ఆంధ్రజ్యోతి, ఏబీఎన్ వెలుగులోకి తెచ్చిన 'దృశ్యాలు' స్పష్టం చేస్తున్నాయి. మరోవైపు ఆ రోజు పూజలో పాల్గొన్న పార్థసారథి అలియాస్ రాజా బలిహరణ పూజల్లో సిద్ధహస్తుడని తెలియడం, గతంలో కూడా కొండపై ఈ తరహా పూజలు జరిగిన ఆనవాళ్లు ఉండటం చర్చనీయాంశంగా మారింది.

8

షాపుల వ్యవహారం

ప్రభుత్వ దృష్టికి...

నగర కమిషనర్ నిర్ణయం



నగరంలోని కమర్షియల్ కాంప్లెక్స్‌లో వివాదాస్పదంగా మారిన రెండు దుకాణాల వ్యవహారాన్ని నగర కమిషనర్ నివాస్ ప్రభుత్వం దృష్టికి తీసికెళ్లాలని నిర్ణయించారు. పాలక పక్షంలో చిచ్చుకు కారణమవడమే కాక, వీఎంసీకి తలనొప్పిగా మారిన ఈ దుకాణాల 'బేరం' కథను ప్రభుత్వ కోర్టులో ఉంచడమే సముచితమని కమిషనర్ భావిస్తున్నారు.

వివరాలు 14లో




రహదారే వేదికగా...

గానలహరి

» ధర్మప్రచారానికి వినూత్న మార్గం
» వృత్తి టైలరింగ్...ప్రవృత్తి కళారాధన
» సమాజోద్ధరణే ధ్యేయంగా పా(బా)టకచేరి





మానవతా విలువలు మృగ్యమైపోతున్న ఈ రోజుల్లో... ధర్మ ప్రచారానికి వినూత్న మార్గాన్ని ఎంచుకున్నారు ఒక గాయకుడు... వేలకు వేలు పోసి ఆడిటోరియంలలో ప్రదర్శనలు ఇచ్చే స్థోమత లేక రహదారినే వేదిక చేసుకున్నారు.... అది ఆర్జనమార్గంగా మారి... పుణ్యం, పురుషార్థం కలిసి వస్తున్నాయి.

పిల్లల బాధ్యతలు తీరిపోయాయి... నిరంతరం హరినామ స్మరణ చేసుకునే ఆయనకు నాలుగు గోడల మధ్య జీవితం నిరర్థక మనిపించింది.... సమాజోద్ధరణకు ఏదైనా చేయాలనిపించింది... దానికి తనకు వచ్చిన కళనే మార్గంగా ఎంచుకున్నారు.. రహదారినే వేదిక చేసుకున్నారు. ఆయనే రాజవరపు నాగేశ్వరరావు.

గుణదలకు చెందిన నాగేశ్వరరావుకు పాటలంటే మహామక్కువ. ఆ ఇష్టంతోనే సంగీతం కూడా నేర్చుకున్నారు. చిన్ననాటి నుంచి భక్తిపాటలు, సినిమాపాటలు శ్రావ్యంగా పాడేవారు. మధురస్వరం, తాళజ్ఞానం, ఆసక్తి గమనించిన తోటి స్నేహితులు పాటల పోటీల్లో పాడమని ప్రోత్సహించారు. వాటిల్లో పాల్గొని ఎన్నో బహుమతులు గెలుచుకున్నారు. అవి ఆయనలో ఆత్మవిశ్వాసం పెంచాయి...వృత్తిరీత్యా టైలర్ అయినా...అందులో ఆదాయం వస్తున్నా...కళ మీద మక్కువతో దీనిని ఆర్జనమార్గంగా, ధర్మప్రచార సాధనంగా ఎందుకు ఎంచుకోకూడదు అనే ఆలోచన వచ్చింది. తొలుత బ్యాండు మేళం ట్రూపులో చేరారు. పిదప భజన సంఘాలతో కలిసి పెక్కు ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాలు పంచుకున్నారు. ఘంటసాల గీతాలు మధురంగా పాడతారు. కాలక్రమేణా అవకాశాలు తగ్గాయి. కొత్తతరం పాతతరాన్ని పక్కకు నెట్టేసింది. దీంతో కళారాధన ఊపిరిగా చేసుకున్న నాగేశ్వరరావుకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. ఏదైనా కళా సంస్థను ఆశ్రయించమని పలువురు సలహా ఇచ్చారు. లేదా ప్రభుత్వ సహాయాన్ని అర్థించమని ప్రోత్సహించారు. అయితే నాగేశ్వరరావుకు అది ఇష్టంలేదు. వారిని అర్థించి భంగపడేకన్నా... తనంత తానే ఏదైనా ప్రయత్నం చేసుకుందా మనుకున్నారు. ఏ జనమైతే తనను ఆదరించారో... వారిమధ్యకే వెళ్లాలను కున్నారు...ఒక మంచిరోజు చూసుకుని నిండైన ఆత్మవిశ్వాసంతో ఇంటినుంచి బయలు దేరారు..జనం రద్దీగా ఉండే ప్రదేశం చూసుకున్నారు...రోడ్డు పక్కన దుప్పటి వేసుకుని హ్యాండ్‌మైక్‌సెట్ పెట్టుకుని 'శుక్లాంభరధరం విష్ణుం..' అంటూ వినాయక ప్రార్థనతో కచేరీ ప్రారంభించారు. మొదట జనం వింతగా చూడసాగారు. పట్టించుకోకుండా వెళ్ళిపోయారు. అయినా నాగేశ్వరరావు ఆపలేదు. అలా గంటసేపు పాడుతూనే ఉన్నారు....చివరకు ఒక వ్యక్తి వచ్చి పది రూపాయలు ఇచ్చి వెళ్లాడు...నాగేశ్వరరావు పరమానంద భరితుడయ్యారు...కళ బతికే ఉందని గర్వంగా అనుకున్నారు...అప్పటి నుంచి ఏడేళ్లుగా ఏదో ఒక సెంటర్‌లో పాడుతూనే ఉన్నారు...

ఇలా రహదారి పక్కన కూచుకుని పాటలు పాడుకోవడం నామర్దాగా లేదా అని ఆంధ్రజ్యోతి పలకరించినప్పుడు "ఇందులో నామర్దా ఏముంది... పదిమందికి ఆనందాన్ని పంచాలనుకుంటున్నా.. ...ఎంతవస్తే అంతే సరిపెట్టుకుంటా...వేల రూపాయలు పోసి ఆడిటోరియంలలో ప్రదర్శనలిచ్చే ఆర్థిక స్థోమత లేదు...అలా ఏర్పాటు చేసే దాతలు నాకు తెలియరు. అందుకే ఈ మార్గాన్ని ఎంచుకున్నా...ఇది తప్పో, ఒప్పో నాకు తెలియదు... ఎవరైనా దాత అవకాశం ఇస్తే సంతోషం...లేదా కళారాధన చేస్తున్నానని సరిపెట్టుకుంటాను.. అయినా నా లక్ష్యం హరినామ స్మరణ...ధర్మ ప్రచారం... నా ఈ కష్టం కొంతమందిలోనైనా మార్పు తీసుకువస్తే అంతే చాలు..." అంటూ ఆసక్తికరంగా సమాధాన మిచ్చారు.

ఎవరో వస్తారని... ఏదో చేస్తారని అనుకోకుండా...స్వశక్తినే నమ్ముకుంటున్న నాగేశ్వరరావు ఎంచుకున్న మార్గం స్ఫూర్తిదాయకం... ఆయనకు సహాయపడదలచు కున్నా, అవకాశమివ్వదలచుకున్నా 9701382332, 7901487549 నెంబర్‌లో సంప్రదించవచ్చు.

- కృష్ణాడెస్క్

● తెలుసుకుందాం





వాద్యాలకు రాణి వీణ

ఆ తీగ ఎన్నో మధుర రాగాలు పలికిస్తుంది. ఆ రాగాలు మనసులను కూడా శృతి చేస్తాయి. అది వీణలోని గొప్పదనం. సప్తస్వరాలూ పలికించే ఆ వీణా నాదం సకల జీవ రాశులనూ పరవశింపజేస్తుంది. భావాలకు ప్రాణం పోస్తుంది. అవధుల్లేని ఆనందాన్ని ఒక రకంగా.. అంతులేని విషాదాన్ని మరోలా.. ఎలా పలికించినా గుండెలను తాకుతుంది. సప్త స్వరాలనూ పలికించే వీణ కర్ణాటక సంగీతానికే కాదు.. అలనాటి తెలుగు సినిమా పాటలకూ ప్రాణమే. ఒకనాడు వీణ పాట లేకుండా కొందరు సినీ దర్శకులు సినిమానే తీసేవారు కాదంటే అతిశయోక్తి కాదు. రాగానికి ప్రాణమై నిలిచిన అటువంటి వీణ గురించి తెలుసుకుందామా..

● సప్త స్వరాలు పలికించే సంగీత వాద్యం ● కర్ణాటక సంగీతానికి ప్రాణం

విజయవాడ కల్చరల్, జనవరి 4: తంత్రులు లేదా తీగలతో వాయించేవి వీణ, తంబూర, సంతూర్, వయోలిన్, సరోద్, సితార, సారంగి, కడ్డీ వాద్యం మొదలైనవి. వాటిలో ప్రధానమైన భూమిక పోషించే వాటిలో వీణ కూడా ఒకటి. తీగలు మీటుతూ సప్తస్వరాలు అందించే సంగీత వాద్యం. కర్ణాటక సంగీత కచేరీలలో వినియోగిస్తారు. అనుమందరం, మందరం, మందర పంచకం, షడ్జమం అనే నాలుగు తంత్రులపై వీణను బిగిస్తారు. పక్కన శ్రుతితాళాలకు ఉపయుక్తంగా షడ్జమం, పంచమం, తారం అనే మూడు తంత్రులను బిగిస్తారు. సంగీత వాద్యాలలో వీణను సంగీత పరికరాల రాణిగా భావిస్తారు. వీణలలో తంజావూరు వీణకు విశేష ప్రాధాన్యత ఉంది. దీనిని రూపకల్పన చేసి అభివృద్ధి చేసిన వారు 'గోవింద దీక్షితార్'. ఆయన తంజావూరును పాలించిన రఘునాథనాయకుని కొలువులో ఉండేవారు. ఈ వీణను 'సరస్వతీ వీణ' అని కూడా పిలుస్తారు. వీణ నాలుగు అడుగుల పొడవు కలిగి పెద్ద అనునాదనం (కుడం), చెక్క వంతెన (కుడురాయి), బోలుగా ఉండే మెడ (దండి), ఏడు తీగలు ఉంటాయి. వీణను తయారు చేయటానికి వంద సంవత్సరాలపైబడి పెరిగిన పనస చెట్లను వినియోగిస్తారు. ఈ చెట్టు కాండం ఇతర చెట్లవలే పెద్దగా పెరగదు. తేలికగా ఉండటమే కాకుండా మంచి ప్రతిధ్వనిని పలికిస్తుంది. దృఢత్వం, మన్నిక, తేమని తట్టుకోగలగడం తదితర లక్షణాలు కలిగి ఉండటం వల్ల దీనిని విరివిగా వాడతారు. వీణను సాధారణంగా ఒకే కొయ్యతో తయారు చేస్తారు. తంజావూరు వీణను నాలుగు అడుగుల పొడవుతో తయారు చేస్తారు. తేలికైన చెక్కతో చెక్కుతారు. దీనిపై రంగులద్దుతారు.



వీణ వాయించేటప్పుడు కుడిచేత్తో మీటుతూ, దానికి అమర్చి ఉన్న 24 మెట్లు (రెండు స్థాయిలు) దానిలోని స్వరాలకు అనుగుణంగా ఎడమ చేతి వేళ్లతో మెట్టుమీద అదిమిపట్టి ఆయా స్వరాల్ని పలికించాల్సి ఉంటుంది. వీణలో ముఖ్యంగా కుండ, దండి, యాళి (పౌరాణిక జంతువు మెడ ఆకారం), సొరకాయ బుర్ర అనే భాగాలుంటాయి. ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం జిల్లా బొబ్బిలి వీణలను తయారు చేయడంలో ప్రసిద్ధి చెందింది.

వీణల్లో చాలా రకాలు ఉన్నాయి. తంజావూరు వీణలను పనస కర్రతో తయారు చేస్తారు. మైసూరులో నల్లకర్రతో తయారు చేస్తారు. కేరళలోని త్రివేండ్రంలో కూడా వీణలు తయారు చేస్తారు.

17వ శతాబ్ధంలో బొబ్బిలి సంస్థానాన్ని స్థాపించిన పెదరాయుడికి కళలంటే ఆసక్తి. ఖాళీ సమయాల్లో వీణ వాయించేవారు. వీణను గొల్లపల్లికి చెందిన సర్వసిద్ధి వర్గానికి చెందిన కళాకారులు తయారు చేస్తే సంస్థానంలోని మహిళలు వాయించేవారు. రాజులు వీటిని ఆంగ్లేయ సందర్శకులకు బహుమానంగా ఇచ్చే వారు. కళాకారులను ఘనంగా సత్కరించేవాళ్లు. వీణలు తయారు చేయడం తరతరాలుగా వీరు వృత్తిగా కొనసాగిస్తున్నారు. ఇప్పుడు అక్కడ కేవలం 40 మంది కళాకారులు మాత్రమే ఈ పనిలో నిమగ్నమై ఉన్నారు.

శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవలు వివరాలు టీటీడీ కళ్యాణ మండపంలోని ఈ దర్శనం కౌంటర్‌లో...

ప్రత్యేక దర్శనం : జనవరి 9 నుంచి ఫిబ్రవరి 28 వరకు అందుబాటులో ఉన్నాయి. జనవరి 24వ తేదీ దర్శనం టికెట్లు జారీ చేయరు.


కాటేజీలు : ఫిబ్రవరి 15, 27, 28 తేదీల్లో మాత్రమే అందుబాటులో ఉన్నాయి.

ఆర్జితం: మార్చి 6వ తేదీకి శుక్రవారం జారీ చేస్తారు.

గమనిక : ఇప్పటి వరకు 60 రోజులు ముందుగా జారీ చేస్తున్న నిజపాదం, సుప్రబాతం, అష్టాదళ పాదపద్మారాధన సేవలు ఈ కౌంటర్‌లలో జారీ చేయటం నిలిపివేశారు.

● రూ.300 టికెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవా టికెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టికెట్ల కోసం వెళ్ళే భక్తులు తమ గుర్తింపు కార్డును, టికెట్లు ఎవరికి తీసుకుంటున్నారో వారి గుర్తింపు కార్డులు కూడా తీసుకువెళ్ళాలి. సేవా టికెట్లు 60 రోజులు ముందుగా, ప్రత్యేక దర్శనం టికెట్లు, కాటేజీలు 120 రోజులు ముందు ఖాళీగా ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

దుర్గగుడిలో ఆర్జిత సేవలు



- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలార్చాన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45 గంటల వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 నుంచి తొమ్మిది గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయినీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 3.30 - 4.30 గంటల మధ్య స్వర్ణపుష్పార్చన
- సాయంత్రం 6- 6.30 పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

అంతర్రాష్ట్ర చీరల దొంగల ముఠా అరెస్టు


అరెస్టయిన చీరల దొంగల ముఠా సభ్యులు

విజయవాడ క్రైం, జనవరి 4: చీరలు కొనేందుకు వచ్చినట్లు నటించి దుకాణాల్లో విలువైన చీరలను దొంగిలించే అంతర్రాష్ట్ర ముఠాను సీసీఎస్ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. విజయవాడ యనమలకుదురుకు చెందిన కంపా రత్నాలు, రామలింగేశ్వర నగర్‌కు చెందిన దేవరకొండ సుభాషిణి, దేవరకొండ శారద, కట్టా యశోద, సాదుపాటి వెంకటేశ్వరమ్మ, సాదుపాటి తిరుపతమ్మ, జి.కొండూరు మండలం చెవుటూరుకు చెందిన పొన్నూరు మల్లి, చిలుకూరి నాగమణి అలియాస్ బుజ్జి, గుంటూరు జిల్లా తాడేపల్లికి చెందిన చదల కనకదుర్గ వరసకు బంధువులు. వీరంతా విజయవాడ పరిసర ప్రాంతాల్లో ఇళ్లను అద్దెకు తీసుకున్నారు. డబ్బున్న వారిలా వేషధారణతో విజయవాడ, ఇతర రాష్ట్రాల్లోని ఖరీదైన చీరల షాపులను దొంగతనాలకు ఎంచుకుంటారు. షాపులోకి ప్రవేశించిన తర్వాత ఖరీదైన చీరలను చూపించమని షాపు వారిని అడుగుతారు. చీరలను చూస్తున్నట్లు నటిస్తూ, షాపు వారిని మాటల్లో పెట్టి, చీరలను కొంగుల్లో పెట్టుకొని ఎవరికీ అనుమానం రాకుండా అక్కడి నుంచి జారుకుంటారు. డిసెంబరు రెండో తేదీన తాడిగడప సెంటర్‌లోని చీరల షాపులోకి ప్రవేశించి ఏడు ఖరీదైన చీరలను దొంగిలించారు. షాపు యజమాని ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన సీసీఎస్ పోలీసులు సీసీ టీవీ ఫుటేజీలను పరిశీలించి నిందితులను గుర్తించారు. ఆ తరువాత పక్కా సమాచారంతో ముఠా నాయకురాలి ఇంటిపై దాడి చేసి, ఆ ఇంట్లో ఉన్న తొమ్మిది మందిని అరెస్టు చేశారు. వారి నుంచి రూ.20 వేలు విలువైన ఏడు చీరలను స్వాధీనం చేసుకున్నారు.

వారు రారు.. వీరు వెళ్లరు

- సరిహద్దుల్లో అసాంఘిక కార్యకలాపాలు
- సుందరయ్య నగర్ కరకట్టపై కోడిపందెం డెన్
- కన్నెత్తి చూడని పోలీసులు

అజిత్‌సింగ్‌నగర్, జనవరి 4: పోలీస్ స్టేషన్ల సరిహద్దు ప్రాంతాలు అసాంఘిక శక్తులకు షెల్టర్ జోన్లుగా మారుతున్నాయి. ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న కొత్తపేట పోలీసులు ఇటు వైపు కన్నెత్తి చూడకపోవడంతో సుందరయ్య నగర్ కరకట్ట ప్రాంతంలో పందెం రాయుళ్లు ఏకంగా డెన్లను సిద్ధం చేశారు. టాస్క్‌ఫోర్స్‌ను కూడా జోన్లుగా విభజించిన నేపథ్యంలో పాయకాపురం పోలీస్ స్టేషన్‌కు అతి సమీపంలోనే కోడిపందేలు, పేకాట జరుగుతున్నా పట్టించుకోవడం లేదు. దీంతో సుందరయ్యనగర్ కరకట్టపై సంక్రాంతికి సై అంటూ పందెం కోళ్లు కాలు దువ్వుతుండగా పందెం రాయుళ్లు పోలీసులకు సవాల్ విసురుతున్నారు. సుందరయ్యనగర్ కర కట్టపై బావాజీపేట ప్రాంతానికి చెందిన ఫైనాన్స్ వ్యాపారి పందెం డెన్‌ను సిద్ధం చేసి, వందల కోళ్లను క్రయ విక్రయాలు చేయడంతో పాటు రాత్రి సమయాల్లో పందేలు నిర్వహిస్తున్నారని 'పందెం డెన్‌లు రెడీ' శీర్షికన ఆంధ్రజ్యోతిలో శనివారం కథనం ప్రచురితమైంది. అయినా కొత్తపేట, టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఇటు వైపు కన్నెత్తి చూడలేదు. తొలుత పాయకాపురం పోలీసులు దాడులకు సిద్ధమైనప్పటికీ కొత్తపేట పోలీస్‌స్టేషన్ పరిధి కావడంతో మిన్నకుండిపోయారు. కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశిస్తున్నా కొత్తపేట, టాస్క్‌ఫోర్స్ పోలీసులకు చీమ కుట్టినట్లయినా లేకపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికైనా పోలీస్ ఉన్నతాధికారులు సరిహద్దు ప్రాంతాల్లో నిఘా ముమ్మరం చేసి, అసాంఘికశక్తుల భరతం పట్టాలని ప్రజలు కోరుతున్నారు.


సుందరయ్య నగర్ కరకట్టపై పందెం కోళ్ల డెన్


ఈవ్‌టీజర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న డీసీపీ గజరావ్ భూపాల్

107 మంది ఈవ్‌టీజర్లకు కౌన్సెలింగ్

విజయవాడ క్రైం, జనవరి 4: గత ఏడాది డిసెంబరు 17 నుంచి ఈ నెల మూడో తేదీ వరకు నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఈవ్‌టీజింగ్ చేస్తూ పట్టుబడ్డ 107 మందికి వాసవ్య మహిళా మండలిలో గురువారం కౌన్సెలింగ్ నిర్వహించారు. నగరంలోని స్టెల్లా కాలేజి, పంటకాలువ రోడ్డు, ముస్తాబాద్ రోడ్డు, నున్న స్వర్ణ థియేటర్, ట్రెండ్ సెట్ ఎదురుగా, కేబీఎన్ కాలేజీ, పంజాసెంటర్, కంకిపాడు బస్టాప్ ప్రాంతాల్లో మహిళలను ఈవ్‌టీజింగ్ చేస్తున్న 107 మందిని మహిళా రక్షక్ బృందాలు పట్టుకున్నాయి. ఈవ్ టీజింగ్ వల్ల జరిగే నష్టాలు, విధించే చట్టాల గురించి వివరించారు. డీసీపీ గజరావ్ భూపాల్, మహిళా పోలీస్ స్టేషన్ ఏసీపీ నాయుడు, మహిళా మండలి సభ్యురాలు చెన్నుపాటి విద్య, మహిళా మిత్ర సభ్యులు పాల్గొన్నారు.

టిప్పర్ ఢీకొని ఒకరి మృతి

కేసరపల్లి (గన్నవరం), జనవరి 4: కేసరపల్లి - సావారిగూడెం క్రాసింగ్ వద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. విజయవాడకు చెందిన షేక్ బాషా (39) ద్విచక్ర వాహనంపై గన్నవరం వస్తుండగా టిప్పర్ ఢీ కొట్టింది. తీవ్రంగా గాయపడిన అతన్ని ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. వాహనంపై ఉన్న మరో వ్యక్తికీ గాయాలయ్యాయి. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

13.86 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత


పట్టుబడిన రేషన్ బియ్యం బస్తాలు

ఉయ్యూరు, జనవరి 4: అక్రమంగా తరలిస్తున్న 13.86 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని రెవెన్యూ అధికారులు గురువారం పట్టుకున్నారు. పట్టణానికి చెందిన కంతేటి నిరంజన్ కుమార్ ద్విచక్ర వాహనంపై రెండు సంచుల్లో రేషన్ బియ్యం తీసుకెళ్తున్నట్లు సమాచారం అందుకున్న ఆర్ఐ సుందరరావు, వీఆర్వో ప్రసాద్ స్థానిక తాండవలక్ష్మి థియేటర్ సెంటర్ సమీపంలో కాపుకాసి పట్టుకున్నారు. బియ్యం ఎక్కడ నుంచి తీసుకెళ్తున్నావని ప్రశ్నించగా గిరిజన కాలనీలో కొందరి వద్ద కొనుగోలు చేసినట్లు చెప్పాడు. అనుమానంతో కేసీపీ సమీపంలోని అతని ఇంటి వద్ద సోదా చేయడంతో బ్రాండెడ్ బియ్యం సంచుల్లో ప్యాక్ చేసి ఉన్న రేషన్ బియ్యాన్ని కనుగొన్నారు. పట్టుబడ్డ బియ్యం స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఆర్ఐ సుందరరావు తెలిపారు.

అది బొమ్మ తుపాకీ

గన్నవరం, జనవరి 4: గన్నవరం విమానాశ్రయంలో బుధవారం స్వాధీనం చేసుకున్న తుపాకీని ఎయిర్ రైఫిల్‌గా నిర్ధారించినట్లు తెలిసింది. సీఐ శ్రీధర్‌కుమార్ కథనం ప్రకారం తణుకుకు చెందిన వెంకటేష్ తన చిన్న వయస్సులో ఎయిర్ రైఫిల్‌ను ఆడుకునేందుకు కొనుగోలు చేసినట్లు చెప్పారు. పుణేలో చదువుకునేందుకు వెళుతున్న ఆ యువకుడు తనతో తీసుకు వెళుతుండగా విమానాశ్రయం భద్రతా సిబ్బంది గుర్తించారు. దానిని స్వాధీనం చేసుకొని విజయవాడ నిర్ధారణ కేంద్రానికి తీసుకెళ్లగా బొమ్మ తుపాకీగా గుర్తించారని చెప్పారు. తండ్రిని పిలిపించి వెంకటేష్‌ను, బొమ్మ తుపాకీని ఇచ్చి పంపినట్లు చెప్పారు.

ఉరేసుకొని యువకుడి ఆత్మహత్య

పమిడిముక్కల, జనవరి 4: ఉయ్యూరు బైపాస్ రోడ్డు ఆర్టీవో ఆఫీస్ సమీపంలోని పొలాల్లో ఒక యువకుడు చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. బిహార్‌కు చెందిన ఇద్దరు యువకులు కేసీపీలో ఆపరేటర్‌గా పనిచేసేందుకు వచ్చారు. వీరిలో సంపత్‌కుమార్ యాదవ్ బుధవారం రాత్రి పొలాల్లో ఉన్న చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అనుమానాస్పద స్థితిలో మృతిగా కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్టు ఎస్సై రమేష్‌కుమార్ తెలిపారు.

మైలవరం
నియోజకవర్గం

మైలవరం, జి.కొండూరు, రెడ్డిగూడెం, ఇబ్రహీంపట్నం,విజయవాడ రూరల్


వినతిపత్రం అందిస్తున్న ఎస్టీయూ నేతలు

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

రెడ్డిగూడెం, జనవరి 4: జన్మభూమి కార్యక్రమంలో భాగంగా గురువారం రంగాపురం వచ్చిన మంత్రి దేవినేని ఉమాకు మండల ఎస్టీయూ నాయకులు సీపీఎస్ రద్దు చేయాలని వినతి పత్రాన్ని అందజేసినట్లు ఎస్టీయూ శాఖ మండలాధ్యక్షుడు అనుగ్రహ ప్రసాద్ తెలిపారు. పాత పెన్షన్ పునరుద్ధరణకు రాష్ట్రంలో 1.80 లక్షల కుటుంబాలు ఎదురుచూస్తున్నట్లు తెలిపారు.

సంక్షిప్తం

చంద్రన్న బీమా అందజేత

జి.కొండూరు, జనవరి 4 : మండల పరిధిలోని కుంటముక్కలకు చెందిన బడుగు సాంబశివరావు గత నెలలో మృతి చెందాడు. చంద్రన్న బీమా కింద మంజూరైన రూ. రెండు లక్షలను ఆయన భార్య వెంకాయమ్మకు టీడీపీ నేతలు గురువారం అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 50 ఏళ్ల లోపు వారు సాధారణ మరణం చెందినా ప్రభుత్వం వారికి చంద్రన్న బీమా కింద రూ. రెండు లక్షలు అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాల కేంద్రం అధ్యక్షుడు లంక రామకృష్ణ, ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు రామారావు, మండల బీసీ సెల్ అధ్యక్షుడు గోళ్ల శ్రీనివాసరావు, మన్నం నాగేశ్వరరావు, కొప్పుల కృష్ణ, మల్లికార్జునరావు పాల్గొన్నారు.

ఫోన్ నెంబర్లు అందించాలి

జి.కొండూరు, జనవరి 4 : ఇమామ్‌లు, మౌజాన్‌లు, మసీదు కమిటీల అధ్యక్షులు జిల్లా మైనార్టీ వక్ఫ్ బోర్డుకు వెంటనే ఫోన్ నెంబర్లు అందించాలని మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి షేక్ కరీముల్లా గురువారం ఒక ప్రకటనలో కోరారు. ప్రభుత్వం మౌజాన్‌లకు, ఇమామ్‌లకు నెల నెలా అందిస్తున్న వేతనాలు సవ్యంగా అందిందీ లేనిదీ, మసీదుల అభివృద్ధికి నిధులు అందుతుందీ లేనిదీ ఐవీఆర్ఎస్ ద్వారా తెలుసుకుంటుంది కనుక వెంటనే మైలవరం నియోజకవర్గంలోని 44 మసీదుల అధ్యక్షులు, ఇమామ్‌లు, మౌజాన్‌లు వారి ఫోన్ నెంబర్లను అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అభివృద్ధి పనులు ప్రారంభం


కంపను తొలగిస్తున్న జేసీబీ

మైలవరం, జనవరి 4 : పేదలకు నివేశనా స్థలాలు మంజూరుకు రంగం సిద్ధమైంది. ఈమేరకు ప్రభుత్వ భూమిలోని చెట్లు, కంప, రాళ్ల తొలగిస్తున్నారు. పేదలకు నివేశనా స్థలాలు ఇచ్చేందుకు ఏడేళ్ల కింద రైతుల నుంచి దాదాపు తొమ్మిది ఎకరాల పైచిలుకు భూమిని ప్రభుత్వం కొనుగోలు చేసింది. అప్పటి నుంచి పేదలకు ఇళ్లు కట్టి ఇవ్వాలన్న ఆలోచనతో పట్టాల పంపిణీ వాయిదా వేస్తూ వస్తున్నారు. ఇళ్లపట్టాల ఇవ్వాలన్న ఒత్తిడి పెరగడంతో భూమిని చదును చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగానే గురువారం తుమ్మ (కంప) చెట్లు తొలగిస్తున్నారు. ఈ పనులను మైలవరం వీఆర్వో దేవప్రియుడు సమక్షంలో చేపట్టారు.

మూడేళ్లకు..

- దాళ్వా సాగుకు రైతుల సన్నద్ధం
- నాలుగు వేల ఎకరాల్లో నాట్లు
- రాయితీపై విత్తనాల సరఫరా
- చెరువు నీళ్లతో పనులు
- సాగర్ జలాలపైనే ఆశలు

రెడ్డిగూడెం, జనవరి 4: మండల పరిధిలోని పలు గ్రామాల్లో గత మూడేళ్ల తర్వాత రైతులు దాళ్వాసాగుకు సన్నద్ధం అవుతున్నారు. సార్వా పంటతో నష్టాలు చవిచూస్తున్న రైతాంగం శ్రీశైలం సాగర్‌లో నీళ్ల ఉండటంతో సాగర్‌జలాలు తప్పకుండా వస్తాయన్న నమ్మకంతో మండలంలోని రెడ్డిగూడెం, అన్నేరావుపేట, మద్దులపర్వ, కూనపరాజుపర్వ, ముచ్చనపల్లి, తాటిగూడెం, నరుకుళ్ళపాడు, రంగాపురం తదితర గ్రామాల్లో రైతులు దాళ్వా సాగుచేస్తున్నారు. నవంబర్‌లో వచ్చిన సాగర్‌జలాలతో చెరువులు నిండటంతో చెరువుల కింద, బోర్ల కింద ఉన్న ఆయకట్టులో దాళ్వాసాగు ముమ్మరంగా చేపడుతున్నారు.

ప్రతి ఏడాది మండల పరిధిలో సార్వా ఏడువేల ఎకరాల్లో వేస్తుండగా మూడేళ్ల తరువాత ఈఏడాది దాళ్వా సాగు సుమారు నాలుగు వేల ఎకరాల్లో సాగుచేసేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. అధికారులు, పాలకులు మాత్రం ఆరుతడి పంటలు పండించుకోవాలని ప్రచారం చేసినప్పటికీ చెరువుల్లో ఉన్న నీటితో రైతులు దాళ్వా సాగుకు మొగ్గుచూపుతున్నారు.

దీనికి తోడు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో దాళ్వా వరి విత్తనాలను సబ్సిడీపై సరఫరా చేయడంతో రైతుల్లో మరింత ఆశలు చిగురిస్తున్నాయి.

సాగర్ జలాలు డిసెంబర్ ఆఖరిలో రావాల్సి ఉండగా నేటికీ రాకపోవడంతో చెరువుల్లో ఉన్న నీటితో దాళ్వాసాగుచేసిన రైతాంగం సాగర్‌జలాలు వస్తాయో రావో అన్న నిరాశలో ఉన్నారు. మంత్రి ఉమా చొరవ తీసుకుని సాగర్ జలాలు తీసుకు వస్తారన్న ఆశలో రైతులు ఉన్నారు.


రెడ్డిగూడెం కేశవరావు చెరువు కింద వేసిన నాట్లు

సాగర్ నీళ్లు వస్తాయనే..



మూడేళ్ల నుంచి దాళ్వాసాగు లేకపోవడంతో ఆర్థికంగా నష్టపోతున్నాం ఈఏడాది చెరువుల్లో ఉన్న సాగర్ జలాలతో దాళ్వా సాగుచేశాం. చెరువుల్లో నీళ్లు ఎండుతున్నాయి. మంత్రి ఉమా చొరవ తీసుకుని సాగర్ జలాలు సరఫరా అయ్యే విధంగా కృషి చేయాలి.

-కొండపల్లి నరసింహారావు రైతు, రెడ్డిగూడెం

స్వచ్ఛ కృష్ణాగా తీర్చిదిద్దాలి

- మంత్రి దేవినేని ఉమా

తుమ్మలపాలెం(ఇబ్రహీంపట్నం) జనవరి, 4: స్వచ్ఛ భారత్‌ను ఆదర్శంగా తీసుకుని స్వచ్ఛ కృష్ణాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మంత్రి దేవినేని ఉమా పిలుపునిచ్చారు. తుమ్మలపాలెం విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మగౌరవ దీక్ష ర్యాలీలో గురువారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛాంధ్రప్రదేశ్ కార్యక్రమం క్షేత్రస్థాయిలో మంచి ఫలితాలు ఇస్తుందన్నారు. ఆడబిడ్డలు ఇబ్బందులు, అవమానాలు ఎదుర్కొకూడదని మొదట ప్రాధాన్యతగా మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తుందన్నారు. వంద శాతం బహిరంగ మల విసర్జన రహిత గ్రామాలే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతుంద న్నారు. ఏడాది కాలంలో అన్ని పట్టణాలను ఓడీఎఫ్‌గా మార్చామన్నారు.

సమాజాన్ని ప్రభావితం చేసేది భావితరలే అని గుర్తించి తొమ్మిదవ తరగతి నుంచి ఓడీఎఫ్‌పై ప్రాజెక్టు వర్క్ తప్పనిసరి చేసి మార్కులు కేటాయించినట్లు తెలిపారు. చెంబు చచ్చింది-ఆత్మగౌరవం బతికింది అనే నినాదం ప్రజలను చైతన్య పర్చడానికి దోహదపడిందన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మల పాలెం సర్పంచ్ కుమారి, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.


తుమ్మలపాలెం ర్యాలీలో మంత్రి దేవినేని ఉమా

చెంబుల ఊరేగింపు

మైలవరం, జనవరి 4 : బహిరంగ మలవిసర్జన రహిత గ్రామంగా తీర్చిదిద్దే క్రమంలో ఆరుబయట చెంబులతో మల విసర్జన నిషేధం కోరుతూ చెంబు చచ్చింది-ఆత్మగౌరవం బతికింది నినాదంతో మైలవరం, గణపవరంలో చెంబులను ఊరేగించారు. మైలవరం డాక్టర్ హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, ప్రిన్సిపాల్ కె. ప్రమీల, గణపవరంలో ఆదర్శ పాఠశాల విద్యార్థులు హెచ్‌ఎం పి. గోపాల్ చెంబులను పురవీదుల్లో ఊరేగిస్తూ బహిరంగ మల విసర్జన వద్దు అంటూ నినాదాలు చేశారు. మైలవరంలో పంచాయతీ కార్యదర్శి ఎండీ రఫీ ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో ఉపసర్పంచి షహనా, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

కట్టుబడిపాలెంలో ముగ్గుల పోటీలు

జి.కొండూరు, జనవరి 4: ఆత్మగౌరవ దీక్షల్లో భాగంగా మండల పరిధిలోని పినపాక, కట్టుబడిపాలెం గ్రామాల్లో గురువారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. కట్టుబడిపాలెంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలైన వారికి బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసరి కమల, మాజీ సర్పంచ్ బసవబోయిన నాగేశ్వరరావు, టీడీపీ నేతలు బుస్సు కోటేశ్వరరావు, బుస్సు ఏడుకొండలు, దాసరి ఆదాం, వీఆర్వో సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

పినపాకలో ఎంపీయూపీ పాఠశాల విద్యార్థులతో గ్రామ పురవీధుల్లో భారీ ర్యాలీ చేశారు. వ్యక్తిగత మరుగుదొడ్ల వాడకం వల్ల కలిగే లాభాలను వివరిస్తూ విద్యార్థులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గరికపాటి స్వామిదాసు, కార్యదర్శి సీ.హెచ్.వి జయ్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


కట్టుబడిపాలెం ముగ్గుల విజేతలకు బహుమతులు అందజేస్తున్న నాయకులు


కుర్చీలు అందజేస్తున్న దాతలు

పాఠశాలకు కుర్చీల వితరణ

జి.కొండూరు, జనవరి 4 : మండల పరిధిలోని చెర్వుమాధవరం ఎంపీయూపీ పాఠశాలకు విజయవాడ ఆంజనేయ విలాస్ హోటల్ యజమాని సింగంశెట్టి చంద్రశేఖర్ గురువారం 20 కుర్చీలను వితరణగా అందించారు. వీటి విలువ సుమారు రూ.14 వేలు ఉంటుందని హెచ్.ఎం సురేంద్రబాబు తెలిపారు. దాతకు ఉపాధ్యాయులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

టీడీపీ నేత రామకృష్ణకు మాతృ వియోగం


సరస్వతి (ఫైల్)

జి.కొండూరు, జనవరి 4: టీడీపీ మండల పార్టీ మాజీ కార్యదర్శి, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏజీపీ) పజ్జూరు రామకృష్ణకు గురువారం మాతృ వియోగం కల్గింది. ఆయన తల్లి సరస్వతి గుండెపోటుతో గురువారం మృతి చెందారు. జి.కొండూరులో ఆయన స్వగృహంలో ఉంచిన సరస్వతి మృతదేహాన్ని టీడీపీ నేతలు ఉయ్యూరు వెంకట నరసింహారావు, మంగలంపాటి వెంకటేశ్వరరావు, నరసింహారావు, కుక్కల శ్రీనివాసరావు, యమనదల వెంకట్రావ్, తాడికొండ ఉమా సందర్శించి కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు.

నగర వనం నిర్మాణ పనుల పరిశీలన

జక్కంపూడి (విజయవాడ రూరల్), జనవరి 4: జక్కంపూడిలో ఏర్పాటు చేస్తున్న నగర వనం నిర్మాణ పనులను రాష్ట్ర అర్బన్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ చంద్రమోహన్‌రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ ఏడాది మార్చి నాటికి నగర వనం నిర్మాణ పనులను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు. నగర వనం డిజైన్‌లో స్వల్ప మార్పులు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ప్రసాద్, హరిగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

రూ.21 కోట్లతో తాగునీటి పథకం

» ప్రపంచ బ్యాంకు నిధులతో కృష్ణాజలాలు » సంక్రాంతికి కొత్తూరు తాడేపల్లికి నీటి సరఫరా : మంత్రి దేవినేని ఉమా

కె తాడేపల్లి (విజయవాడ రూరల్), జనవరి 4: వియజవాడ రూరల్ మండలంలోని గ్రామాలకు కృష్ణానీటిని సరఫరా చేసేందుకు రూ.21 కోట్లతో తాగునీటి పథకాన్ని ఏర్పాటు చేయనున్నట్లు జలవనరులశాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు వెల్లడించారు. ఇందుకయ్యే మొత్తాన్ని ప్రపంచ బ్యాంకు రుణంగా అందజేయనున్నట్లు తెలిపారు. గొల్లపూడి, రాయనపాడు, పైడూరపాడు, జక్కంపూడి, కొత్తూరు తాడేపల్లి, అంబాపురం, పీ నైనవరం, పాతపాడు, నున్న గ్రామాలకు ఈ పథకం త్వరలోనే అందుబాటులోకి రానున్నట్లు తెలియజేశారు. కొత్తూరు తాడేపల్లి జడ్పీ హైస్కూల్‌లో గురువారం జరిగిన జన్మభూమి మా ఊరు గ్రామ సభకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి ఉమా లబ్ధిదారులకు పింఛన్లు, చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. రైతురథం పథకం కింద మంజూరైన ట్రాక్టర్‌ను రైతు దొంతగాని శివరామకృష్ణయ్యకు జడ్పీటీసీ సభ్యురాలు కందిమళ్ల అంజనీకుమారి అందజేశారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇస్లావతు జ్యోతి, ఉప సర్పంచ్ దొంతగాని వెంకటేశ్వరరావు, ఎంపీపీ వడ్లమూడి జగన్మోహనరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు లక్కంరాజు పుండరీక వరద వర్మ, డిప్యూటీ కలెక్టర్ (అండర్ ట్రైనీ తహసీల్దార్) ఎ.రవీంద్రరావు, మండల ప్రత్యేకాధికారి ఎస్.మనోహరరావు, ఎంపీడీఓ కొడాలి అనురాధ, వ్యవసాయాధికారి మురళీకిశోర్, హౌసింగ్ ఏఈ నెప్రూ, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ నాంచారయ్య, పంచాయతీరాజ్ ఏఈ సోమేశ్వరరావు పాల్గొన్నారు.


కొత్తూరు తాడేపల్లిలోని జన్మభూమి గ్రామసభలో మాట్లాడుతున్న మంత్రి ఉమా


రైతు దొంతగాని శివరామకృష్ణయ్యకు రొటేవేటర్‌ను అందజేస్తున్న అంజనీకుమారి

జన్మభూమిని ఉపయోగించుకోండి

సాంఘిక సంక్షేమశాఖ కమిషనర్ రామారావు

జన్మభూమి మా ఊరు గ్రామ సభలను ప్రజలను ఉపయోగించుకోవాలని సాంఘిక సంక్షేమశాఖ కమిషనర్, జిల్లా ప్రత్యేకాధికారి రామారావు అన్నారు. జక్కంపూడిలో గురువారం సాయంత్రం జరిగిన గ్రామ సభకు ఆయన హాజరయ్యారు. జన్మభూమి వేదికగా అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కొమ్ము రవి, గొల్లపూడి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జాలిపర్తి గోపాలకృష్ణ పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

రెడ్డిగూడెం, జనవరి 4: జన్మభూమి గ్రామసభలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతిఒక్కరికీ పెన్షన్, రేషన్‌కార్డు, పక్కా గృహాలు మంజూరు చేయడం జరుగుతుందని మంత్రి దేవినేని ఉమా అన్నారు. మండలంలోని రంగాపురం గురుకుల పాఠశాలలో గురువారం జరిగిన జన్మభూమి- మాఊరు గ్రామసభలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులు మంత్రిఉమాకు ఘన స్వాగతం పలికారు. రంగాపురం టీడీపీ నాయకులు ఎడ్లబండిపై మంత్రి ఉమాను గ్రామసభకు తీసుకువచ్చారు. అనంతరం చంద్రన్న రైతు రథాన్ని ఉయ్యూరు మోహన్ రెడ్డికి మంత్రి ఉమా అందజేశారు. 9 మంది గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాల కార్యక్ర మంలో పాల్గొన్నారు. డ్వాక్రా గ్రూపులకు బ్యాంక్ లింకేజీ రుణాలు రూ.1,12 కోట్ల చెక్కులను అందజేశారు. 143 మందికి స్కాలర్‌షిప్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు, నూజివీడు డీఎస్పీ శ్రీనివాసరావు, ఎంపీపీ తోటకూర నారాయణరావు, జడ్పీటీసీ సభ్యురాలు విజయలక్ష్మి, అద్దేపల్లి జమలమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు వెంకటేశ్వరమ్మ, చింతా రమాదేవి, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు విజయబాబు, మండల టీడీపీ అధ్యక్షుడు నాగేశ్వరరెడ్డి, కుప్పిరెడ్డి అశోక్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

నిలదీసి పనిచేయించుకోవాలి

తుమ్మలపాలెం(ఇబ్రహీంపట్నం) జనవరి, 4: అధికారులను నిలదీసి పనిచేయించుకోవాలని మంత్రి దేవినేని ఉమా అన్నారు. ఐదవ విడత జన్మభూమి కార్యక్రమం తుమ్మలపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చాలా పారదర్శంగా పనులు చేస్తుందని అన్నారు. కొందరు మహిళలు పింఛన్లు, రేషన్ కార్డులు లంచాలు ఇవ్వనదే ఇవ్వటం లేదని ఫిర్యాదు చేయటంతో అధికారుల తీరుపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు చెన్నుబోయిన రాధ, వైస్ ఎంపీపీ చెరుకూరి వెంకటకృష్ణ, టీడీపీ నాయకులు జంపాల సీతారామయ్య, ఎంపీటీసీ చెల్లు శంకర్రావు, మండల పార్టీ అధ్యక్షుడు రామినేని రాజశేఖర్ పాల్గొన్నారు.

సంక్షిప్తం

టెస్ట్ పేపర్లు పంపిణీ


టెస్ట్ పేపర్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ నాగేశ్వరరావు

మైలవరం టౌన్, జనవరి 4: మండల యూటీఎఫ్ శాఖ ఆధ్వర్యంలో దాతల సహకారంతో పదవ తరగతి మోడల్ టెస్టు పేపర్లను అన్ని జడ్పీ ఉన్నత పాఠశాలల్లో గురువారం విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు హాజరై పేపర్లను ఆయన చేతుల మీదుగా అందజేశారు. అనంతరం నాగేశ్వరరావు మాట్లాడుతూ పదవ తరగతిలో నూటికి నూరుశాతం ఫలితాలు సాధించాలన్నారు. దాతలు పల్లపోతుల వెంకటేశ్వరరావు, సత్యనారాయణరెడ్డి (పద్మావతి బోర్‌వెల్స్), శీలం ప్రతాపరెడ్డి (చంద్రగూడెం), యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి శ్రీను పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు టి. శ్రీనివాసరావు, గంగరాజు, సూర్యకుమారి, రవిబాబు, శంకర్, బాబూరావు, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర విచారణ జరపాలి


మాట్లాడుతున్న మతగురువులు

కొండపల్లి(ఇబ్రహీంపట్నం) జనవరి, 4: రాజమండ్రి మౌజన్ హత్య కేసును సమగ్ర విచారణ జరిపి హత్యకు కారకులైన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని మతగురువు ఎం.ఎ.అల్తాఫ్ రజా డిమాండ్ చేశారు. సయ్యద్ షాబుఖారి మసీద్ ఆవరణలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయేషా మీరా హత్యకేసులా కాకుండా మౌజన్ హత్య కేసు విచారణ చేపట్టాలని కోరారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో హఫీజ్‌సమ్దాని, మౌలానా తన్వీనర్ హఫీజ్, రజ్జాఖ్ సాదిక్ నిజామి పాల్గొన్నారు.

రామినేనికి మంత్రి పరామర్శ

రెడ్డిగూడెం, జనవరి 4 : మండలంలోని బూరుగగూడెం గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామినేని వెంకటేశ్వరరావు తండ్రి నారాయణస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మంత్రి దేవినేని ఉమా, ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు గురువారం రామినేని వెంకటేశ్వరరావును పరామర్శించి నారాయణస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు విజయబాబు, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

కోడి పందేలు నిర్వహిస్తే రౌడీషీట్లు

» పశ్చిమ జోన్ ఏసీపీ రామకృష్ణ

ఇబ్రహీంపట్నం, జనవరి 4: కత్తులు కట్టి కోడి పందేలు నిర్వహిస్తే రౌడీషీట్లు తెరుస్తామని విజయవాడ పశ్చిమ జోన్ ఏసీపీ జి.రామకృష్ణ హెచ్చరించారు. హైకోర్టు ఉత్తర్వులు ప్రకారం మండల స్థాయి కమిటీలను గురువారం నియమించి స్టేషన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ విలేకరులతో మాట్లాడారు. కమిటీలల్లో తహసీల్దార్, సీఐ, ఎస్సైలు, ఎంపీడీవో, వెటర్నరీ వైద్యులు కమిటీ సభ్యులుగా ఉంటారని చెప్పారు. వీరంతా గ్రామ, డివిజన్ స్థాయిలో కోడి పందేల నిర్వహణ చేపట్టకుండా చైతన్య పరిచే విధంగా కార్యక్రమాలు నిర్వహించటమే కాకుండా నిరంతరం అనుమానిత ప్రాంతాల్లో తనిఖీలు చేస్తారని చెప్పారు. జంతువులపై విన్యాసాలు చేసే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. మీ ప్రాంతాల్లో ఎక్కడైనా కోడి పందేలు, జూదం నిర్వహిస్తున్నట్లు తెలిస్తే డయల్ 100కి ఫోన్ చేయాలని చేసిన వారిపేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. కార్యక్రమంలో సీఐ డి.చవాన్, డీటీ వెంకట్రామయ్య, ఎంపీడీవో కె.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ రామకృష్ణ


చర్చలో మాట్లాడుతున్న వెంకట్రామయ్య

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

కొండపల్లి(ఇబ్రహీంపట్నం), జనవరి 4 : పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ వెంకట్రామయ్య అన్నారు. జన్మభూమిలో భాగంగా గురువారం కొండపల్లి బాలుర పాఠశాల నందు ఓడీఎఫ్‌పై చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపట్టిన ఓడీఎఫ్ కార్యక్రమంను అందరూ విజయవంతం చేసే విధంగా ఉండాలన్నారు. బహిరంగ మలవిసర్జన వలన వచ్చే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. జన్మభూమి జరిగే 11రోజులు గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు చుట్టుకుదురు శ్రీనివాసరావు, వీఆర్వో సిరి వెన్నెల తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

జి.కొండూరు, జనవరి 4 : సమస్యల సత్వర పరిష్కారం కోసమే ప్రభుత్వం జన్మభూమి మాఊరు గ్రామ సభలు నిర్వహిస్తుందని మైలవరం నియోజవర్గ ప్రత్యేకాధికారి రామారావు పేర్కొన్నారు. సున్నంపాడు, తెల్లదేరపాడు గ్రామాల్లో గురువారం జన్మభూమి మాఊరు గ్రామ సభలకు ఆయన హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారంతో పాటు అర్హులైన వారికి సంక్షేమ ఫలాలను అందించేందుకు ప్రజల వద్దకే జన్మభూమి సభల ద్వారా అధికారుల్ని ప్రభుత్వం పంపుతుందన్నారు. లబ్ధిదారులకు మంజూరైన రేషన్ కార్డులను, చంద్రన్న సంక్రాంతి కానుకల్ని అందించారు.


ఎట్కిన్‌సన్ స్కూల్ రోడ్డులో పూర్తయిన డ్రెయిన్

అవుట్ పాల్ డ్రెయిన్ పనులు పూర్తి

గొల్లపూడి, జనవరి 4: ఎట్కిన్‌సన్ స్కూల్ రోడ్డువద్ద ఆగిపోయిన అవుట్‌పాల్ డ్రెయిన్ పనులు పూర్తయ్యాయి. హెచ్‌బీ కాలనీ నుంచి వచ్చే ప్రధాన కాలువ బైపాస్ రోడ్డు వద్ద కొంతకాలం నుంచి స్థల సమస్యతో పనులు ఆగిపోయాయి. మిగతా ప్రాంతంలో కాలువ పనులు పూర్తయ్యాయి. గత కొద్ది రోజులుగా ఇక్కడ అడ్డుగా ఉన్న గోడను తొలగించి మిగిలిన కాలువ పనులును పూర్తిచేశారు.

డ్రిప్ ఇరిగేషన్‌తో అధిక దిగుబడులు

మైలవరం, జనవరి 4: డ్రిప్ ఇరిగేషన్ ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని మైలవరం హార్టీకల్చర్ అధికారి ఎన్. అశోక్ పేర్కొన్నారు. మండల పరిధిలోని చంద్రగూడెంలో గురువారం జరిగిన జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో హెచ్‌ఓ అశోక్ రైతులనుద్దేశించి ప్రసంగించారు. చంద్రగూడెంలో దాదాపు వెయ్యి ఎకరాల్లో మల్లెతోటలు సాగవుతున్నాయన్నారు. అధిక దిగుబడులు, మెరుగైన మార్కెటింగ్ విధానాలను మల్లె రైతులకు ప్రయోగాత్మకంగా చూపించడం జరిగిందన్నారు. గత నెలలో తమిళనాడులోని సత్యమంగళం గ్రామంలో సాగవుతోన్న మల్లెతోటలను చంద్రగూడెం రైతులకు చూపించినట్లు చెప్పారు. డ్రిప్ విధానం ఇక్కడ కూడా అమలుపర్చి మల్లెరైతులకు అధిక ఆదాయం సమకూర్చనున్నట్లు చెప్పారు. 40 మంది గర్భిణీలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. తహసీల్దార్ కెవి శివయ్య పలు అభివృద్ధి పథకాలను లబ్ధిదారులకు అందజేశారు. జన్మభూమి స్పెషలాఫీసర్ ప్రభాకర్, ఎంపీడీఓ(ఎఫ్‌ఏసీ) రవి శంకర్, ఏఓ రంగారావు, తాతా పోతురాజు పాల్గొన్నారు.







ప్రసంగ సారాంశాన్ని రాసుకుంటున్న రైతులు



- ఆవు పేడలో పంటలకు మేలు చేసే సూక్ష్మజీవులు
- జెర్సీ జాతి ఆవు ప్రమాదకర జంతువు
- బయోలను ప్రోత్సహిస్తున్న శాస్త్రవేత్తలు
- ప్రకృతి సేద్యం సృష్టికర్త సుభాష్ పాలేకర్

దేశీయ ఆవులే మేలు

అపోహలొద్దు..



జీరో బేస్‌డ్ వ్యవసాయానికి మారిన మొదటి రెండేళ్లు దిగుబడి తగ్గుతుందన్నది కేవలం అపోహ మాత్రమే. నేను ఏడేళ్లుగా ప్రకృతి సేద్యం చేస్తున్నా. గిరిజన ప్రాంతం మర్రిపాకలో 45 ఎకరాలు ఈ పద్ధతిలో 36 రకాల కూరగాయలు పండిస్తున్నా. పెద్ద పెద్ద కమతాలలో కాకుండా మొదట ఓ అరెకరంలో ప్రయత్నిస్తే మంచిది. అందుకే ముందు శిక్షణా తరగతులు అవసరం. అదేవిధంగా ప్రభుత్వం ప్రకృతి సేద్యం చేసే కౌలు రైతులకు బ్యాంకు రుణాలు ఇవ్వటం, దేశీయ ఆవులు సబ్సిడీపై ఇవ్వటం వంటి కార్యక్రమాలు చేపట్టాలి. **- పవన్‌కుమార్, స్వాధికార స్వచ్ఛంద సంస్థ స్థాపకుడు**

దాడి చేస్తారేమో అని బయపడ్డా..



ఆర్థశాస్త్రంలో పీహెచ్‌డీ పూర్తిచేసిన తరువాత రసాయన ఎరువుల వాడకం తగ్గించి వర్మికంపోస్టును ప్రమోట్ చేసి మా సొంత జిల్లా చిత్తూరులో విజయవంతం అయ్యా. ఈ విధానాన్ని సీమలోని జిలాల్లో విస్తరిద్దామనుకున్నా. తిరుపతిలో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ తరగతులు ఏర్పాటు చేశా. శిక్షణా తరగతులు అనంతరం వ్యవసాయ కళాశాలలోని విద్యార్థులు శాస్త్రవేత్తలు ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటు చేయమన్నారు. ఆ సమయంలో విద్యార్థులు దాడి చేస్తారేమోనని భయపడ్డా. ఆ సమయంలో పాలేకర్ శాస్త్రవేత్తల అనుమానాలు నివృత్తం చేశారు. ఆయన ప్రశ్నలకు మాత్రం శాస్త్రవేత్తల వద్ద సమాధానాలు దొరకటం లేదు. **- డాక్టర్ కె.గంగాధర్, చిత్తూరు**

గుంటూరు, జనవరి 4, (ఆంధ్రజ్యోతి): దేశీయ ఆవుల్లోనే పంటకు మేలు చేసే పేడ, మూత్రం ఉంటాయని పెట్టుబడి లేని ప్రకృతి సేద్యం సృష్టికర్త సుభాష్ పాలేకర్ అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం ఎదురుగా గురువారం ఐదో రోజు ప్రకృతి సేద్యంపై శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పాలేకర్ మాట్లాడుతూ ఆవుపేడలో పంటలకు మేలుచేసే కోట్ల సూక్ష్మజీవులు ఉన్నాయన్నారు. పాశ్చాత్య దేశాల నుంచి దిగుమతి చేసుకున్న జెర్సీ ఆవులు జాతి ఆవులు కాదన్నారు. అది ఒక విష జంతువు అని చెప్పారు. ప్రపంచంలో ఎవరైన జెర్సీ జాతిని ఆవుగా రుజువు చేయాలని పాలేకర్ సవాల్ విసిరారు. మన ప్రభుత్వాలు, శాస్త్ర వేత్తలు జెర్సీ ఆవులను ప్రోత్సహిస్తూ, సబ్సిడీలు ఇస్తున్నట్లు తెలిపారు. జెర్సీ జాతి మూత్రం, పేడలో మొక్కలకు పనికి వచ్చే పోషక పదార్థాలు లేవన్నారు.

రైతులు ఎకరానికి పది కిలోల ఆవు పేడను మూత్రంతో కలిపి వేయాలని సూచించారు. ప్రస్తుతం రైతులు ఉపయోగిస్తున్న ఎరువులు, పురుగు మందులు పంటలకు మేలు చేయవన్నారు. శక్తి వంతమైన ఎరువులు, పురుగు మందులను భూమిపై వేయడం వలన మట్టిలో ఉండే మొక్కలకు మేలు చేసే వివిధ రకాల సూక్ష్మ జీవులు, పోషక పదార్థాలు నశిస్తాయని సుభాష్ పాలేకర్ ఆవేదన వ్యక్తం చేశారు. పంటలకు సేంద్రీయ, బయో ఎరువులు వేయడం మంచిదని సూచిస్తూ శాస్త్రవేత్తలు ప్రభుత్వాలను తప్పుదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. బయోలు, సేంద్రియాలకు రూ.కోట్లలో ప్రభుత్వాలు సబ్సిడీలు ఇస్తున్నాయన్నారు. అయినా వ్యవసాయ ఉత్పత్తులు ఎందుకు పెరగడం లేదని ప్రశ్నించారు. శాస్త్రవేత్తల పరిశోధనలతో రైతులు ఎందుకు లబ్ధి పొందలేదన్నారు. బయోలు, సేంద్రీయ ఎరువుల కంటే అపరాల పిండిలో ఎక్కువ పదార్థాలు ఉన్నట్లు చెప్పారు.



పాలేకర్‌ను సత్కరిస్తున్న కృష్ణా జడ్పీ మాజీ చైర్మన్ కడియాల రాఘవరావు

పాలేకర్ విధానాలే శరణ్యం...

రైతులకు సుభాష్ పాలేకర్ విధానాలే మంచిదని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కడియాల రాఘరావు సూచించారు. ఐదేళ్ల క్రితం జిల్లాలో మొదటిగా నిర్వహించిన శిక్షణా తరగతులు దశల వారీగా రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకు విస్తరించినట్లు చెప్పారు.

యడ్లపాడుకు చెందిన ప్రాకృతిక రైతు పోపూరి రామారావు మాట్లాడుతూ ప్రకృతి సేద్యం వలన ప్రజలకు మెరుగైన ఆరోగ్యం లభిస్తుందన్నారు. వ్యవసాయ శాఖ ప్రత్యేక కమిషనర్ డాక్టర్ హరి జవహర్‌లాల్ మాట్లాడుతూ రైతులకు వ్యవసాయాన్ని లాభసాటిగా తీర్చిదిద్దటానికే ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జెసీ-2 ముంగా వెంకటేశ్వరరావు, హోంసైన్స్ డీన్ డాక్టర్ నీరజ, వ్యవసాయ శాఖ డీడీలు తిరుపయ్య, రామలింగయ్య, ప్రకృతి సేద్యం జిల్లా అధికారి రామ్మోహన్ తదితరులు ప్రసంగించారు.



బృంద చర్చల్లో పాల్గొన్న యువతీ యువకులు



ప్రకృతి సేద్యంతో పండిన ఉత్పత్తులను వివరిస్తున్న సిబ్బంది



పారిశుధ్య సిబ్బంది..

మెరుగైన సేవలు..

శిక్షణ తరగతులు జరిగే ప్రాంతంలో కాజ పంచాయతీ, పోలీసులు, రెవెన్యూ సిబ్బంది, జీరో బడ్జెట్‌కు చెందిన 200 మంది వాలంటీర్లు మెరుగైన సేవలు అందిస్తున్నారు. గుంటూరు డివిజన్ డీఎల్‌పీవో సుబ్రహ్మణ్యం సిబ్బందికి సలహాలు, సూచనలు ఇస్తున్నారు. వ్యవసాయ శాఖ డీడీలు తిరుపయ్య, రామలింగయ్య, ప్రకృతి సేద్యం జిల్లా అధికారి రామ్మోహన్‌లు గ్రౌండ్‌లో భోజనం, అల్పాహార పంపిణీ వద్ద బాధ్యతలు తీసుకున్నారు. వీరికి జేసీ-2 ముంగా వెంకటేశ్వరరావు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు సలహాలు ఇస్తున్నారు. గురువారం ఉదయం సుమారు 200 మందికి అల్పాహారం తగ్గింది. వెంటనే అధికారులంతా అక్కడే ఉండి అరగంటలో అల్పాహారం తయారు చేయించి సమస్యను పరిష్కరించారు. సుమారు 10 కౌంటర్లు ఏర్పాటు చేసి మినరల్ వాటర్‌ను ఎప్పటికప్పుడు పంపిణీ చేస్తున్నారు. సుమారు ఎనిమిది వేల మంది శిక్షణలో పాల్గొన్నారు.



ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న హరిజవహర్‌లాల్, ముంగా వెంకటేశ్వరరావు

కొండపై ఇలాంటి పూజలు మామూలే!

- ఏడాది కాలంలో రెండుసార్లు
- ఆంజనేయుని గుడి వెనుక 9రోజులపాటు
- ఆనవాళ్లుగా హోమగుండాలు, మట్టిపాత్రలు, ఇటుకలు


గత ఏడాది యాగం జరిగిన ప్రదేశం


యాగశాలలో హోమ గుండాలు

విజయవాడ, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): ఇంద్రకీలాద్రిపై తాంత్రిక పూజలు కొత్తేమీ కాదట. ఏడాది కాలంలో ఇలాంటి పూజ జరగడం రెండవ సారి అని ఆలయ అర్చక వర్గాలు చెబుతున్నాయి. గత ఏడాది కూడా ఇదే తరహాలో గుడిపై ఇలాంటి పూజే నిర్వహించడానికి ఆలయ అధికారి వైదిక కమిటీ సభ్యులను సలహా అడిగారు. వారు గుడిలో ఇలాంటి పూజలు చేయకూడదని స్పష్టంగా చెప్పారు. దుర్గమ్మ ఆలయంలో 8వ శతాబ్దంలో శ్రీ చక్రాన్ని ప్రతిష్ఠించినప్పట్నుంచి కొనసాగుతున్న పూజా విధానాలు తప్ప ఇతర పూజలు నిషిద్ధమని సదరు అధికారికి విస్పష్టంగా వివరించారు. దీంతో ఆ అధికారి తాను చేయాలనుకున్న ప్రత్యేక పూజను ఘాట్‌రోడ్డులోని ఆంజనేయ స్వామి గుడి వెనుక స్థలంలో తొమ్మిది రోజుల పాటు నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజను ప్రైవేట్ వ్యక్తులెవరికో యాగం చేయడానికి అనుమతి ఇచ్చినట్లుగా ప్రచారం చేశారు. ఈ యాగానికి భక్తులను అనుమతించలేదు. ఇదొక ప్రత్యేక యాగంగా చెప్పారు. కిందటేడాది దీపావళి అమావాస్య ముందు రోజున ఈ యాగాన్ని నిర్వహించారు. ఇందులో వినియోగించిన ఇటుకలు, హోమ గుండం అన్ని ఆనవాళ్లు ఇప్పటికీ ఘాట్‌రోడ్డులోనే ఉన్నాయి. ఈ పూజలు జరిగిన రోజులలో ఒక రోజు అమ్మవారి ఆలయం ముందు ఎర్రటి రంగు అన్నాన్ని బలిహరణ ఇచ్చిన సంగతిని అర్చక వర్గాలు గుర్తు చేస్తున్నాయి. ఇదేగాక వివిధ సందర్భాలలో కొత్త విధానాలలో, రక రకాల యాగాలు, రక రకాల పూజలతో ఆలయ నిధులను వ్యయం చేయడం జరిగిందని చెబుతున్నారు. అధికారికి అనుకూలంగా ఉండే కొందరు సభ్యులు తప్ప మిగతా వారు ఈ ప్రత్యేక తంతును వ్యతిరేకిస్తున్నారు. దీంతో డిసెంబరు 26న మంగళవారం అష్టమిరోజున గుడి ప్రాంగణంలో నిర్వహించిన తాంత్రిక పూజపై వైదిక కమిటీకి సమాచారమే లేదు. వైదిక కమిటీ స్థానాచార్యుడు కూడా సెలవులో ఉన్నారు. ఈ పూజ బెడిసి కొడుతుందన్న భావన లేకుండా యథాలాపంగా అధికారి సూచనలతో పూజలు చేసేశారు. రెండు రోజుల తరువాత బహిరంగం కావడంతో దీని నుంచి బయట పడటడానికి రక రకాల ప్రయత్నాలతో వ్యవహారాన్ని తప్పుదారి పట్టించాలని చూశారు. కానీ పోలీసుల సుమోటో విచారణలో పూజలు నిర్వహించడానికి బయటనుంచి వచ్చిన వ్యక్తులు అక్కడ జరిగిన వ్యవహారాన్ని కళ్లకు కట్టినట్లు వివరించారు. అయినప్పటికీ బుధవారం కూడా ఆలయ బాధ్యులు కప్పదాటుగా వ్యవహరించారే తప్ప నిజాలు వెల్లడించలేదు.

దారుణమంటున్న ధార్మిక సంఘాలు

దుర్గమ్మవారు మహాశక్తి సంపన్నురాలు, ఆమెను ప్రసన్నం చేసుకోవడానికి వివిధ రకాల పూజలు ఉంటాయి, ఆమె వాస్తవ రూపాన్ని వేరే చోట ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేయాలంటే చాలా వ్యయమవుతుంది గనుక ఎవరో స్వాముల వారు సలహా ఇస్తే ఆలయ అధికారులు నేరుగా దుర్గమ్మ మూల విరాట్టుకు పూజ చేయడం మహా దారుణమైన విషయమని ధార్మిక సంఘాల వారు విమర్శిస్తున్నారు. దీనిపై లోతైన దర్యాప్తు చేయాల్సిందేనని పట్టు పడుతున్నారు.

ఈ ప్రశ్నలకు సమాధానాలు ఏవీ?

- ఆలయ అధికారులు చెబుతున్నట్లుగా 26వ తేదీ రాత్రి శుద్ధి జరిగితే ఆ సమయంలో గుడికి సంబంధం లేని అర్చకులు ఎందుకు వచ్చారు? వారికి ఎవరు అనుమతి ఇచ్చారు?
- పగటి సమయంలోనే అసలు అర్చకుల బదులు 58 మంది అనధికార అర్చకులు విధులలో ఉండడాన్ని గమనించిన గత ఈవో నరసింగరావు వారిని బయటకు పంపించి, వారిని ఏర్పాటు చేసుకున్న అర్చకులపై చర్యలు తీసుకోలేదా?
- పూజ జరిగిన సమయం అయిన రాత్రి 10 నుంచి 11.30 గంటల మధ్యలో గుడిలోగాని, గుడి ఆవరణలో గాని ఏం జరిగిందో తెలియ చెప్పే 18 సీసీ కెమెరాలల్లోని నిక్షిప్తమైన దృశ్యాలను ఎందుకు విడుదల చేయలేదు?
- ఆలయ తలుపులు మూసి వేసిన తరువాత అక్కడ కాపలా ఉండాల్సిన పరిచారికలు, సిబ్బంది ఏమయ్యారు? వారి వివరాలు సీసీ పుటేజ్‌లో కనిపించాలి కదా?
- శుద్ధి జరగడానికి అనుమతి ఇచ్చామన్న అధికారులు అమ్మవారి కవచాన్ని ఎందుకు తొలగించాల్సి వచ్చిందో సమాధానం చెప్పాల్సి ఉంది
- గతంలో రాష్ట్రపతులు, ఇతర వివిఐపీలు దుర్గగుడికి వచ్చిన సందర్భాలు చాలా ఉన్నాయి. కానీ అర్ధరాత్రి శుద్ధి చేసి ప్రత్యేకంగా అలంకరణ చేసిన సందర్భాలు గతంలో లేవు కదా? ఇప్పుడు మాత్రమే రాష్ట్రపతి భార్య రాక పేరుతో ప్రత్యేక అలంకరణ చేశామని చెప్పడంలో ఆంతర్యమేమిటి?
- ఈ వ్యవహారం మొత్తంపై వారం రోజులుగా గొడవ జరుగుతున్నా వైదిక కమిటీ ముందు ఎందుకు ఈ అంశాన్ని చర్చకు పెట్టలేదు?
- సంఘటన జరిగిన వారం రోజుల వరకు కనీసం శాఖాపరంగా కూడా విచారణ జరిపించక పోవడానికి ఉన్న కారణాలు ఏమిటి.

రేపటి నుంచి జీవన వారసత్వ సంబరాలు

అమరావతి, జనవరి 4: ప్రపంచ వారసత్వ కేంద్రంగా గుర్తింపు పొందిన అమరావతిలో ఈనెల 6వ తేదీ నుంచి 15వరకు సంక్రాంతి జీవన వారసత్వ సంబరాలు-2018 జరగనున్నాయి. వారసత్వ అభివృద్ధి సలహాదారు గల్లా అమరేశ్వర్ పర్యవేక్షణలో జరిగే కార్యక్రమాలు ప్రారంభం రోజున ఎమ్మెల్యే శ్రీధర్‌తో పాటు స్కూల్ ఆఫ్ ప్లానింగ్, ఆర్కిటెక్చర్ డైరెక్టర్ డాక్టర్ మీనాక్షి జైన్ పాల్గొంటున్నారు. ఏపీ హస్తకళల అభివృద్ధి సంస్థ, సృజనాత్మకత సంస్కృతి కమిషన్, అంతర్జాతీయ ఇన్‌క్లూజివ్ పురావస్తుశాఖ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి.

కపట ప్రేమపై పోలీసు లాఠీ

- స్పృహ కోల్పోయిన నిందితుడు
- ఆస్పత్రి వద్ద బంధువుల ఆందోళన

విజయవాడ, జనవరి 4 (ఆంధ్రజ్యోతి) : ప్రేమ పేరుతో అమ్మాయిని మోసం చేసిన కేసులో నిందితుడిపై ఖాకీలు లాఠీ ప్రయోగించారు. ఫలితంగా అతడు స్పృహ కోల్పోయాడు. ఈ ఘటన విజయవాడ మాచవరం పోలీస్‌స్టేషన్‌లో జరిగింది. శ్రీసూర్యారావుపురానికి చెందిన చెన్నకేశవ అనే యువకుడు ఆటోడ్రైవర్. అదే ప్రాంతానికి చెందిన ఇరవై ఏళ్ల బధిర యువతిని ప్రేమించాడు. ఆమెను పెళ్లి చేసుకుంటానని నమ్మించి గర్భవతిని చేశాడు. తర్వాత మొహం చాటేశాడు. దీనిపై బాధితురాలు మాచవరం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. విషయం తెలుసుకుని చెన్నకేశవ పరారవ్వడంతో అతడి తల్లిని పోలీసులు తీసుకెళ్లారు. తర్వాత ఆమెకు బదులు అతడి అన్నయ్య పోలీసులకు లొంగిపోయాడు. అనంతరం అతడి తల్లిదండ్రులు చెన్నకేశవను గురువారం అప్పగించారు. స్టేషన్‌లో పోలీసులు చెన్నకేశవను పెళ్లికి అంగీకరించేలా చేయడానికి లాఠీ ప్రయోగించారు. దీనితో అతడు స్పృహ కోల్పోయాడు. వెంటనే పోలీసు వాహనంలో ప్రభుత్వాసుపత్రికి, ఇక్కడి నుంచి ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు. చెన్నకేశవ స్పృహ కోల్పోయిన విషయం తెలుసుకున్న అతడి కుటుంబ సభ్యులు, మరికొంతమందితో కలిసి ఆస్పత్రి వద్దకు వచ్చారు. పరిస్థితి అదుపు తప్పుతుందని గ్రహించిన మధ్య మండలం సహాయ కమిషనర్ సత్యానందం, మాచవరం ఇన్‌స్పెక్టర్ ఉమామహేశ్వరరావు, పటమట ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ దామోదర్ ఆస్పత్రి వద్దకు చేరుకున్నారు. సిబ్బందిని రప్పించి, ఆందోళన చేస్తున్న వారిని అక్కడి నుంచి చెదరగొట్టారు. 'చెన్నకేశవకు ఏ పాపం తెలియదు. అన్యాయంగా ఇరికించారు.' అని అతడి కుటుంబ సభ్యులు వాపోయారు.

అరెస్టు చేద్దామని వెళ్లాం

- ఉమామహేశ్వరరావు, ఇన్‌స్పెక్టర్

మోసం కేసులో చెన్నకేశవను అరెస్టు చేద్దామని ఆస్పత్రికి వెళ్లాం. అప్పటికే అతడు అక్కడ చికిత్స పొందుతున్నాడు. చికిత్స చేస్తున్నామని వైద్యులు చెప్పడంతో అరెస్టు చేయలేదు.

ఈ విరాళం ఉడుత సాయమే..

● సైనికుల సేవలు ఎనలేనివి ● వారి సంక్షేమానికి రూ.5 లక్షల విరాళం ● ఉదారత చాటుకున్న విలువిద్య క్రీడాకారిణి జ్యోతి సురేఖ



తాడేపల్లి, జనవరి 4: చిన్నతనం నుంచి ఎంతో కష్టపడి తల్లిదండ్రుల ప్రోత్సాహంతో విలువిద్యలో అంతర్జాతీయ స్థాయికి ఎదిగి అర్జున అవార్డు సాధించిన వెన్నం జ్యోతిసురేఖ తన ఉదారతను చాటుకున్నారు. అర్జున అవార్డు ద్వారా వచ్చిన రూ.5లక్షలను భారత సైనిక సంక్షేమానికి విరాళంగా ప్రకటించారు. ఈ మొత్తాన్ని త్వరలో ప్రధానమంత్రికి అందజేస్తానని చెప్పారు. సైనికులు మన కోసం ప్రాణాలను లెక్కచేయకుండా ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయక దేశం కోసం కుటుంబాలను సైతం వదలి విధి నిర్వహణలో అసువులు బాస్తున్నారని జ్యోతి సురేఖ తెలిపారు. ఆ సేవల వల్లే మనం ఇలా వుండగలుగుతున్నామని వారి సంక్షేమం కోసం ఈ విరాళాన్ని ఇస్తున్నానని ఆమె ఆంధ్రజ్యోతికి చెప్పారు. ఈ నగదు అమర సైనిక కుటుంబాలకు వేన్నీళ్లకు చన్నీళ్లు తోడన్నట్టుగా ఉడత సాయంగా ఉపయోగపడతాయన్నారు. వచ్చే మొత్తంలో కొంత మేరకైనా సాయం చేయాలనే సామాజిక కార్యక్రమాలు కూడా చేయాలనే ఉద్దేశం ఉందన్నారు. వరల్డ్ చాంపియన్‌గా నిలవాలని తన లక్ష్యమని అందుకు కఠోర సాధన చేస్తున్నానన్నారు. కోచింగ్‌కు శుక్రవారం ఇటలీ వెళ్తున్నట్టు ఆమె చెప్పారు. కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ పూర్తి చేసి ఎంబీఏ ప్రథమ సంవత్సరం చదువుతున్న జ్యోతిసురేఖ ఇటీవల ఢాకాలో జరిగిన ఏషియన్ ఆర్చరీ చాంపియన్‌షిప్‌లో టీం విభాగంలో పసిడి పతకం, వ్యక్తిగత విభాగంలో కాంస్యం, మిక్స్‌డ్ విభాగంలో రజత పతకాలు సాధించడమే కాక మెక్సికోలో నిర్వహించిన ప్రపంచ ఆర్చరీ చాంపియన్‌షిప్ టీం విభాగంలో రజత పతకాన్ని సాధించింది.

2017 తనకు మరపురాని సంవత్సరమని రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ చేతుల మీదుగా అర్జున అవార్డును అందుకోవడం మరువలేనిదని ఆమె వ్యాఖ్యానించారు. క్రికెట్, షటిల్ వంటి క్రీడలకు ఇస్తున్న ప్రోత్సాహం ఇతర క్రీడలకు ఉండటం లేదనేది బహిరంగ రహస్యమే. ఇటీవల ప్రపంచ ఆర్చరీలో దేశం తరపున రజతం సాధించి తెచ్చిన సందర్భంగా గన్నవరం విమానాశ్రయంలో ఆమెకు స్వాగతం పలికేందుకు కేవలం కొద్ది మంది తప్ప సంబంధిత అధికారులు కూడా అక్కడకు రాకపోవడంపై గతంలో విమర్శలు కూడా వచ్చాయి.

తెలుగునాడు ఉపాధ్యాయ సంఘ డైరీ ఆవిష్కరణ


డైరీ, క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మంత్రి లోకేష్

తెనాలి అర్బన్, జనవరి 4 : రాష్ట్ర తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం డైరీ, క్యాలెండర్‌ను పంచాయతీరాజ్ శాఖమంత్రి నారా లోకేష్ ఆవిష్కరించారు. గురువారం అత్తోట వచ్చిన ఆయనను కలిసిన సంఘ నాయకులు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి వినతిపత్రం అందజేశారు. సీపీఎస్ రద్దుపై కూడా దృష్టి సారించాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి నాగండ్ల శేషగిరిరావు, ఆర్థిక కార్యదర్శి బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

అశ్వమేధ యాగ కలశ యాత్రకు ఆహ్వానం

మంగళగిరి, జనవరి 4: మంగళగిరి ఎన్నారై వైద్యకళాశాల ఆవరణలో శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న అశ్వమేధ మహాయజ్ఞాన్ని పురస్కరించుకుని నిర్వహించనున్న కలశయాత్రకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరుతూ గాయత్రీ పరివార్ ఆధ్వర్యంలో మహిళలు పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తూ ఆహ్వానాలను అందజేశారు. స్థానిక శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారి దేవస్థానం వద్ద నుంచి మహిళా భక్తులు యాగం తాలూకు ఆహ్వానాలతో నాలుగు బృందాలుగా విడిపోయి పట్టణంలోని వీధుల్లో ఇంటింటికి తిరుగుతూ మహిళలకు బొట్టు పెట్టి ఆహ్వాన పత్రికలను అందజేశారు. పట్టణంలో కలశయాత్ర శుక్రవారం ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభం కానుందని నిర్వాహకులు తెలిపారు.


ఆహ్వాన పత్రికలను పంపిణీ చేస్తున్న మహిళలు


పుస్తక మహోత్సవంలో నేడు


● సీవీ సాహిత్యవేదికపై..
- సా.. 3 - 5.45 గంటల మధ్య : 'కథ' అంశంపై సదస్సు
- 6-7గం. మధ్య : రసాయన మూలకాల రహస్యాలు, కుప్పిలి పద్మ కథలు, అభయారణ్యం, ప్రేమ్‌చంద్ కథలు పుస్తకావిష్కరణలు
- రాత్రి 7-8 మధ్య : సాహితీమిత్రులు, విజయవాడ వారి 'ఇంటిపేరు ఇంద్రగంటి' పుస్తకావిష్కరణ
- 8-9 మధ్య : 'లాకర్ నెం. 369' పుస్తకావిష్కరణ.

● అబ్దుల్ కలాం ప్రతిభ వేదికపై..
- సా. 6 గంటలకు : విద్యార్థులకు క్విజ్ పోటీలు

'అమ్మ'కి ఆదివారం లేదా?

అందరి కోసం కష్టపడుతూ ఉండే అమ్మకు ఆదివారం ఎందుకు సెలవు ఇవ్వాలి? ఇప్పటి సమాజం అమ్మను ఏ విధంగా చిత్రీకరిస్తోంది? వంటి అనేక అంశాలతో ప్రముఖ హేతువాద రచయిత్రి రంగనాయకమ్మ రచించిన పుస్తకం "అమ్మ'కి ఆదివారం లేదా?'.. ఈ పుస్తకంలో మొత్తం 50 కథలు పలు అంశాలను సృజియిస్తూ సాగుతాయి. రంగనాయకమ్మ తనదైన శైలిలో విశ్లేషణాత్మకంగా రచించారు.





స్వయం ఉపాధి

ఈ పుస్తకాన్ని బిజనెస్ కన్సల్‌టెంట్ సీఈఓ మైనంపాటి శ్రీనివాసరావు రచించారు. స్వయం ఉపాధి ద్వారా ఎదగాలనుకునే వారికి ఇదొక మంచి పుస్తకం. ప్రాజెక్టు ప్రొఫైల్స్, ప్రారంభం - నిర్వహణ, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, విజయగాథలు వంటి విలువైన సమాచారాన్ని ఈ పుస్తకంలో కేటగిరీల వారీగా రచయిత పొందుపరిచారు. స్వయం ఉపాధికి ఎలాంటి పరిశ్రమలను ఎంపిక చేసుకోవచ్చు? వాటికి పెట్టుబడి ఎంత అవుతుంది? మార్కెటింగ్ ఎలా చేసుకోవచ్చు? వంటి అనేక అంశాలకు సంబంధించిన సమాచారాన్ని ఇందులో పొందుపరిచారు.



మనసులో మాట

ఒకే చోట అందరినీ కలుసుకోవడం అదృష్టం

» శ్రీశ్రీ విశ్వేశ్వరరావు, సాహితీ మిత్రులు



సాహితీ మిత్రులు పేరుతో 15 సంవత్సరాలుగా స్టాల్ ఏర్పాటు చేస్తున్నాం. ఇక్కడ పుస్తకాలు అమ్మడం కంటే రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాక ఇతర ప్రదేశాల నుంచి వచ్చే కవులు, రచయితలు, స్నేహితులను కలుసుకోవడం అదృష్టం. ఈ పుస్తక ప్రదర్శన నాకు బాగా ఉపయోగపడతుంది. పాఠకులు స్టాల్స్‌కు వచ్చి మూడు, నాలుగు గంటలు ఉండి, ప్రతి పుస్తకం చూడడం, అందులో మంచి పుస్తకాన్ని కొనడం ప్రత్యేకత. కొందరైతే ఏకంగా నాలుగు నుంచి ఐదు వేల రూపాయల వరకు పుస్తకాలకు వెచ్చిస్తున్నారు. ఇది పుస్తకాలకున్న గొప్పతనం. ఎన్ని యుగాలు, తరాలు మారినా పుస్తకాలకు ఉన్న ఆదరణ తగ్గదు. మేము పుస్తకాలను ప్రదర్శిస్తే పాఠకులు వచ్చి దర్శిస్తున్నారు. చిన్న పిల్లల అభిరుచికి అనుగుణంగా తల్లిదండ్రులు పుస్తకాలు కొనివ్వడంలేదు. బజ్జీలకు ఖర్చుచేసే డబ్బును పుస్తకాలకు వెచ్చించి, జ్ఞానం సముపార్జించే విధంగా వారిని ప్రోత్సహించాలి.

మాదిరెడ్డి పుస్తకాలకు అదే డిమాండ్

» కె.పతంజలి, క్వాలిటీ పబ్లిషర్స్



30 సంవత్సరాల క్రితం మాదిరెడ్డి సులోచన రచనలకు మంచి ఆదరణ ఉండేది. 30 ఏళ్ల తరువాత వారి కుమారుని ద్వారా 40 పుస్తకాలు రీ ప్రింట్ చేసి మార్కెట్‌లోకి తీసుకువచ్చాం. మరో 30 నవలలు ప్రచురణకు సిద్ధంగా ఉన్నాయి. మాదిరెడ్డితో పాటు యద్దనపూడి సులోచనారాణి, మాలతి చందూర్, వేదుల సూర్యనారాయణ శర్మ పుస్తకాలకు సీనియర్ సిటిజన్లు, మహిళల్లో మంచి ఆదరణ కనిపిస్తోంది. అడిగి మరీ కొంటున్నారు. నవలలు, పిల్లల సాహిత్యం, ఆధ్యాత్మిక పుస్తకాలకు మంచి ఆదరణ కనిపిస్తోంది.

భాషకు భరోసా ఇవ్వండి

» జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి జీవి పూర్ణచంద్



భాషకు భరోసా ఇవ్వాలి. మన రాష్ట్రంలో అటువంటి విధానాలు అమలు కావడం లేదు. కర్నాటక, తమిళనాడుల్లో భాషను కాపాడుకుంటున్నారు. మన రాష్ట్రంలో ప్రభుత్వమే చొరవ తీసుకుని రచయితల పుస్తకాలను కొనుగోలు చేసి విక్రయాలు జరిపే విధంగా చర్యలు తీసుకోవాలి. దీనివల్ల పుస్తక ప్రేమికులను పెంచే అవకాశం కలుగుతుంది. మా స్టాల్‌లో దాదాపు 120 మంది రచయితలు రచించిన పుస్తకాలు అమ్మకాలకు పెట్టాము. ప్రభుత్వం చేయాల్సిన పని మేము చేస్తున్నాం. జిల్లా రచయితల సంఘం కొన్ని సంవత్సరాలుగా స్వచ్ఛందంగా ఈ సేవ చేస్తోంది. ప్రజల నుంచి అదే ఆదరణ కనిపిస్తోంది. కథలు, కవిత్వంతో పాటు విమర్శల మీద ఎక్కువ పుస్తకాలు ఉన్నాయి.

మీక్కావలసింది... ఇక్కడే ఉంది!

● అక్షర దాహం తీర్చే పుస్తక ప్రదర్శన
● సమస్త పుస్తకాలూ ఇక్కడే

ఎవరికి ఏ పుస్తకం కావాలన్నా విజయవాడ పుస్తక మహోత్సవంలోనే. ఇది ఉంది.. అది లేదనే మాటే లేదు. సమస్త పుస్తకాలూ ఇక్కడే కొలువు తీరాయి. అందుకే ఎందరో పుస్తక ప్రియులు, విద్యార్థులు తమకు కావలసిన పుస్తకం ఏదైనా ఈ మహోత్సవం కోసమే ఏడాదంతా ఎదురుచూస్తుంటారు. కొందరిది అవసరం.. మరికొందరిది జిజ్ఞాస. అవసరం కోసం వచ్చే వారు అకడమిక్ స్టాల్స్ ఎక్కడున్నాయో వెదుక్కుంటారు. జిజ్ఞాసతో వచ్చేవారు.. ఆంగ్ల, తెలుగు సాహిత్యం కోసం అన్వేషిస్తారు. వంటలు, ఆధ్యాత్మికం ఇలాంటి స్టాల్స్‌కు వచ్చేవారు అవి ఎక్కడున్నాయో ఆరా తీస్తారు. అందుకే పుస్తక మహోత్సవంలో ఎవరికి కావలసినవి ఏ స్టాల్స్‌లో లభ్యమవుతాయో తెలుసుకుందాం...

- ఆంధ్రజ్యోతి, విజయవాడ)

● విద్యార్థులకు ఏది కావాలన్నా ఇక్కడే..




ఉన్నత విద్య కెరీర్‌కు గీటురాయి. ఉన్నత విద్యలో రాణించాలంటే పోటీ పడాల్సిందే. మంచి భవిష్యత్తు కోసం పోటీ పరీక్షలకు సిద్ధం కావాల్సిందే. ఉన్నత విద్యలో రాణించేందుకు అవసరమైన పాఠ్యాంశాల పుస్తకాలకు, పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేందుకు అవసరమైన పుస్తకాలు ఇక్కడ కొలువు తీరాయి. దిశ పబ్లికేషన్స్ (స్టాల్ నెంబర్ 67, 68) ఒలింపియాడ్ ఎగ్జామ్స్, పీఎంటీ / ఐఐటీ ఫౌండేషన్, సీబీఎస్ఈ బోర్డుకు చెందిన ప్రాథమికోన్నత పుస్తకాలే కాకుండా ఇంజనీరింగ్ పాఠ్య పస్తకాలు, జీ మెయిన్ అండ్ అడ్వాన్స్‌డ్, బిట్‌శాట్, విట్, నీట్, ఏఐఐఎంఎస్, జిప్‌మర్, గేట్ పరీక్షల పుస్తకాలను అందుబాటులో ఉంచింది. సినగేజ్ సంస్థ (76) ఎన్‌టీఎస్ఈ ఫౌండేషన్, సీబీఎస్ఈ / ఎన్‌సీఈఆర్‌టీ, నీట్, జీ - బిట్‌శాట్ వంటి పుస్తకాలను, అతివీర్ పబ్లికేషన్స్ వారు (77) జీ మెయిన్ అండ్ అడ్వాన్స్‌డ్ పుస్తకాలను, ఏసీఈ ఇంజనీరింగ్ పబ్లికేషన్స్ వారు (80) కెరీర్ గైడెన్స్ ఫర్ ఇంజనీర్స్ పేరుతో ఈఎస్ఈ, గేట్, పీఎస్‌యూఎస్‌లకు సంబంధించిన అకడమిక్ పుస్తకాలను అందుబాటులో ఉంచారు.

● ఘుమఘుమల పుస్తకం..





ఘుమఘుమలాడే వంటకాలంటే ఎవరికి ఇష్టం ఉండదు? అయితే రుచికరమైన అన్ని వంటలనూ అందరూ చేసుకోలేరు కదా. స్వయంగా తెలుసుకుని చేసుకోవాలనుకునే వారు పుస్తక మహోత్సవంలో కొలువు తీరిన వంటల పుస్తకాల కోసం వస్తున్నారు. వివిధ రకాల వెరైటీ వంటలు ఎలా తయారు చేసుకోవచ్చో వివరించే పుస్తకాలను కొండవీటి మురళీ సంస్థ (స్టాల్ నెం.48)లో అందుబాటులో ఉంచింది. నాన్‌వెజ్ కర్రీస్, బ్రేక్‌ఫాస్ట్ స్పెషల్, బ్రేక్‌ఫాస్ట్ రెగ్యులర్, వెజ్ కర్రీస్, వెజ్ రైస్ అండ్ బిర్యానీస్, నాన్‌వెజ్ రైస్ అండ్ బిర్యానీస్, వెజ్ కర్రీస్ (స్పెషల్), నాన్ వెజ్ కర్రీస్ (స్పెషల్) వంటి వంటల పుస్తకాలు ప్రత్యేకంగా ఆకట్టుకుంటున్నాయి. ఇక్కడ ఫ్రూట్ జ్యూస్ థెరపీ పుస్తకం ఆకట్టుకుంటోంది. మరుగున పడిపోయిన రోటిపచ్చళ్లకు సోషల్ మీడియాలో ప్రచారం కల్పించి, ఏకంగా వివిధ రకాల పచ్చళ్లను ఎలా చేసుకోవాలో వివరిస్తూ వాసిరెడ్డి పబ్లికేషన్స్ ప్రచురించిన 'రోటి పచ్చళ్లు' (స్టాల్ నెంబర్ 70లో) సందర్శకులను ఆకట్టుకుంటోంది. స్వీట్లు తయారీపై ప్రత్యేక పుస్తకాలు కూడా (స్టాల్ నెం.126, 127ల్లో) అందుబాటులో ఉన్నాయి.



చిరు మువ్వల సవ్వడి


భావి పౌరులను అత్యుత్తమంగా తీర్చిదిద్దటానికి, మంచి వ్యక్తిత్వాన్ని బాల్యం నుంచే అలవరచుకునేలా చేయటానికి సాహిత్యం ఎంతో దోహదం చేస్తుంది. బాల సాహిత్యం ఈ సారి పెద్ద ఎత్తున కొలువుతీరింది. పిల్లలు ఆసక్తిగా చదివే కథల పుస్తకాలు ఎన్నో కొత్తపల్లి ప్రచురణలు (స్టాల్‌నెం. 46, 47లో) లభ్యమవుతున్నాయి, బొమ్మలతో కథలు, గుణింతాలు, ద్విత్వాక్షరాలతో బొమ్మల కథలు, సంయుక్తాక్షరాలతో కథలు, బొమ్మలు-కథకథనం, బొమ్మలతో గేయాలు, పద్యాలపుస్తకాలు విజయవాణి ప్రింటర్స్ (స్టాల్ 64) అందుబాటులో ఉంచింది. బొమ్మల నిఘంటువు, సచిత్ర నిఘంటువు, విద్యార్థి నిఘంటువులు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. మాబడి పాఠశాల మాస పత్రికలు కూడా అందుబాటులో ఉన్నాయి. లీప్ ఫ్రాగ్ సంస్థ (స్టాల్-79) అనేక విజ్ఞానదాయక బొమ్మలు, మ్యాపులు, డ్రాయింగ్ బుక్స్ అందుబాటులో ఉంచింది.





● ఆధ్యాత్మికం

ప్రజల్లో ఆధ్యాత్మిక చింతన పెరుగుతోంది. దీనిని దృష్టిలో ఉంచుకుని కొంతమంది రచయితలు వివిధ రకాల పుస్తకాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. మంత్రోచ్ఛరణ ఎలా? ఏ మంత్రం ఏ రోజు జపించాలి? వంటి అంశాలతో పాటు శ్లోకాలు, పురాణ పుస్తకాలు, శ్రీరామానుజ వాణి భక్తి నివేదన, శ్రీపతి స్తుతిమాల, ధనుర్మాస వ్రతకల్పన, తిరుప్పావై పుస్తకాలు ఇక్కడ (స్టాల్ నెం.5లో) ఉన్నాయి. అష్టాదశ పురాణాలు, వస్తుగుణ ప్రకాశిక, వాస్తు, జ్యోతిష్యాలు, ఆధ్యాత్మికం, లలితా విష్ణు సహస్ర నామములు, కార్తీక పురాణములు, మహాభారతం వంటి పుస్తకాలు గొల్లపూడి వీరాస్వామి సన్స్ (స్టాల్ నెం.59, 60,61.)లో లభ్యమవుతున్నాయి. శక్తి రహస్యం, శివ సహస్ర నామస్తోత్రం వంటి పుస్తకాలు శ్రీ రమణానంద మహర్షి పబ్లికేషన్స్ (63)లో అందుబాటులో ఉన్నాయి.





ప్రదర్శనలో పాల్గొన్న 'కథ'ల చిన్నారులు



పుస్తక ప్రియుల పాదయాత్రలో పాల్గొన్న విద్యార్థినులు

జీవితం బోధపడేది పఠనంతోనే

» పొగాకు బోర్డు కార్యదర్శి శ్రీధర్

విజయవాడ కల్చరల్, జనవరి 4 : పుస్తకాలు చదివితే జీవితం అర్థమవుతుందని పొగాకు బోర్డు కార్యదర్శి, ఐఏఎస్ అధికారి శ్రీధర్ అన్నారు. పుస్తక మహోత్సవం ప్రాంగణంలోని సీవీ సాహిత్య వేదికపై గురువారం డాక్టర్ బి.వి.పట్టాభిరామ్ రచించిన చాణక్య తంత్రం పుస్తకాన్ని మాజీ ఐఏఎస్ అధికారి ప్రభాకర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో శ్రీధర్ మాట్లాడుతూ ఎన్ని సమస్యలు ఎదురైనా లక్ష్య సాధనను విడనాడకూడదన్నారు. జీవిత లక్ష్యం పెద్దదిగా ఉండాలని దానిని సాధించేందుకు నిరంతరం శ్రమించాలని అన్నారు. మాజీ ఐఏఎస్ అధికారి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ చాణక్యుడు రెండు వేల సంవత్సరాలకు పూర్వమే మానవ స్వభావాన్ని, వ్యవస్థ స్వభావాలను అర్థం చేసుకున్నాడన్నారు. ఎమ్మెస్కో అధినేత విజయకుమార్ మాట్లాడుతూ చాణక్యుడి సూత్రాలను అన్వయింపజేస్తూ పట్టాభిరామ్ చాణక్య తంత్రం గ్రంథ రచన చేసిన విధానం అభినందనీయమన్నారు. డాక్టర్ బి.వి.పట్టాభిరామ్ మాట్లాడుతూ తల్లిదండ్రులకు, విద్యార్థులకు, ఉద్యోగులకు, రాజకీయ నాయకులకు ప్రతి ఒక్కరికి చాణక్య తంత్రం చక్కని మార్గదర్శిగా నిలుస్తుందన్నారు.



చాణక్య తంత్రం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ ఐఏఎస్ అధికారి ప్రభాకర్ రెడ్డి, పొగాకు బోర్డు కార్యదర్శి శ్రీధర్, డాక్టర్ పట్టాభిరామ్ తదితరులు

చరిత్రను విస్మరిస్తే భవిష్యత్తు శూన్యం

» ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్

విజయవాడ కల్చరల్, జనవరి 4 : జాత్యాభిమానం లేని ఏ జాతీ పురోగమించదని, చరిత్రను పట్టించుకోని ఏ జాతికీ భవిష్యత్తు ఉండదని ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ హిస్టరీ కాంగ్రెస్ సహకారంతో చరిత్ర కారులు వకుళాభరణం రామకృష్ణ రచించిన సోర్స్ హిస్టరీ అండ్ కల్చరల్ ఆఫ్ తెలుగు స్పీకింగ్ పీపుల్ ఆంగ్ల గ్రంథాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ చరిత్రలో నిలిచే గ్రంథం ఇదని, క్రీస్తు పూర్వం ఐదు వేల నుంచి క్రీస్తుశకం 2016 వరకు తెలుగు జాతి చరిత్రను వకుళాభరణం తొమ్మిది సంకలనాలుగా తీసుకువచ్చేందుకు చేసిన కృషి అభినందనీయమన్నారు. ఎమెస్కో సంపాదకులు డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సభలో ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి ఎల్.వి.సుబ్రహ్మణ్యం, ఆచార్య సోమసుందర్, రచయిత వకుళాభరణం రామకృష్ణ, వ్యాపారవేత్త బొమ్మిడాల కృష్ణమూర్తి, ఆంధ్రజ్యోతి సంపాదకులు కె.శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ హిస్టరీ కార్యదర్శి వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మండలి బుద్ధప్రసాద్, కార్యక్రమంలో ఎడిటర్ కె.శ్రీనివాస్, ఎల్.వి.సుబ్రహ్మణ్యం, వకుళాభరణం రామకృష్ణ తదితరులు





పుస్తక మహోత్సవ ప్రాంగణంలో విద్యార్థులు



పుస్తక భవితకు 'చిన్ని' ఆశ

వార్తలు



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న స్టేట్ ఎడిటర్ పి.లోకేశ్వరి

జిల్లా గెజిటర్ల శాఖ కార్యాలయం ప్రారంభం

కబేళా, జనవరి 4: నూతన రాజధానిగా అమరావతి నగరం అభివృద్ధి చెందుతుండటంతో హైదరాబాద్‌లోని అనేక శాఖలు, నగరానికి తరలివస్తున్నాయి. గురువారం జిల్లా గెజిటర్ల శాఖ కార్యాలయం ఊర్మిళానగర్‌లో ప్రారంభమైంది. జిల్లా గెజిటర్ల శాఖ స్టేట్ ఎడిటర్ పి.లోకేశ్వరి ప్రారంభించిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ నవ సమాజానికి చరిత్ర గురించి తెలియజేయటానికి జిల్లా గెజిటర్ల శాఖ ఉంది. ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి చరిత్రను క్రోడీకరించి, రీసెర్చ్ చేస్తున్నామన్నారు. హయ్యర్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ నగరానికి తరలిరావడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ సత్య నారాయణ, రీసెర్చ్ అసిస్టెంట్ అన్నపూర్ణ, క్లర్కులు, అటెండర్లు హాజరయ్యారు.

గ్లోబల్ శాటిలైట్ ఫోన్ సర్వీస్ విస్తరణ

విజయవాడ, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): గ్లోబల్ శాటిలైట్ ఫోన్ సర్వీస్‌ను విస్తరించడానికి ప్రయత్నాలు చేస్తున్నామని బీఎస్ఎన్ఎల్ సీజీఎం ఏపీ రావు చెప్పారు. గురువారం విజయవాడలోని బీఎస్ఎన్ఎల్ భవన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బీఎస్ఎన్ఎల్ అభివృద్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్లోబల్ శాటిలైట్ ఫోన్ సర్వీస్ (జీఎస్‌పీఎస్) ద్వారా ప్రపంచంలోని ఏ మూల నుంచైనా వాయిస్ కాల్స్, మెస్సేజ్‌ల సౌకర్యాన్ని పొందవచ్చని అన్నారు. దీనిని త్వరలో విస్తరించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. రాష్ట్రంలో ఇప్పుడు 6,14,780 ల్యాండ్ లైన్లు, 2,14,497 బ్రాడ్ బ్యాండ్ల కనెక్షన్లు ఉన్నాయని తెలిపారు. బీఎస్ఎన్ఎల్ ఉత్తమ వైఫై సంస్థగా గుర్తింపు పొందిందని తెలిపారు.

15 నుంచి ముస్లిం గౌరవ యాత్ర

గాంధీనగర్, జనవరి 4: రాష్ట్రంలో ఉన్న ముస్లింలంతా ఐక్యంగా ఉండి, రాజకీయ శక్తిగా ఎదగటానికి జనవరి 15నుంచి ముస్లింల ఆత్మగౌరవ చైతన్య యాత్రను చేపట్టనున్నట్టు ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు షేక్ జలీల్ తెలిపారు. గాంధీనగర్‌లో తమ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో జలీల్ మాట్లాడుతూ 13 జిల్లాలను 26 జిల్లాలుగా విభజించి, అసెంబ్లీ స్థానాలను 225కు పెంచాలని, ముస్లింలకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ముస్లిం ఐక్యవేదిక నాయకులు ఎస్‌కెషాజా, ఎస్‌కె రషీద్ పాల్గొన్నారు.

జ్ఞాననేత్రమే.. ఆసరా

» చేతి వేళ్లతో బ్రెయిలీ లిపిని తాకుతూ, వివరాలు చెప్పే పరిజ్ఞానం

విజయవాడ, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): బహిరంగంగా లోకాన్ని చూడలేరు.. జ్ఞాన నేత్రం ఆసరాతో అంతర్లోకాలను సైతం చూడగలుగుతున్నారు. చేతి వేళ్లతో ప్రత్యేక బ్రెయిలీ లిపిని తాకుతూ ఏ విషయాన్నైనా ఇట్టే చెప్పేయగలుగుతున్నారు. బ్రెయిలీ దినోత్సవం సందర్భంగా విజయవాడ ఎంబీవీకేలో జరిగిన కార్యక్రమంలో పాల్గొనేందుకు విశాఖపట్నం బీచ్‌రోడ్డులో ఉన్న ఏకైక దివ్యాంగుల బాలికల పాఠశాలకు చెందిన కృష్ణవేణి, ఆ స్కూల్ ఉపాధ్యాయుడు తిరుమల ప్రసాద్ (దివ్యాంగుడు)లు అంధులకు అవగాహన కల్పించేందుకు ప్రదర్శన ఏర్పాటు చేశారు. బ్రెయిలీ లిపితో ఏ విషయాన్నయినా చక్కగా చదువుకోవచ్చని ఆ స్కూల్లో పదో తరగతి చదువుతున్న బి.కృష్ణవేణి చెప్పారు. ఏపీ మ్యాప్‌లోని జిల్లాలు, మానవ శరీరంలోని అవయవాలను విపులంగా వివరించారు. జ్ఞాన నేత్రం తెరచి, చేతి వేళ్లతో బ్రెయిలీ లిపిని తాకుతూ ఎన్ని పేజీలయినా చదవవచ్చని ఆమె తెలిపారు. పక్కనే ఉన్న ఉపాధ్యాయుడు తిరుమల ప్రసాద్ మాట్లాడుతూ, డిజిటల్ యాక్సస్ బుల్ ఇన్‌ఫర్మేషన్ సిస్టమ్ (డైసీ) ద్వారా కావాల్సిన సమాచారాన్ని చెవులతో వినవచ్చునని, కమాండింగ్‌లు కూడా వినపడతాయని తెలిపారు. ఇదే తీరులో ప్రత్యేకమైన బ్రెయిలీ టైప్ మిషన్, ల్యాప్‌టాప్‌లను కూడా దివ్యాంగులు ఎలా ఆపరేట్ చేయవచ్చునో తెలిపారు.



బ్రెయిలీ లిపితో మనిషిలోని అవయవాల తీరును వివరిస్తున్న కృష్ణవేణి

దివ్యాంగురాలినన్న బాధ లేదు

కృష్ణవేణి దివ్యాంగురాలైనా చదువులో అందవేసిన చేయి. తాను దివ్యాంగు రాలునని ఏమాత్రం బాధలేదని, నాకు బ్రెయిలీ లిపి వరంగా ఉందని, ఇంట్లో కూడా అందరు తనను బాగా చూసుకు ంటారని 'ఆంధ్రజ్యోతి'తో చెప్పారు. చెల్లెలు ఏడో తరగతి, తమ్ముడు ఐదో తరగతి చదువుతున్నారు. నాన్న, అమ్మ ఉన్నారు. మంచి ఉపాధ్యాయులు ఉన్నారు, చిన్నప్పుడే రెండు కళ్లకు చూపు లేదు. వైద్యులకు చూపించినా ఫలితం లేకపోయింది. ఏమాత్రం దిగులు పడకుండా, చదువుకోమని నన్ను అందరు ప్రోత్సహించారని చెప్పింది. ప్రత్యేక టైప్ మిషన్ 36,000, డైసీ 7000. ల్యాప్ టాప్ అంధులకు చాలా ఉపయోగమని కృష్ణవేణి వివరించింది. బ్రెయిలీ జయంతి సందర్భంగా వేదికపై జరిగిన సభలో విజయవాడ విజయమేరీ అంధుల పాఠశాల విద్యార్థిని చాతుర్య బ్రెయిలీ లిపిలో ఉన్న బ్రెయిలీ చరిత్రను నాన్‌స్టాప్‌గా చదవడం ఆకట్టుకుంది.





విజయవాడ ఎంబీవీకేలో గురువారం జరిగిన అధికారిక కార్యక్రమంలో దివ్యాంగ బాలికలు కూచిపూడి, జానపద నృత్యాలను చేసి అలరించారు

జగన్ పాదయాత్ర అట్టర్ ఫ్లాప్

» వైసీపీ నాయకులు ఆత్మపరిశీలన చేసుకోవాలి

» టీడీపీ రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి పి.అనురాధ

విజయవాడ, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): జగన్ పాదయాత్ర ఎందుకు అట్టర్ ఫ్లాప్ అయిందో వైసీపీ నాయకులు ఆత్మపరిశీలన చేసుకోవాలని, ప్రతి విషయానికి మంత్రి లోకేష్‌ను నిందిస్తూ మాట్లాడడం వారి దిగజారుడు తనానికి నిదర్శనమని టీడీపీ రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి పంచుమర్తి అనురాధ అన్నారు. విజయవాడలోని టీడీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో టీడీపీ విజయం తథ్యమని తెలుసుకున్న వైసీపీ నాయకులు పిచ్చిపట్టి మాట్లాడుతున్నారన్నారు. ప్రతిపక్ష నాయకుడు జగన్, వారి ఎమ్మెల్యేలు అసెంబ్లీకి ఎందుకు రాలేక పోతున్నారు? ఎమ్మెల్సీగా ఎందుకు పోటీ పెట్టలేకపోతున్నారు? నంద్యాల ఉప ఎన్నికల్లో ఎందుకు ఘోర పరాజయం పొందారు? పులివెందులకు ఇన్నేళ్లు ఎందుకు నీళ్లు ఇవ్వలేకపోయారు? వంటి విషయాలపై ఆత్మపరిశీలను చేసుకోవాలని సూచించారు. ఈ విషయంలో జగన్, విజయసాయిరెడ్డిని కూర్చోబెట్టి సమావేశమై రాష్ట్రాభివృద్ధికి ఉపయోగపడే నిర్ణయాలు తీసుకుంటే బాగుంటుందన్నారు. అనవసరంగా లేనిపోని విషయాలకు మంత్రి లోకేష్‌ను అడ్డం పెట్టి విమర్శలు చేయడం మానుకోవాలన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీకి డిపాజిట్ కూడా రాదన్నారు.

శుద్ధి కథ అడ్డం తిరిగింది

»'ఆంధ్రజ్యోతి'కి చిక్కిన తాంత్రిక పూజల ఘటన తాజా విజువల్స్ » 26 అర్ధరాత్రి గుడిలోకి గుమ్మడికాయ, ఇతర పూజా సామాగ్రి » కథలల్లి... అల్లాడుతున్న వైనం »బలిహరణ పూజల్లో పార్థసారథి దిట్ట అంటున్న అర్చక వర్గాలు

విజయవాడ, జనవరి 4 (ఆంధ్రజ్యోతి) : దుర్గ గుడిలో 26వతేదీ రాత్రి జరిగిన తంతుపై అధికారులు కట్టుకథలు అల్లారు. దాని నుంచి తప్పించుకోలేక అల్లాడుతున్నారు. ఆ రోజు వచ్చిన అర్చకుడు పార్థసారథి దసరా అలంకారాల సమయంలో మహిషాసుర మర్ధిని అవతారం రోజే ప్రత్యేకంగా వస్తుంటాడని, ఆ రోజు ప్రత్యేక బలిహరణలు వంటివి ఆయన ద్వారానే జరుగుతాయని అలయ అర్చక వర్గాలు చెబుతున్నారు. 26వ తేదీ రాత్రి కూడా ఆయన గుడికి రావడంతో నిజంగానే ఏదో తంతు జరిగిందన్నది స్పష్టమవుతున్నదని అనుమానించారు. అయితే అధికారులు ఏ పూజ జరగలేదని చెప్పినా తాజా వీడియో ఫుటేజీ మాత్రం పూజలు నిజమేనని స్పష్టమవుతున్నది. పైగా పార్థసారథి ఎలియాస్ రాజా తన ఊరిలో గ్రామ దేవతకు గత కొన్ని సంవత్సరాలుగా పూజలు చేస్తున్నారు. ఆయనకు మాత్రమే ఆ పూజా ప్రక్రియ ఎలా చేయాలో తెలుసు గనుకనే ఆయనను ప్రత్యేకంగా రప్పించారని చెబుతున్నారు. మరోవైపు ఆలయంలో 70 మంది అర్చకులు పనిచేస్తుంటే, గుంటూరు జిల్లా నుంచి, కృష్ణా జిల్లా నుంచి ప్రత్యేక అలంకారంపేరిట రప్పించి డబ్బు చెల్లించవమేమిటని ప్రశ్నిస్తున్నారు. సూత్రధారి బదరీనాథ్ బాబుకు అలంకార బ్రహ్మ అని పేరు ఉందని కూడా ఈవో చెప్పడం విశేషం.

దుర్గగుడి ఘాట్‌రోడ్డులో ఒకసారి, నటరాజ స్వామి గుడి వద్ద ఇంకొకసారి ఈ తరహా కార్యక్రమాలు జరిగినట్లు చెబుతున్నారు. ఈ కార్యక్రమాలకు వేరే ఉద్దేశ్యాలున్నా, బయటికి మాత్రం భక్తులతో కూడా పూజలు చేయించినట్లుగా చెబుతున్నారు. ఆలయ విధానాలకు విరుద్ధంగా పూజలు చేయడం ఇంతకు ముందెన్నడూ జరగలేదని, ఇదే ప్రథమమని కూడా అర్చక వర్గాలు చెబుతున్నాయి. పోలీసుల విచారణలో పూజలు జరిగినట్లు తేలితే దుర్గగుడి ఈవో మాత్రం పూజలు జరగలేదని నివేదిక ఇవ్వడంపై కూడా విస్మయం వ్యక్తమవుతున్నది.

సీఎం ఆదేశాల మేరకు ట్రస్ట్‌బోర్డు సభ్యులతో శాసనమండలిలో ప్రభుత్వ విప్ బుద్దా వెంకన్న గురువారం సమావేశమయ్యారు. ఆలయంలో ట్రస్ట్ బోర్డు సభ్యుల పనితీరు బాగాలేదని ఆయన వార్నింగ్ ఇచ్చినట్లుగా సమాచారం. ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకువెళితే, దానిని సీఎం దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని, వ్యక్తిగతంగా ఎవరూ ఆలయ వివరాలను వెల్లడించవద్దని కూడా సూచించినట్లుగా తెలుస్తోంది. మరోవైపు ట్రస్ట్‌బోర్డు సభ్యులు ఈవోపై ఫిర్యాదుల చిట్టా విప్పినట్టు తెలుస్తోంది.

దుర్గగుడిలో 26 వతేదీ రాత్రి జరిగిన సంఘటనలపై గుడిలో అర్చకులు ఎవరైనా మీడియాకుగాని, ఇతరత్రా వ్యక్తులకు గాని, నేరుగా ఛానల్స్‌లో మాట్లాడడం గాని జరిగితే, మీపై కేసులు బనాయిస్తామని బెదిరింపులు జరిగినట్లుగా తెలుస్తోంది., అర్చకులకు గదిలో మూడున్నర గంటల పాటు క్లాస్ తీసుకున్నట్లుగా తెలుస్తోంది. దీంతో ఏ అర్చకుడు కూడా నోరు విప్పడం లేదు. ప్రభుత్వానికి నివేదిక అందడంతో తదుపరి ఏమి జరగనున్నదన్నదానిపై వేచి చూడాలి.

వృత్తి పన్ను వీఎంసీకే చెల్లించాలి

» రెవెన్యూ ఛాంబరులో కేంద్రీయ ప్రొఫెషనల్ ట్యాక్సు సెల్ ఏర్పాటు

విజయవాడ, జనవరి4, (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం నిర్ధేశించిన సంస్థలు, వ్యాపారులు, ఉద్యోగులు మినహా తక్కిన వ్యాపారులు తదితరులు వారి వృత్తి పన్నులను వీఎంసీకే చెల్లించాలని కార్పొరేషన్ ప్రకటించింది. దీనికోసం వీఎంసీ డిప్యూటీ కమిషనర్(రెవెన్యూ) సుబ్బారావును వృత్తి పన్ను వసూలు అధికారిగా నియమించినట్లుగా కమి షనర్ జె.నివాస్ చెప్పారు. డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) ఛాంబరులో కేంద్రీయ ప్రొఫెషనల్ ట్యాక్స్ సెల్‌ను ఏర్పాటు చేశారు. వృత్తి పన్నును ఆన్‌లైన్ విధానంలో మునిసిపల్ కార్పొరేషన్ వసూలు చేయడానికి ప్రభుత్వం నిర్ధేశించిన రవాణా సంస్థలు, కాంట్రాక్టర్లు, వాణిజ్య వాహనాల డ్రైవర్లు, రిటైల్ మద్యం వ్యాపారులు, డిస్టలరీ వ్యాపారులందరూ ఈ సెల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెప్పారు. వారి పూర్తి వివరాలు, ఫోన్ నెంబర్లు, మెయిల్ ఐడీలతో సహా అందజేయాలని తెలియజేస్తున్నారు.

రిజిస్ట్రేషన్‌కు అందించాల్సిన పత్రాలు

1. సంబంధిత వ్యక్తి సంతకం చేసిన ప్రొఫెషనల్ టాక్స్ సెల్ రిజిస్ట్రేషన్ దరఖాస్తు ఫారం. 2. ఎంటర్‌ప్రైజెస్ పేరు, చిరునామా 3. ఎంటర్‌ప్రైజెస్ ఈ-మెయినల్, మొబైల్ నెంబరు 4. ప్రధాన వ్యాపారం 5. ప్రధాన వస్తువులు 6. గత ఏడాది టర్నోవర్ 7. బ్యాంకు ఖాతా పుస్తకం 8. వ్యాట్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ 9. సేల్ డీడ్ లేదా అద్దె అగ్రిమెంట్ లేదా లీజు డీడ్ లేదా వ్యాపారం జరిగే అదనపు ప్రదేశాలకు అద్దె లేనట్లయితే (బ్రాంచిలకు) 10. నో అబ్జక్షన్ సర్టిఫికెట్ 11 గత ఏడాది ప్రొఫెషనల్ పన్నుల వివరాలు 12. ఉద్యోగుల జాబితా

ప్రొప్రయిటర్ షిప్ సంస్థలు

1. బాధ్యుడయిన వ్యక్తి పేరు, చిరునామా 2. రెండు పాస్‌పోర్టు సైజు ఫోటోలు 3. ఆధార్ కార్డు 4. బాధ్యుడయిన వ్యక్తి పాన్ కార్డు 5. ప్రొప్రయిటర్ నివాస ధ్రువీకరణ పత్రం

కంపెనీలు:1. మెమొరాండమ్ ఆఫ్ అసోసియేషన్ 2. అసోసియేషన్ ఆర్టికల్స్ 3. కంపెనీల రిజిస్ట్రార్ జారీ చేసిన ఇన్ కార్పొరేషన్ సర్టిఫికేట్ 4. డైరెక్టర్ల వివరాలు 5. కంపెనీ పాన్

పార్ట్‌నర్ షిప్ సంస్థలు: 1. పార్ట్‌నర్ షిప్ డిడ్ 2. రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ 3. భాగస్వాముల వివరాలు 4. సంస్థ పాన్. వివరాలకు కార్పొరేషన్‌లోని ప్రొఫెషనల్ ట్యాక్సు సెల్‌ను సంప్రదించవచ్చు. ఫోన్ నంబర్ 9866514170.

నా సినిమాలో.. సందేశం ఉంటుంది

ప్రభాస్ మిర్చి సూపర్‌హిట్.. ఈ సినిమా కథ, మాటలు, దర్శకత్వం వహించింది కొరటాల శివ. మొదటి సినిమాకే గుంటూరు మిర్చి ఘాటు చూపించారు. ఆ వెంటనే మహేష్‌బాబు.. శ్రీమంతుడు.. సూపర్, డూపర్ హిట్.. ఇక మూడో సినిమా జూనియర్ ఎన్టీఆర్.. జనతా గ్యారేజ్ బ్లాక్ బస్టర్.. వరుసగా మూడు సినిమాలతో ముగ్గురు హీరోల ఇమేజ్ అమాంతం పెంచేసిన కొరటాల స్వస్థలం పెదకాకాని. తన బాల్యమిత్రులను, కుటుంబ సభ్యులను కలుసుకునేందుకు స్వగ్రామం విచ్చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన్ను 'ఆంధ్రజ్యోతి' కలిసింది. హ్యాట్రిక్ డైరెక్టర్ తన ప్రస్థానాన్ని చెప్పుకొచ్చారిలా...

- చిన్నప్పటి నుంచి అదే ధ్యాస
- పోసాని కృష్ణమురళి వద్ద పనిచేశా
- తాతయ్య కమ్యూనిస్టు నేత
- ఆంధ్రజ్యోతితో కొరటాల శివ



బాల్యమిత్రులతో సినీదర్శకుడు కొరటాల శివ



ఆంధ్రజ్యోతి తో అతిథి

మా సొంతూరు పెదకాకాని. నాన్న (కొరటాల మోహనరావు) పెదకాకాని పంచాయతీ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా పనిచేశారు. ఆయన మరణానంతరం అమ్మ (సుమతిదేవి) కూడా పంచాయతీరాజ్ శాఖలో ఉద్యోగం చేశారు. వెనిగండ్ల పంచాయతీ కార్యదర్శిగా సుదీర్ఘకాలం పనిచేసి ఉద్యోగ విరమణ చేశారు. నా బాల్యం స్వగ్రామం పెదకాకాని, గుంటూరులో గడిచింది. ఇంటర్‌మీడియట్ వరకు గుంటూరులో చదివి తరువాత బళ్లారిలో బీటెక్ చేశా. చిన్నప్పటి నుంచి కూడా సినిమాలంటే అమితమైన ఇష్టం ఉండేది. సినిమాలకు మంచి కథలు రాయాలని ఆసక్తి ఉండేది. చిన్నప్పుడు అమ్మానాన్నలతో కలిసి సినిమాలకు వెళుతుండేవాడ్ని. ఎప్పటికైనా మంచి కథలు రాసి సినీ రచయితగా గుర్తింపు పొందాలని, దర్శకుడిగానూ రాణించాలనే కోర్కె ఉండేది. అందుకే బీటెక్ పూర్తిచేయగానే 1997లో సినీపరిశ్రమలో అడుగుపెట్టా. నా మేనత్త కొడుకు పోసాని కృష్ణమురళి వద్ద అసిస్టెంట్ రైటర్‌గా చేరి ఐదు సంవత్సరాలు పనిచేశా. స్టోరీ రైటింగ్, స్క్రిప్ట్ రైటింగ్ నేర్చుకున్నా. 2002లో కోరైటర్‌తో కలిసి గర్ల్‌ఫ్రెండ్‌కు రచయితగా పనిచేశా. భద్ర సినిమాకు రచయితగా పనిచేశా. ఆ తర్వాత మున్నా, బృందావనం, ఊసరవెల్లి సినిమాలకు కోరైటర్‌గా పనిచేశా. 2007లో వచ్చిన ఒక్కడున్నాడు సినిమాకు మాటలు రాశా. 2010లో వచ్చిన సింహాకు రచయితగా పనిచేశా.

హ్యాట్రిక్...

కథ, మాటలు, దర్శకత్వం వహించిన తొలిసినిమా.. ప్రభాస్ మిర్చి. 2013లో విడుదలైన మిర్చి సినిమాతో ప్రత్యేక గుర్తింపు వచ్చింది. ఆ తర్వాత కథ, మాటలు, దర్శకత్వం వహించిన మహేష్‌బాబు... శ్రీమంతుడు (2015), మూడో సినిమా జూనియర్ ఎన్టీఆర్... జనతాగ్యారేజ్ (2016) బ్లాక్ బస్టర్‌గా నిలిచాయి. ఈ మూడు సినిమాలు నాకెంతో సంతృప్తినిచ్చాయి. ఆదరించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు. ప్రస్తుతం నాలుగో సినిమా మళ్లీ మహేష్‌బాబుతో తీస్తున్నా. ఈ సినిమాలోనూ హాస్యం, కమర్షియల్, కొత్తదనంతోపాటు అనేక అంశాలను కలబోసి మంచి సందేశాత్మక చిత్రంగా మలుస్తున్నా. ఈ చిత్రాన్ని కూడా ప్రేక్షకులు ఆదరిస్తారనే నమ్మకం ఉంది.

కమర్షియల్, కొత్తదనం ఉండాలి

ప్రస్తుత సమాజంలో అన్నివర్గాల ప్రజలు సినిమాను ఆదరించాలంటే కమర్షియల్ ఎలిమెంట్స్‌తోపాటు కొత్తదనం కూడా ఉండాలి. నేను దర్శకత్వం వహించిన మూడు సినిమాల్లో కొత్తదనాన్ని ప్రేక్షకులకు అందించా. ప్రతి సినిమాలో సామాజిక అంశాలతో కూడిన మంచి సందేశం ఉండాలనేదే నా లక్ష్యం. ఆ దిశగానే ముందు సినిమాలు ఉంటాయి.

ఖాళీ సమయంలో పుస్తకాలు చదువుతా..

చిన్నప్పటి నుంచి పుస్తకాలు ఎక్కువగా చదువుతుండేవాడిని, మంచి మంచి రచనలను నోట్ చేసుకొని వాటిని అనేక పర్యాయాలు పరిశీలిస్తుండేవాడిని. ఇప్పుడు కూడా షూటింగ్ లేని సమయంలో పుస్తకాలు చదవడం, రాయడం అంటే నాకు ఇష్టం.

- గుంటూరు (కార్పొరేషన్)

తాతయ్య కమ్యూనిస్టు నాయకుడు

మా తాతయ్య కొరటాల సాంబయ్య సీపీఎంలో పనిచేశారు. ఆయన పెదకాకాని, పరిసర ప్రాంతాల్లో కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా పేరు గడించారు. నాన్న ఉద్యోగరీత్యా పెదకాకానిలో స్థిరపడి పంచాయతీ కార్యనిర్వహణాధికారిగా పనిచేశారు. మా అన్నయ్య రవీంద్రనాథ్ ప్రస్తుతం పెదకాకాని మండలం నంబూరు పంచాయతీ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు.

అమెరికాలో విద్యాభ్యాసానికి..
ఎస్ఆర్ఎం విద్యార్థుల ఎంపిక

మంగళగిరి రూరల్, జనవరి 4: అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ క్యాలిఫోర్నియా, బర్క్లీలో వ్యాపార నిర్వహణ, అభివృద్ధి కోర్సును అభ్యసించడానికి ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం ఏపీ అమరావతికి చెందిన ఐదుగురు విద్యార్థులు ఎంపికై విద్యాభ్యాసానికి వెళ్ళారని విశ్వవిద్యాలయం ప్రోవైస్ ఛాన్సలర్ డాక్టర్ డి.నారాయణరావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. రెండు విశ్వవిద్యాలయాల మధ్య కుదిరిన విద్యార్థుల పరస్పర బదిలీ అవగాహన ఒప్పందం మేరకు తమ సంస్థకు చెందిన ఐదుగురు విద్యార్థులు తుహిం సర్కార్, ఆయుసి బిస్వాస్, వత్సల్ రాథోడ్, పుష్యమిత్రి, అభిరామి రవిశంకర్ లను యూనివర్సిటీ ఆఫ్ క్యాలిఫోర్నియా , బర్క్లీ ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఈ యూనివర్సిటీలో తమ విద్యార్థులు విద్యను అభ్యసించడానికి ఒక్కో విద్యార్థికి 20 వేల అమెరికన్ డాలర్లు (సుమారు 3 లక్షలు) ఆర్థిక సహాయాన్ని తమ సంస్థ అందజేస్తున్నట్లు నారాయణరావు తెలిపారు. విద్యార్థులు ఈ నెల నుంచి మే నెల వరకూ ఒక సెమిస్టర్‌లో అక్కడే విశ్వవిద్యాలయంలో వారు తమ విద్యాభ్యాసం కొనసాగించేందుకు పయనమై వెళ్ళారన్నారు. ఏపీ రాజధాని పరిధిలో కొత్త వ్యాపార సంస్థలను నెలకొల్పే ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో తమ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఉన్నతస్థాయి వ్యాపార నిర్వహణ - అభివృద్ధి సంస్థను రూ.10 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేస్తున్నట్లు నారాయణరావు తెలిపారు.

ప్రాచీన సాహిత్య విలువలు స్ఫూర్తిదాయకం

- వాటిని నేటి తరానికి అందించాలి
- వీవీఐటీ చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్

గుంటూరు(సాంస్కృతికం), జనవరి 4: విద్యాసంస్థల్లో సాహిత్య సదస్సులు నిర్వహించడం వలన విద్యార్థుల్లో సాహిత్యాభిలాష కలుగుతుందని వీవీఐటీ చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ అన్నారు. గుంటూరు వేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో అజో విభో కందాళం ఫౌండేషన్, సంస్కృతి సంయుక్తాధ్వర్యంలో ఫౌండేషన్ రజతోత్సవాల సందర్భంగా గురువారం నాటిక పోటీల ప్రారంభోత్సవం, నాటికల పుస్తకావిష్కరణ సభ జరిగింది. సభకు సంస్కృతి అధ్యక్షుడు పిన్నమనేని మృత్యుంజయరావు అధ్యక్షత వహించారు. ప్రతిభా వైజయంతి పుస్తకాన్ని ఆవిష్కరించిన వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లాడుతూ ప్రాచీన సాహిత్యం విలువలను నేటి తరానికి అందజేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సాహిత్య సదస్సు నిర్వహించడం వలన విద్యార్థుల్లో భాషపై అభిమానం పెరుగుతుందన్నారు. నాటికల పుస్తకాన్ని ఆవిష్కరించిన వివేకా సర్వీస్ సొసైటీ అధ్యక్షులు అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ అజో విభో కందాళం ఫౌండేషన్ సాహిత్య, నాటక రంగాలకు చేస్తున్న కృషిని ప్రశంసించారు. సభలో రంగస్థల నటుడు, దర్శకుడు కరణం సురేష్, సాహితీవేత్త మోదుగుల రవికృష్ణ, ఫౌండేషన్ అధ్యక్షులు ఆచార్య అప్పాజోస్యుల సత్యనారాయణ, సంస్కృతి వ్యవస్థాపకులు సర్రాజు బాలచందర్, సినీ నటుడు పోలాప్రగడ జనార్థనరావు(జెన్నీ), రోవెన్ విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర ఆచార్యులు డాక్టర్ కందాళం రామానుజాచార్యులు తదితరులు రంగస్థల నటుడు, దర్శకుడు డాక్టర్ డిఎస్ఎన్ మూర్తిని, రంగస్థల నటుడు శనివారపు నరసింహారెడ్డి (జ్యోత్స్న)లను రంగస్థల సేవా మూర్తి జీవితకాల సాధన పురస్కారంతో ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రదర్శించిన నాటికలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కళాంజలి ప్రగతి నగర్ హైదరాబాద్‌వారు అనంతానంతం నాటికను ప్రదర్శించారు. బాలగంగాధర్ తిలక్ మూల కథకు ఏ భాస్కరచంద్ర నాటకీకరణ చేయగా బొల్లా రాధాకృష్ణ దర్శకత్వం వహించారు. రెండో ప్రదర్శనగా స్నేహా ఆర్ట్స్ వింజనంపాడు వారు భూమి దుఃఖం నాటికను ప్రదర్శించారు. రామా చంద్రమౌళి మూలకథకు జీవీఆర్ శర్మ నాటకీకరణ చేయగా ఏపూరి హరిబాబు దర్శకత్వం వహించారు.



అనంతానంతం నాటికలోని సన్నివేశాలు



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వాసిరెడ్డి విద్యాసాగర్, అంబటి మురళీకృష్ణ, ఆచార్య అప్పాజోస్యుల, బాలచందర్ తదితరులు

కార్పొరేషన్, జనవరి 4 : తడిచెత్తను కంపోస్ట్ చేసేలా ఏర్పాటు చేసిన ఆన్‌సైట్ కంపోస్ట్ యూనిట్ పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ నివాస్ ఆదేశించారు. నగర పర్యటనలో భాగంగా నగరంలో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌ను అభివృద్ధి పరిచేందుకు ఏర్పాటు చేసిన ఆన్‌సైట్ కంపోస్ట్ యూనిట్‌లను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంలో నగరంలో పలు ప్రాంతాల నుంచి, వివిధ మార్కెట్‌లలో ఆన్‌సైట్ కంపోస్ట్ నిమిత్తం ఏర్పాటు చేసిన యంత్రాలు, అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పనితీరును పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ముందుగా ఊర్మిళ సుబ్బారావు నగర్ రిజర్వాయర్ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆన్‌సైట్ కంపోస్ట్ యూనిట్ పర్యవేక్షించారు. ప్రతిరోజు పరిసరాల నుంచి ఎంత పరిమాణంలో తడి చెత్తను తరలిస్తున్నదీ, ఎంత మేరకు చెత్తను షెడ్డింగ్ చేస్తున్నదీ అడిగి తెలుసుకొని సూచనలు చేశారు. కబేళా వద్ద ఏర్పాటు చేసిన షెడ్డింగ్ మిషనరీని పరిశీలించి, తక్షణమే మిషన్‌ను వినియోగంలోనికి తీసుకురావాలన్నారు. స్వరాజ్య మైదానం, సింగ్‌నగర్, కాళేశ్వరరావు మార్కెట్, కేదారేశ్వరపేట, పటమట రైతుబాజార్లు, ఏపీఐఐసీ కాలనీలోని ఆన్‌సైట్ కంపోస్ట్ యూనిట్‌లను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ పర్యటనలో కార్పొరేటర్ బొట్టిపాటి సంధ్యారాణి, ఈఈ ఎ.ఎస్.ఎన్ ప్రసాద్, ఏఈ బంగారురాజు తదితర సిబ్బంది పాల్గొన్నారు.



ఆన్‌సైట్ కంపోస్ట్ యూనిట్‌ల పనితీరును పరిశీలిస్తున్న కమిషనర్ నివాస్

పరిసరాలు శుభ్రంగా ఉండాలి

▸▸ఆన్‌సైట్ కంపోస్ట్ యూనిట్‌లను పరిశీలించిన కమిషనర్ నివాస్

నగరంలో టాయిలెట్స్ పరిశీలన

కార్పొరేషన్, జనవరి 4: స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా నగరంలో ఏర్పాటు చేసిన టాయిలెట్స్, యూరినల్స్‌లను క్వాలిటీ కంట్రోల్ ఆఫ్ ఇంజనీరింగ్ న్యూఢిల్లీకి చెందిన లక్ష్మణరావు బృందం గురువారం పరిశీలించారు. ఈ మేరకు నగరంలోని సీవీఆర్ మున్సిపల్ హైస్కూలు, మొగల్రాజపురం బీఎస్‌ఆర్‌కె మున్సిపల్ హైస్కూలు, వన్‌టౌన్ పాదుర్తి సుందరమ్మ బాలికల హైస్కూలు, దుర్గాపురం టీవీఆర్ మున్సిపల్ హైస్కూలు, బీసెంట్ రోడ్డు, బెంజికంపెనీ, బస్‌స్టాండ్, బ్రహ్మణవీధి తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన టాయిలెట్స్‌ను పరిశీలించారు. బహిరంగ మల మూత్ర విసర్జన జరగకుండా ప్రజలకు అందుబాటులో ఉంచిన టాయిలెట్స్, యూరినల్స్‌లలో ఏర్పాటు చేసిన మౌలిక వసతులు, సదుపాయలను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బాబూ శ్రీనివాసన్, సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఇక్బాల్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



మరుగుదొడ్లను పరిశీలిస్తున్న న్యూఢిల్లీకి చెందిన లక్ష్మణరావు బృందం

ఆనంద ఆశ్రమానికి వృద్ధురాలి తరలింపు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కబేళా, జనవరి 4: వృద్ధురాలు పుట్టా శకుంతలను గురువారం అధికారులు పాతపాడులోని ఆనంద ఆశ్రమానికి తరలించారు. 'ఆంధ్రజ్యోతి'లో గురువారం ప్రచురితమైన అమ్మ అడ్డమయిందా? కథనానికి స్పందించిన కలెక్టర్ లక్ష్మీకాంతం, అధికారులను పిలిపించి వృద్ధురాలిని పాతపాడులోని ఆనంద ఆశ్రమంలో చేర్పించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు చైల్డ్ డవలప్‌మెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ మనోరంజని డీసీపీవో, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ విజయకుమార్, వీఆర్వో శ్రీనివాస్ బృందం, వృద్ధురాలు ఉంటున్న ప్రాంతానికి వెళ్లి కొడుకు పుట్టా శివతో మాట్లాడి ఆమెను ఆనంద ఆశ్రమానికి తరలించారు. ఒక దశలో వృద్ధురాలు ఆశ్రమానికి వెళ్లను, ప్రభుత్వం నాకు సొంత గూడు ఏర్పాటు చేయాలని కోరింది. కన్నబిడ్డను నా నుంచి వేరు చేయకండి, నాకు ఇల్లు ఏర్పాటు చేస్తే పిల్లలతో ఇంట్లో కలిసుంటానని కోరింది. శోకతప్త హృదయంతో ఆశ్రమానికి బయలుదేరింది. ఈ సన్నివేశం స్థానికులను కలిచివేసింది. ప్రభుత్వ యంత్రాంగం వృద్ధురాలికి ఇల్లు ఇప్పించాలని పలువురు అభిప్రాయపడ్డారు.



బుక్ ఫెస్టివల్‌లో నెంబర్ 149 బుద్ధభూమి (బౌద్ధ సాంస్కృతిక మాస పత్రిక) స్టాల్‌లో ప్రముఖ బౌద్ధ రచయిత బొర్రా గోవర్ధన్ రాసిన నాన్నమ్మ చెప్పిన జాతక కథలు ఆంధ్రా ఆర్ట్ అకాడమీ ప్రధాన కార్యదర్శి గోళ్ల నారాయణ ఆవిష్కరించారు. కొత్తపల్లి రవిబాబు, దివి కుమార్, లియాకత్ ఆలిబోధి, కృష్ణార్జునబోధి పాల్గొన్నారు.

విజయవాడ కల్చరల్

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న వాటిని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.బఠానీ

2. PEAS

3. मटर



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. hoscol ▶..............
2. mptele ▶..............
3. lyeolw ▶..............
4. inbraow ▶..............
5. lihodya ▶..............

పద్యం

మిరపగింజచూడ మీద నల్లగనుండు
కొరికిచూడ లోనజురుకు మనును
సజ్జనులగువారి సారమిట్లుండురా!
విశ్వదాభిరామ వినురవేమ.

భావం : మిరపకాయ నల్లగా ఉన్నా కొరికితే ఎంత కారంగా ఉంటుందో సజ్జనుల ప్రభావం అలాగే ఉంటుంది. దుర్జనులను మార్చే శక్తి వారికి ఉంటుంది.



ఒరటిల్వే ఎజేహ్లోంగ వానే... దక్షిణాఫ్రికాకు చెందిన ఈ బుడతడి వయసు ఐదేళ్లు. ఇతను ప్రపంచంలోనే అతి చిన్న క్లబ్ డీజేగా చరిత్ర సృష్టించాడు. ఏదో పేరుకు కాదు, అతని బుజ్జి చేతుల్లో డీజే చరిత్రలోని పలు రికార్డులు బద్దలవుతున్నాయి.

డీజే బుడతడు!

ఒరటిల్వే(డీజేఆర్చ్‌జూనియర్)ప్రపంచంలోనే అతి చిన్న వయస్సు డీజేగా గుర్తింపు పొందాడు అతనికి చిన్నతనంలో అతని తండ్రి ఆడుకోవటానికి ఐపాడ్ మిని ఇచ్చాడు. అందులో ఉన్న డీజే యాప్‌లతో ఆడుకోవటం ప్రారంభించాడు. క్రమంక్రమంగా అతనికి డీజే నైపుణ్యాలు అలా చిన్నతనంలోనే అలవాటయ్యాయి. ఆ తరువాత క్లబ్‌ల్లో నేరుగా వేదికలపైనే డీజేను ప్రాక్టీసు చేయటం ప్రారంభించాడు. అలా మూడేళ్ల వయసులోనే పోటీల్లో పాల్గొని పలు బహుమతులు సాధించాడు. అతనికి ప్రేక్షకుల గుంపులు ముందు డీజే ప్రదర్శన చేయటం అంటే చాలా ఇష్టం. కేవలం డీజేగా మాత్రమే కాదు తనదైన స్టైల్స్‌తోనూ ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తాడు. జొహన్నెస్‌బర్గ్ లోని ఓ బార్‌లో గంటసేపు డీజేగా ప్రదర్శన కొనసాగించి ప్రపంచంలోనే అతి చిన్న వయస్సు డీజేగా ఘనతను సాధించాడు. ఇంతకు ముందు ఈ రికార్డు జపాన్ బాలుడు ఆరేళ్ల బాలుడు త్సుకి మొరిటా పేరు మీద ఉంది. ఒరటిల్వే తండ్రి అతని గొప్పతనానికి మురిసిపోతున్నాడు.





సూక్తి

అద్దమే నా మంచి మిత్రుడు. ఎందుకంటే నేను ఏడ్చినప్పుడు అది తిరిగి నవ్వదు కనుక!!

- చార్లీ చాప్లిన్






చుక్కలు కలపండి



బొమ్మ గీయండి



నోరు తిరుగుతోందా?

I Have got a date at a quarter to eight, i will see you at the gate, so don't be late.



పొడుపు కథ

దాస్తే పిడికిలిలో దాగుతుంది....
తీస్తే ఇల్లంతా జారుతుంది.

అవునా?

నాలుకపై సుమారు 9వేల రుచి గ్రంథులుంటాయి.

సామెత

అందరికీ శకునం చెప్పే బల్లి తాను పోయి కుడితిలో పడ్డట్టు!

జవాబులు


జంబ్లింగ్‌వర్డ్స్:1. school 2. temple 3. yellow 4. rainbow 5. holiday పొడుపుకథ : దీపం వెలుగు జనరల్ నాలెడ్జ్ : న్యూయార్క్, నీడను గుర్తించండి:4

జనరల్ నాలెడ్జ్

ఐక్యరాజ్యసమితి ప్రధాన కేంద్ర ఎక్కడ ఉంది?

నీడను గుర్తించండి





షాపుల వ్యవహారం ప్రభుత్వం దృష్టికి ?

» వీఎంసీ మెడకు చుట్టుకున్న వైనం »విమర్శలతో దుమారం రేపుతున్న కార్పొరేటర్లు

» మునిసిపల్ శాఖకు రిపోర్టు పంపే యత్నంలో కమిషనర్» ప్రభుత్వానిదే తుది నిర్ణయం?

విజయవాడ, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): వివాదాస్పదంగా తయారైన రెండు షాపుల కేటాయింపు వ్యవహారం ప్రభుత్వం దృష్టిలో పెట్టాలని నగర కమిషనర్ నిర్ణయించారు. పాలక పక్షంలో చిచ్చు రేపిన ఈ వ్యవహారంలో పై నుంచి వచ్చే ఆదేశాల మేరకు నడుచుకోవాలని ఆయన భావిస్తున్నారు. వీఎంసీ స్వపక్షంలో చిచ్చు రేపిన రెండు షాపుల వ్యవహారం కార్పొరేషన్‌కు శిరోభారంగా మారింది. ఓ ఉన్నతాధికారి జోక్యం, కార్పొరేటర్ల ప్రెస్‌మీట్లు, నగర పాలక సంస్థ అధికారుల చేతివాటం తదితర అంశాలు కార్పొరేషన్‌కు నిద్రలేకుండా చేస్తున్నాయి. సమస్య చినికి చినికి గాలివాన కాకముందే బంతిని ప్రభుత్వం కోర్టులో ఉంచడమే సముచితమని నగర కమిషనర్ జె.నివాస్ భావిస్తున్నారు.

రెండు షాపుల వ్యవహారంపై స్టాండింగ్ కమిటీలో రేగిన రగడ మొదలుకుని ఓటింగ్ వరకు, మేయర్‌ను బెదిరించడం మొదలుకుని 'అది నేనే' అని ఆత్మారి రవికుమార్ వివరణ ఇచ్చే వరకు వరుస కథనాలను 'ఆంధ్రజ్యోతి'ప్రచురించింది. అందులో భాగంగానే బుధవారం 'బేరం కుదిరింది' శీర్షికన ఆ షాపులను రూ.20 లక్షలకు బేరాలు కుదుర్చుకుంటున్న ప్రయత్నాన్ని కూడా వెలుగులోకి తెచ్చింది. కథనాలకు స్పందించిన కమిషనర్ షాపుల వ్యవహారంపై మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖకు రిపోర్టు పంపించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

ఒక్క షాపు కానీ రెండు షట్టర్లను ఏర్పాటు చేశారు. అర్జీదారుడు ఒక్కడే.. కానీ మద్దతుదారులు అనేకం. స్వపక్ష ప్రతిపక్ష కార్పొరేటర్లందరూ ఏకమై కేవలం ఒక షాపుపై మీడియాకి ఎక్కి మరీ మేయర్‌ను దూషించడం పలు అనుమానాలకు తావిస్తోంది. జీవనోపాధి కోసం షాపులను కేటాయించాలని కోరుతూ దరఖాస్తు పెట్టిన సువర్ణరాజు వెనుక నుంచి షాపులకు బేరాలు పెట్టి లక్షలు డిమాండ్ చేయడం, వెనుక నుంచి కథ నడిపిస్తున్న కార్పొరేటర్ల వ్యవహారం కూడా చర్చనీయాంశంగా మారింది. 38 చదరపు గజాల స్థలంలో షాపు నిర్మాణం మొదలుకుని కేటాయింపుల వరకు పలు మలుపులు తిరిగిన వ్యవహారం ఇపుడు ప్రభుత్వ ఆధీనంలోకి వెళ్లబోతోంది.

ఎవరీ సువర్ణరాజు

నలుగురు సభ్యులతో కలిసి సీబజీ గ్రూపుగా ఏర్పడి జీవనోపాధి కోసమని షాపులకు అర్జీ పెట్టుకున్న సువర్ణరాజు, అతని కుటుంబ సభ్యులు మేయర్‌ను వ్యక్తిగతంగా చాలా కాలం కిందట కలిశారని, తమకే ఆ షాపులను కేటాయించాలని పలుమార్లు కోరారని సమాచారం. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఓపెన్ ఆక్షన్లో ఎవరు ఎక్కువ పాడుకుంటే వారికే కేటాయిస్తానని మేయర్ చెప్పడంతో సువర్ణరాజు వెనుతిరిగారు. అనంతరం పలువురిని కలిసి మద్దతు కూడగట్టుకునే ప్రయత్నాలు చేసినట్టు వీఎంసీ విశ్వసనీయ వర్గ సమాచారం. తొలుత రూ.4లక్షల 87వేలకు డీడీని చెల్లించిన సువర్ణరాజు తదనంతర కాలంలో అవసరమయితే రూ.7లక్షలకు పైగా అయినా సరే చెల్లిస్తానని మరో మహిళా కార్పొరేటర్‌తో రాయబారాలు నడిపించినట్టు తెలుస్తోంది. అయినా పరిస్థితి సానుకూలం కాకపోగా.. ఆ షాపుల వ్యవహారం వీఎంసీ స్వపక్ష నేతలపై, పార్టీపై తీవ్రమైన ప్రభావం చూపించింది.

ప్రభుత్వానికి పంపడమే సబబు

ఏడాది నుంచి నలుగుతున్న ఈ షాపు వ్యవహారం నేటికీ కొలిక్కి రాలేదు. పైపెచ్చు వీఎంసీ స్వపక్షంలోనే ముసలంలా మారింది. నగర కమిషనరే నేరుగా కౌన్సిల్ సమావేశంలో షాపుల కేటాయింపుపై స్పష్టత ఇచ్చినా.. ఎవరూ పట్టించుకోలేని పరిస్థితి ఏర్పడింది. దీనికి తోడు రోజు రోజుకూ కార్పొరేషన్‌పై రాజకీయ ఒత్తిడి కూడా తీవ్రంగా పెరిగింది. సువర్ణరాజుకు కేటాయించాలని ఒక వర్గం, కేటాయింపు నిలిపివేయమని మరో వర్గం ఉన్నత స్థాయి నుంచి సిఫార్సులు కూడా చేయించుకున్నారు. దీంతో షాపు ఎవరికీ కాకుండా మధ్యలో నిలిచిపోయింది. సమస్య ముదిరిపోకా‌న పడేలోపే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడమే సుఖమని కమిషనర్ కూడా భావిస్తున్నట్టుగా సమాచారం.



గరుడ, ఇంద్ర బస్సు రిజర్వేషన్

విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ నుంచి దూర ప్రాంతాలకు వెళ్లు ఆర్టీసీ సర్వీసులు

సర్వీసు	సమయం	బస్సు	05	06	07	08
35105	ఉ.04.30	(మియాపూర్,గ)	35	37	41	43
3565	ఉ.05.30	(మియాపూర్,గ)	44	43	46	43
3567	ఉ.06.30	(బీహెచ్ఈఎల్)	35	37	47	44
3581	ఉ.07.30	(మియాపూర్)	39	36	37	37
3858	ఉ.11.30	(ఆర్‌జీఐఎ-గరుడ)	36	31	28	36
3599	రా.10.45	(మైలాపూర్ ఎక్స్‌రోడ్డు)	46	45	43	46
3571	మ.13.30	(బీహెచ్ఈఎల్)	36	39	34	42
35117	మ.14.15	(ఆర్‌జీఐఏ,గ)	32	34	33	36
3583	మ.14.30	(మియాపూర్,గ+)	38	35	38	46
3886	మ.15.00	(ఆర్‌జీఐఎపి,గ)	18	03	19	36
3573	మ.15.30	(మియాపూర్,గ+)	38	43	44	46
3585	సా.4.30	(మియాపూర్,గ)	29	41	43	47
35133	సా.5.00	(మియాపూర్,గ)	43	45	44	46
35135	సా.05.30	(మియాపూర్,గ)	41	43	42	45
35085	సా.06.30	(మియాపూర్,గ)	41	42	42	47
35189	రా.9.00	(ఆర్‌జీఐ,గ)	27	36	35	39
35155	రా.10.00	(మియాపూర్,గ)	22	22	21	22
35179	రా.10.00	(ఆర్‌జీఐ, ఏపీ,వె)	03	01	05	06
3938	రా.10.00	(మధురవాడ,గ)	33	25	35	32
9377	రా.11.15	(మియాపూర్,గ)	30	38	38	36
9370	రా.1130	(విఐజే-విశాఖ)	42	45	46	43
3575	రా.10.15	(మియాపూర్,ఏసీ)	33	45	33	47
3559	రా.12.00	(ఏఎస్‌రావునగర్)	00	00	00	00
3633	రా.10.30	(మియాపూర్,గ+)	40	40	43	47
3579	రా.10.45	(ఏఎస్‌రావు, గ)	27	36	35	39
3838	రా.11.00	(మియాపూర్,గ+)	42	46	45	45
3569	రా.11.15	(మియాపూర్,గ)	34	31	23	33
3545	రా.11.30	(బీహెచ్ఈఎల్)	45	42	33	45
3872	సా.5.00	(బెంగళూర్, గ)	35	30	32	34
3874	సా.6.00	(బెంగళూర్, గ)	30	27	27	33
35115	రా.8.30	(వీజేఏ-సీఎన్ఐ,గ)	23	36	16	34
3918	రా.9.30	(వీజేఏ-సీఎన్ఐ, గ)	34	34	12	36
3876	రా.8.00	(కుప్పం, గ)	34	31	30	32
47140	రా.10.00	(తిరుపతి,ఏసీ)	44	42	46	45
47138	రా.10.30	(తిరుపతి,ఏసీ)	42	39	44	39
35103	రా.10.30	(విశాఖ, ఇంద్ర)	33	34	31	37
3870	రా.7.00	(విజయ-బెంగళూరు)	20	12	16	25
6727	రా.6.15	(విజయ-ఏటీపీ)	29	34	25	37

వివరాలకు ఫోన్ : 0866- 2523928లో సంప్రదించవచ్చు

పార్టీ దృష్టికి తీసుకు రండి

» పాలకవర్గానికి అర్బన్ అధ్యక్షుడు వెంకన్న వార్నింగ్

» దుర్గగుడి ఘటన అనంతర పరిణామాలపై భేటీ

» అక్రమాలపై లేఖ అందచేసిన పాలకవర్గం

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

దుర్గగుడిలో తాంత్రిక పూజల వివాదం, అనంతర పరిణామాలపై దేవస్థాన పాలక మండలి వ్యవహరించిన తీరుపై అర్బన్ పార్టీ అధ్యక్షుడు బుద్దా వెంకన్న సీరియస్ అయ్యారు. పార్టీ క్రమశిక్షణకు లోబడి ఉండకపోయినా, ఒక విధానం లేకుండా వ్యవహరించకపోయినా కఠిన చర్యలు తప్పవని చెప్పారు. ఇదే రీతిన దుందుడుకుగా వ్యవహరిస్తే కమిటీని రద్దు చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. గురువారం కేశినేని భవన్‌లో దుర్గగుడి పాలకవర్గంతో అర్బన్ పార్టీ అధ్యక్షుడు బుద్దా వెంకన్న అత్యవసర సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు బుద్దా వెంకన్న ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్టు సమాచారం. దుర్గగుడి వివాదానికి సంబంధించి ముందుగా పాలకవర్గం నుంచి వివరణ కోరారు. దుర్గగుడిలో ముమ్మాటికీ



దుర్గగుడి పాలకవర్గంతో భేటీ అయిన అర్బన్ టీడీపీ అధ్యక్షుడు బుద్దా వెంకన్న

తాంత్రిక పూజలు జరిగినట్టు పాలకవర్గం వెంకన్న దృష్టికి తీసుకు వచ్చింది. ప్రతి ఏటా దసరా ఉత్సవాల సందర్భంగా మహిషాసుర మర్దినీదేవి అలంకారం సందర్భంలోనే రాజా వచ్చి పూజలు చేస్తాడని కొందరు సభ్యులు వెంకన్నకు చెప్పారు. దసరా ఉత్సవాల తర్వాత దుర్గగుడిలో రాజా కనిపించటం వల్ల ఖచ్చితంగా అక్కడ నిబంధనలకు విరుద్ధంగా పూజలు జరిగినట్టు స్పష్టమౌతున్నదన్నారు. పోలీసుల విచారణలో కూడా వాస్తవాలు వెలుగు చూశాయని ఈ సందర్భంగా వెంకన్న దృష్టికి తీసుకు వచ్చారు. జరిగిన వివాదానికి సంబంధించి దేవాదాయ శాఖ విచారణ జరుపుతోందని, తప్పు జరిగితే ఎవరినైనా వదిలే ప్రసక్తి లేదని చెప్పారు. వివాదం వెలుగు చూసిన తర్వాత .. పాలకవర్గ సభ్యులు వ్యవహరించిన తీరును ఈ సందర్భంగా బుద్దా వెంకన్న ప్రత్యేకంగా ప్రస్తావించారు. జరిగిన సంఘటనను పార్టీ దృష్టికి తీసుకురావాలన్న ఆలోచనను కూడా పాలకవర్గం చేయకపోవటాన్ని గట్టిగా ప్రశ్నించారు. మీడియాకు వాయిస్‌లు ఇవ్వటం, అనవసర విషయాలు ప్రస్తావనకు తీసుకు రావటం వంటి చర్యల వల్ల ప్రతిపక్షాలకు అవకాశం కల్పించారని మండిపడ్డారు. ఈ వ్యవహారానికి, లోకేష్‌కు ఎలాంటి సంబంధం లేకపోయినా.. మీ నిర్వాకం వల్ల ఆయనపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయన్నారు. ఈ వ్యవహారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా సీరియస్‌గా ఉన్నారని , మరోసారి ఇలాంటి నిర్వాకాలు పునరావృత మైతే కమిటీని రద్దు చేస్తామని హెచ్చరించారు. గతంలో పలుమార్లు ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ప్రస్తావించినపుడు కూడా మమ్మల్నే తప్పు పట్టినా మౌనంగానే ఉన్నామని చెప్పారు. దుర్గగుడి ఈవో తమను పూచిక పుల్లలా తీసివేస్తున్నారని, గుడిలో జరిగే అక్రమాలు అన్నీ , ఇన్నీ కావని మూడు పేజీల లేఖను బుద్దా వెంకన్నకు అందచేశారు.



రైతుబజార్ ధరలు

(నిన్నటివి)

టమాటో 10-00, వంకాయ (గులాబీ) 17-00, వంకాయ(గుండ్రం)15-00, బెండకాయలు 20-00, పచ్చిమిర్చి సన్నం 20-00, బజ్జిమిర్చి 32-00, కాకర కాయలు 22-00, బీర నాటు 28-00, క్యాబేజీ 14-00, క్యారెట్ 43-00, దొండ 18-00, బంగాళా దుంపలు 12-00, ఉల్లిపాయలు 40-00, గోరుచిక్కుళ్ళు 20-00, దోస 18-00, సొరపెద్ద/చిన్న 8-00/7-00, పొట్ల పెద్ద/చిన్న 10-00/8-00, అరటి పెద్ద/చిన్న 5-00/4-00, చిక్కుళ్ళు(నాటు) 28-00, క్యాలీ ఫ్లవర్ పెద్దది/చిన్నది 10-00/8-00, చామ దుంప 34-00, మునగ పెద్దది/చిన్నది 8-00/7-00, ఆకు కూరలు కట్ట 3 కట్టలు 5-00, కంద కేజీ 24-00, బీట్‌రూట్ 22-00, క్యాప్సికం 42-00, కీరదోస 12-00, ఫ్రెంచ్‌బీన్స్ 26-00, ఆకాకర 44-00, పెండలం 20-00, నిమ్మకాయలు డజను 12-00/10-00, బొప్పాయి 22-00, కొత్తిమీర కట్ట 5-00/3-00, పొదీన 3-00/5-00, ముల్లంగిదుంప (ఒకటికి) 5-00, పిచ్చుకపొట్ల 12-00, పచ్చిమామిడి పెద్ద/చిన్న 22-00/20-00, చిలకడదుంప కేజీ 20-00, విడిగోంగూర కేజీ 50-00, బఠాణీలు కేజీ 46-00, అలచంద 22-00, స్వీట్‌కార్న్‌కాయ 10-00/8-00



గన్నవరం నుంచి విమాన వేళలు

ఎయిరిండియా	సమయం
ఢిల్లీ	9.05 (ప్రతిరోజు)
	17.20, 20.40(ప్రతిరోజూ)
హైదరాబాద్	12.10 (బుధవారంమాత్రమే)
	17.20 (ప్రతిరోజూ)
విశాఖపట్నం	10.55(బుధవారం మినహా)
	15.35 (బుధవారం మాత్రమే)
తిరుపతి	7.55(బుధవారం మినహా)
స్పైస్‌జెట్	
హైదరాబాద్	8.25 (ప్రతిరోజూ)
	15.35 (బుధవారం మినహా)
	17.35 (శనివారం మినహా)
చెన్నై	15.25 (ప్రతిరోజూ)
బెంగళూర్	7.45 (ప్రతిరోజూ)
	20.10 (ప్రతిరోజూ)

ప్రాణరక్షణ కల్పించండి

» పోలీసులను కోరిన మహిళ



తాళ్ళూరి సుప్రియాంక

గుణదల, జనవరి 4: కాల్‌మనీ వ్యాపారి నుంచి ప్రాణ రక్షణ కల్పించాలని తాళ్ళూరి సుప్రియాంక పోలీసులను కోరుతున్నారు. బల్లె వారి వీధి మురళీనగర్లో ఉంటున్న సుప్రియాంక గురువారం మీడియాతో మాట్లాడుతూ...నా ప్రమేయం లేకుండానే భర్త 2015లో విడాకుల కోసం కోర్టును ఆశ్రయించగా, తాను నగరానికి చెందిన న్యాయవాది బైపూడి నాగేశ్వరరావును న్యాయవాదిగా పెట్టుకున్నట్టు తెలిపారు. నీ భర్త నుంచి 10లక్షల వరకు నష్ట పరిహారం వస్తుంది, నా ఫీజు రూ.5లక్షలు చెల్లించాల్సి ఉంటుందని అతను చెప్పగా తన వద్ద అంత డబ్బులేదని చెప్పానన్నారు. అతను తనకు తెలిసిన కాల్ మనీ వ్యాపారి హరి వద్ద డబ్బు తీసుకుంటానని, దాని నిమిత్తంగా ఖాళీ ప్రాంసరీ నోటు, ఖాళీ చెక్కు, ఇంటి దస్తావేజు జిరాక్సులు ఇవ్వాలని కోరగా ఇచ్చినట్టు తెలిపారు. వాటి ఆధారంగా హరి వద్ద నుంచి న్యాయవాది రూ.5లక్షలు తీసుకుని ఆ డబ్బుకు తనను ప్రతినెలా వడ్డీ చెల్లించమని చెప్పడంతో నెలకు రూ.32వేలు చెల్లిస్తున్నానని చెప్పారు. నా ప్రమేయం లేకుండానే 2017 నవంబరులో విడాకులు వచ్చేశాయి. దీంతో తాను మరో న్యాయవాదిని ఏర్పాటు చేసుకున్నందుకు ఖాళీ ప్రాంసరీ నోటు, ఖాళీ చెక్కు ఇవ్వమని నాగేశ్వరరావును కోరగా అవి ఇవ్వకపోగా ఫోర్జరీ చేసిన నోటు ఇవ్వడంతో దానిపై తాను సూర్యారావుపేట పోలీసులను ఆశ్రయించినట్లు తెలిపారు. అక్కడ కేసు నడుస్తుండగానే హరి భార్య మరికొంతమంది మహిళలు పడవలరేవు వద్ద నా పేరుతో ఉన్న వస్త్ర దుకాణానికి వచ్చి దౌర్జన్యం చేయడంతో తాను 100కు సమాచారం అందించినట్లు చెప్పారు. పోలీసులు రావడంతో అక్కడ నుంచి ఉడాయించిన మహిళలు మాచవరం స్టేషన్‌లో మా దుకాణంలో పనిచేస్తున్న వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టారని చెప్పారు. హరి ఉద్దేశపూర్వకంగా న్యాయవాది సలహా మేరకు నాపై దౌర్జన్యానికి దిగుతున్నాడని ఆరోపించారు. పోలీసులు తన ఫిర్యాదును స్వీకరించకపోగా మీరు హరికి ఇవ్వాల్సిన డబ్బు చెల్లించకుంటే ఎస్సీ, ఎస్టీ కేసు బనాయిస్తామని చెప్పడం దారుణమన్నారు. పోలీసు ఉన్నతాధికారులు పూర్తిస్థాయి విచారణ చేసి నాకు, నా ఇద్దరు ఆడపిల్లలకు రక్షణ కల్పించాలని కోరారు.

పోర్టుకు శంకుస్థాపన ఖాయం

- అందనంత ఎత్తుకు జిల్లా ప్రగతి
- అంతర్జాతీయ ప్రమాణాలు అమలు
- పక్కా ప్రణాళికతో పని విధానం
- హ్యాపీనెస్సే లక్ష్యం
- మీట్ ది ప్రెస్‌లో కలెక్టర్ లక్ష్మీకాంతం

మచిలీపట్నం, జనవరి 4 (ఆంధ్రజ్యోతి) : బందరు పోర్టు నిర్మాణ పనులకు త్వరలో శంకుస్థాపన జరగడం ఖాయమని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో మచిలీపట్నం ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్‌తో మీట్ ది ప్రెస్ జరిగింది. ఆయన మాట్లాడుతూ పోర్టుతో మచిలీపట్నం అభివృద్ధి జరిగి తీరుతుందన్నారు. విజయవాడకు దీటుగా జిల్లా కేంద్రంగా ఉన్న మచిలీపట్నాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. భూ సమీకరణ సాధ్యమైనంత త్వరలో పూర్తి చేసి పోర్టు పనులకు శంకుస్థాపన చేసేందుకు రంగం సిద్ధమవుతోందని తెలిపారు. జిల్లా సర్వతోముఖాభివృద్ధికి వ్యక్తిగా కాకుండా వ్యవస్థగా పనిచేస్తేనే సాధ్యమవుతుందని కలెక్టర్ లక్ష్మీకాంతం తెలిపారు. జిల్లా ప్రగతి అందనంత ఎత్తుకు ఎదిగిందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాల అమలుతో జిల్లా వైపు ప్రపంచం చూస్తోందన్నారు. జిల్లాలో అమలు జరుగుతున్న పైలెట్ ప్రాజెక్టులను సోమాలియా, మొరాకో, అమెరికా వంటి దేశాలు ఆసక్తిగా పరిశీలించి ప్రశంసిస్తున్నాయని చెప్పారు. రాష్ట్రం, దేశం కంటే వృద్ధి రేటులో జిల్లా ముందంజలో ఉందని పేర్కొన్నారు. 13 జిల్లాల్లో కృష్ణాను అన్ని రంగాల్లో అగ్రగామిగా చేయడమే తన లక్ష్యమన్నారు. ఇప్పటికే ఆ దిశగా జిల్లా పయనిస్తోందని తెలిపారు మన దేశ వృద్ధి రేటు 5.61 శాతం కాగా, రాష్ట్ర వృద్ధి రేటు 11.07 శాతంగా ఉండగా, జిల్లా వృద్ధి రేటు 20 శాతంగా ఉండటం ఇందుకు నిదర్శనమని చెప్పారు. ఆధార్ ఆధారిత ఎరువుల పంపిణీలో జిల్లా దేశంలోనే నెంబరు వన్ స్థానంలో ఉందని వివరించారు. చేయూత. అభ్యున్నతి, ఆత్మగౌరవ దీక్ష వంటి వినూత్న కార్యక్రమాలు జిల్లాకే సొంతమయ్యాన్నారు. పట్టిసీమ ద్వారా 32 వేల హెక్టార్ల అదనపు భూమిని సాగులోకి తెచ్చామన్నారు. మూడు వేల ఎకరాల్లో పశుగ్రాస క్షేత్రాల ద్వారా పాడి పరిశ్రమాభివృద్ధి జరుగుతోందన్నారు. మత్స్య శాఖ లక్ష్యానికి మించి ఫలితాలు సాధిస్తోందనీ, వ్యవసాయం, పరిశ్రమలు, నిర్మాణ రంగంలో అధిక వృద్ధి సాధించేందుకు ప్రత్యేక దృష్టి సారించామని పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో 20 శాతం వృద్ధి రేటుకు ఈ చర్యలు దోహదపడుతున్నాయని తెలిపారు. గనులు, భూగర్భశాఖలో గణనీయవృద్ధి రేటుతో ముందుకు వెళుతున్నామని తెలిపారు. 54 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు ఆదా చేసి ప్రకృతి వ్యవసాయం పట్ల ఆసక్తి పెంచామన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్లను ప్రతి ఒక్కరూ వినియోగించుకునేలా ఆత్మగౌరవ దీక్షలు దోహదపడ్డాయని తెలిపారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఒక్క రోజులో దసరా పండుగలో కనకదుర్గమ్మ మూలవిరాట్‌ను 3 లక్షల 20 వేల మంది భక్తులు దర్శించుకోవడం విశేషమన్నారు. ఇది గిన్నీస్‌బుక్‌లో రికార్డయిందన్నారు. జిల్లాలో ప్రతి కుటుంబం రూ.10 వేల ఆదాయం పొందే విధంగా లక్షా 27 వేల మందిని గుర్తించి వారి ఆదాయం పెంపునకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఫిబ్రవరిలో విజయవాడలో 'బుద్ధం శరణం గచ్ఛామి", ఆటపాకలో ఫెలికాన్ ఫెస్టివల్, నాగాయలంకలో పడవల పోటీల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.



కలెక్టర్ లక్ష్మీకాంతాన్ని సన్మానిస్తున్న మచిలీపట్నం ప్రెస్‌క్లబ్ సభ్యులు

అందమైన నగరంగా బెజవాడ

దేశంలోనే బ్యూటిఫుల్ సిటీగా విజయవాడ రూపాంతరం చెందబోతోందని కలెక్టర్ లక్ష్మీకాంతం చెప్పారు. ఇప్పటికే పర్యాటక తదితర అభివృద్ధి అందుకు నాంది పలుకుతుండగా, కాలువల సుందరీకరణతో మరింత ఆకట్టుకునే విధంగా విజయవాడను తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 18 కిలోమీటర్ల పొడవున విజయవాడ సిటీలో పంట కాలువలు ప్రవహిస్తున్నాయన్నారు. రూ. 61 కోట్లతో వీటిని అభివృద్ధి చేయనున్నామని చెప్పారు. ప్లైఓవర్ల నిర్మాణం, నదీ తీరాన కొత్త అందాలు, కొండపల్లి గుహలను పర్యాటకంగా అభివృద్ధి చేసి విజయవాడను బ్యూటిఫుల్ సిటీగా తీర్చిదిద్దుతామని తెలియజేశారు.. అనంతరం కలెక్టర్ లక్ష్మీకాంతంను ప్రెస్‌క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో అంబేద్కర్, ఆర్డీవో ఉదయభాస్కర్, క్లబ్ అధ్యక్షుడు శేషుబాబు, తదితరులు పాల్గొన్నారు.

సాంకేతికతతో కోర్టు హాలు ప్రారంభం అభినందనీయం

- జస్టిస్ రామ సుబ్రహ్మణ్యం



డిజిటల్ ఆన్‌లైన్ ద్వారా కోర్టు హాల్‌ను ప్రారంభిస్తున్న రామసుబ్రహ్మణ్యం. వేదికపై జిల్లా జడ్జి లక్ష్మణరావు, అదనపు న్యాయ మూర్తులు రామకృష్ణ, రజని

మచిలీపట్నం-లీగల్, జనవరి 4 : న్యాయశాఖ కూడా డిజిటల్ టెక్నాలజీని ఉపయోగించుకుని కోర్టు హాలు ప్రారంభించడం అభినందించతగ్గ విషయమని జస్టిస్ రామ సుబ్రహ్మణ్యం అన్నారు. న్యాయశాఖలో మొట్ట మొదటి సారిగా డిజిటల్ ఆన్‌లైన్ ద్వారా తిరువూరు అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్‌క్లాస్ కోర్టు హాలును గురువారం రాష్ట్ర ఉన్నత న్యాయస్థాన న్యాయమూర్తి జస్టిస్ విరామసుబ్రహ్మణ్యం ప్రారంభించారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర హైకోర్టు ప్రాంగణం నుంచి ఆయన ప్రారంభించారు. తిరువూరు న్యాయవాదుల సంఘం డిజిటల్ ఆన్‌లైన్ ప్రారంభోత్సవానికి అంగీకరించడం అభినందనీయమన్నారు. జస్టిస్ రామ సుబ్రహ్మణ్యంకు జిల్లా జడ్జి తిరువూరు కోర్టు వివరాలు తెలియజేశారు. 12వ అదనపు జిల్లా జడ్జి వేణుగోపాలరావు, నూజివీడు 15వ అదనపు జిల్లా జడ్జి వెంకటేశ్వరప్రసాద్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్ శ్రీనివాసరావు తిరువూరులో డిజిటల్ కోర్టు హాలు ప్రారంభోత్సవానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి తోడ్పడిన తిరువూరు వాహిని ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు, సిబ్బందికి, జడ్జి లక్ష్మణరావు అభినందనలు తెలియజేశారు.

దళితుల ఆందోళన

- రొయ్యూరులో ఇసుక తవ్వకాలకు నిరసనగా ధర్నా
- కొనసాగుతున్న ఆందోళన
- తవ్వకాలు జరిపితే వరద ప్రమాదం : దళితులు



టెంట్‌వేసి ధర్నా చేస్తున్న దళితులు

తోట్లవల్లూరు జనవరి 4 రొయ్యూరు లంకలో దిలీప్ బిల్డికన్ చేపట్టిన ఇసుక తవ్వకాలను గురువారం 200 మంది దళితులు అడ్డుకున్నారు. ఎక్స్‌కవేటర్‌ల ముందే వారు టెంట్ వేసి ధర్నా చేశారు. బుధవారమే తవ్వకాలు అడ్డుకున్న దళితులు గురువారం ఆందోళన తీవ్రం చేశారు. గ్రామ మాజీ సర్పంచ్ దాసరి సుందర్ కుమార్, ఎస్సీ ఫీల్డ్ లేబర్ సొసైటీ అధ్యక్షుడు కవిలికట్ట రామారావు, మాజీ అధ్యక్షుడు మదిరి యలమందయ్య, మద్దాలి వెంకటపతి, మాత్రపు శ్రీనివాసరావు, పల్లికొండ చిన్నప్ప, గుర్విందల రజిని, మద్దాలి రాణి, మాత్రపు మరియమ్మ, కొంగల యేసుదీనమ్మ తదితరుల ఆధ్వర్యంలో గురువారం 200 మంది పెద్దఎత్తున ధర్నా చేశారు.

రొయ్యూరు లంకలో సర్వే నెంబర్ 338/1సిలో దళితులకు ప్రభుత్వం 60 ఎకరాల భూమి ఇచ్చింది. కొంత భూమి వ్యవసాయానికి అనుకూలంగా ఉండటంతో దళితులు పంటలు పండిస్తున్నారు. కొంత భూమి కృష్ణా నదిపాయ పక్కన ఇసుకతో ఉందని సొసైటీ అధ్యక్షుడు రామారావు చెప్పారు. అయితే పాయ పక్కన ఇసుక భూమిని ఓ రైతు పట్టాభూమిగా సృష్టించి మైనింగ్ అనుమతులు ఇచ్చి దిలీప్ కంపెనీతో మంగళవారం రాత్రే ఇసుక తవ్వకాలు ప్రారంభించారని ఆయన ఆరోపించారు. ఈ విషయం తెలుసుకుని బుధవారం ఉదయం ఇసుక తవ్వకాలను అడ్డుకుని నిరంతరంగా ఆందోళన చేస్తున్నామని చెప్పారు.. ఇసుక తవ్వకాల వల్ల ఎస్సీ సొసైటీ భూములకు వరద ప్రమాదం ఏర్పడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు..

ఇక్కడ భూమి లేదు



వల్లూరుపాలెంకు చెందిన ఓ రైతుకి ఎస్సీ సొసైటీ ఎక్కన భూమి ఉందని అధికారులు చెపుతున్నారు. కానీ అక్కడ ఏ రైతుకి భూమి లేదు ఆ రైతుకి కృష్ణానదిపాయ అవతల వ్యసాయ భూమి ఉంది. ఎస్సీ సొసైటీ లేదు. ఇసుక అనుమతులు పూర్తిగా అక్రమమన్నారు. పెద్దలందరు కలిసి కుట్రతో ఇసుక తవ్వకాలు చేపట్టారు.

యలమందయ్య, (ఎస్సీ సొసైటీ మాజీ అధ్యక్షుడు)
కవిలికట్ట కోటేశ్వరమ్మ (వృద్ధురాలు)



ఇసుక తవ్విన ప్రాంతంలో మహిళలు

అనుమతి రద్దు చేయాలి



ఇసుక తవ్వకాల అనుమతి రద్దు చేయాలి : ఇసుక తవ్వకాలకు ఇచ్చిన అనుమతులను రద్దు చేసే వరకు ఆందోళన కొనసాగిస్తాం

- రామారావు
ఎస్సీ ఫీల్డు సొసైటీ అధ్యక్షుడు

సొసైటీ భూముల పక్కనే పట్టా భూమి ఉంది

ఎస్సీ సొసైటీ భూముల పక్కనే రైతులకు 11 ఎకరాల పట్టా భూమి ఉంది. అందులో 6.10 ఎకరాల్లో ఇసుక తవ్వకాలకు అనుమతి ఇచ్చాం. ఈ 6.10 ఎకరాలతో దళితులకు సంబంధం లేదు. రికార్డుల ప్రకారం సర్వే జరిగింది. అన్ని వివరాలు దళితులకు ఇచ్చాం.

జి భద్రు (తహసీల్దార్)

సంక్షిప్తం

జూన్‌లో కేయూ భవనాలు ప్రారంభం



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కేయూ వీసీ రామకృష్ణారావు, చిత్రంలో రిజిస్ట్రార్ సూర్యచంద్రరావు, ప్రిన్సిపాల్ సుందర కృష్ణ

మచిలీపట్నం-టౌన్, జనవరి 4 : రుద్రవరంలో నిర్మిస్తున్న కృష్ణా విశ్వవిద్యాలయం భవనాలను జూన్ లో సీఎం చంద్రబాబు ప్రారంభిస్తారని ఉప కులపతి ఆచార్య ఎస్ రామకృష్ణారావు తెలిపారు వీసీ చాంబర్‌లో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో వీసీ మాట్లాడారు. విశ్వవిద్యాలకు ప్రహరీ , బాలికల హాస్టల్ నిర్మించేందుకు ఇంకా నిధులు అందలేదన్నారు. విశ్వ విద్యాలయంలో కొత్తగా మంజూరైన 40 అధ్యాపక పోస్టులను భర్తీచేస్తామని తెలిపారు. బ్రిటిష్ కౌన్సిల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఇంగ్లీషు స్పీకింగ్‌పై శిక్షణ ఇస్తున్నామన్నారు. ఇంజనీరింగ్ కళాశాలలో రానున్న విద్యా సంవత్సరంలో ఐటి, ఎలక్ట్రికల్ కోర్సులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో రిజిస్ట్రార్ ఆచార్య సూర్యచంద్రరావు, ప్రిన్సిపాల్ ఆచార్య సుందరకృష్ణ పాల్గొన్నారు.

మండలాలపై సూచనలు ఇవ్వండి

ఆటోనగర్, జనవరి 4 : విజయవాడ రెవెన్యూ డివిజన్ పరిధిలో ప్రతిపాదిత కొత్త మండలాలపై ఆక్షేపణలు, సూచనలను ఈ నెల 30వ తేదీ లోపు తెలియజేయాల్సిందిగా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అభివృద్ధి, ఉత్తమ పరిపాలన దృష్ట్యా విజయవాడ రెవెన్యూ డివిజన్ పరిధిలో వున్న నగరాన్ని పునర్ వ్యస్థీకరణలో భాగంగా విజయవాడ తూర్పు, పడమర, సెంట్రల్, ఉత్తర మండలాలుగా ప్రతిపాదనలను ప్రభుత్వం చేసిందని తెలిపారు. వీటిలో తూర్పు మండలంలో మొగల్రాజపురం, గుణదల, పటమట, పశ్చిమ మండలంలో భవానీపురం, విద్యాధరపురం, ఉత్తర మండలంలో ముత్యాలంపాడు, పాయకాపురం, మాచవరం మధ్యమండలంలో నగరభాగం వున్నాయని తెలియజేశారు.

గజల్ శ్రీనివాస్‌ను స్వచ్ఛ ఆంధ్ర బ్రాండ్ అంబాసిడర్ నుంచి తొలగించాలి

గాంధీనగర్, జనవరి 4 : సమ సమాజం, నైతిక విలువల గురించి అనర్గళంగా మాట్లాడుతూ, పాటలు పాడే గజల్ శ్రీనివాస్‌ను స్వచ్ఛ ఆంధ్ర బ్రాండ్ అంబాసిడర్ బాధ్యతల నుంచి తొలగించాలని బిజేవైఎం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ తుమ్మలపద్మ ముఖ్యమంత్రి చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కొందరు గజల్ శ్రీనివాస్‌కు మద్దతు తెలపడం సిగ్గుచేటన్నారు.

What is Merchant Payment Limit?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. 'PSB Manthan' is relating to which of the following?
a) Milk churning
b) Discussions about banks, and their competencies, opportunities to buy or swap loan assets etc. c) Sea Churning
d) Doubts clarification e) None of these

2. Who are advised to strengthen 'cluster based lending'?
a) insurance companies b) Banks
c) mutual funds d) NBFCs
e) None of these

3. Which is called as (Pure) commodity money economy?
a) where money consists of gold or silver or oxen b) Paper Notes
c) Promissory Notes d) Shares
e) Debentures

4. 'Credit-money economy' consists which of the following?
a) negotiable debt certificates
b) promises to pay of financial intermediaries which are convertible only in the sense that they can be exchanged into other forms of debt
c) Both (a) and (b) d) Currency Notes
e) None of these

5. Direct Benefit Transfer (DBT) is Government's major reform initiative to re-engineer the existing delivery processes, ensuring better and timely delivery of benefits using Information & Communication Technology (ICT).DBT focuses on which of the following?
a) better targeting of beneficiary
b) timely disbursal of benefits
c) curbing of pilferage by de-duplication
d) elimination of ghost beneficiaries etc.
e) All the above

6. What is the mandatory information required to make an RTGS & NEFT payment?
a) Amount to be remitted.
b) Remitting customer's account number which is to be debited
c) Name of the beneficiary bank.;Name of the beneficiary.
d) Account number of the beneficiary; Sender to receiver information, if any&IFSC code of the destination bank branch e) All the above

7. What is Merchant Payment Limit (MPL)?
a) Merchant Payment Limit is merely a pre-authorization of payment limit where the Corporate can set a limit by pre-approving it for the purpose making payment to any Merchant (Utility bills/taxes) in a single session.
b) Actual payment can take place only if sufficient balance is available in the account. c) Both (a) and (b)
d) Payment to insurance companies
e) None of these

8. Who are the whole-time members In SEBI?
a) MadhabiPuriBuch b) G.Mahalingam
c) Sanjeev Kaushik d) All the above
e) None of these

9. What is the role of Insolvency and Bankruptcy Code (IBC) in the present scenario?
a) Encourage loans
b) to remove delays in the resolution process
c) promoting advertisements
d) encouraging industrialists
e) None of these

10. Recenlty Central Government has released the much-required equity capital for which PSBs?
a) BOI : Rs.2,257 Cr b) BoM : Rs.650 Cr
c) DB: Rs.243 Cr.
d) IDBI Bank: Rs.2729 Cr
e) All the above

11. Banks are mandated to maintain how much Capital Adequacy Ratio (CAR) (plus a capital conservation buffer 2.5 %)?
a) 9% b) 5% c) 4%
d) 3% e) 2 %

BANK PO/ CLERKS EXAM SPECIAL

12. Recently RBI only sold Rs.4,000 Crore bonds and cancelled how much worth bonds?
a) Rs.11,000 crores (i.e., Rs.3,000 crores in bonds due in 2022, Rs.8,000 crores in bonds due in 2031)
b) Rs.20,000 Crores c) Rs.15,000 Crores
d) Rs.25,000 Crores e) None of these

13. Which of the following are called as paper - based instruments?
a) Cheque b) Draft c) Both (a) and (b)
d)Share certificates e) None of these

14. In India, the payment and settlement systems are regulated by which act?
a) Banking Regulation Act, 1949
b) Payment and Settlement Systems Act, 2007
c) RBI Act,1934 d) ID Act
e) None of these

15. Pre-paid payment instruments can be issued in which form?
a) Smart card b) Magnetic stripe card
c) internet accounts d) internet wallets
e) All the above

16. In the government securities market, which are introduced?
a) zero coupon bonds
b) floating rate bonds
c) capital index bonds
d) All the above e) None of these

17. Who brought out its 'Bankers' Fair Practice' code in June 2004?
a) IRDAI
b) Indian Banks' Association (IBA)
c) PFRDA d) SEBI e) None of these

18. Which of the following are credit information companies?
a) CIBIL
b) Experian Credit Information Company (India) Pvt. Ltd.
c) Equifax Credit Information Services Pvt. Ltd.
d) High Mark Credit Information Company Ltd. e) All the above

19. What is 'Credit Score'?
a) It is a number statistically generated which indicates credit worthiness of an individual .
b) It indicates the probability that a person will be able to repay or not a debt extended to him / her on credit.
c) Both (a) & (b) d) Loan limit
e) None of these

20. When Securitization and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act was, originally, enacted in India?
a) 2000 b) 2002 c) 1999 d) 2006
e) None of these

21. 'Acquisition' of a company is also called as what?
a) merger b) take over of a company
c) amalgamation d) strategic alliance
e) None of these

22. How many types of mergers (of companies) are there?
a) horizontal mergers
b) vertical mergers c) extension mergers
d) conglomerate mergers
e) All the above 4 types

23. Tier- I capital of a bank consists which of the following?
a) paid-up equity capital
b) issued and fully paid ordinary shares/ common stock and perpetual non-cumulative preference shares and disclosed reserves
c) authorized capital d) All the above
e) None of these



24. How may pillars are there in the 'Basel II based Framework '?
a) 4 b) 2 c) 3 d) 1
e) None of these

25. Who released 'Basel III : A global regulatory framework for more resilient banks and banking systems (also known as Basel III : capital regulations) in December, 2010?
a) WB b) Basel Committee on Banking Supervision(BCBS)
c) IMF d) ADB e) OECD

26. What are the aims / objectives of the Basel III?
a) Improve the banking sector's ability to absorb shocks arising from financial and economic stress, whenever the source.
b) Improve risk management and governance
c) Strengthen banks' transparency
d) All the above
e) None of these

27. Tier - 2 capital includes which of the following?
a) Undisclosed reserves
b) Revaluation reserves
c) General provisions/ general loan - loss reserves
d) Hybrid(debt/equity) capital instruments
e) All the above

28. 'Subordinated term debt' includes which of the following?
a) conventional b) unsecured
c) subordinated debt capital instruments
d) All the above e) None of these

29. 'Guarantees' can be broadly classified into how manytypes?
a) Performance guarantees
b) Deferred Payment guarantees
c) Financial Guarantees
d) All the above 3 types
e) None of these

30. A mutual fund is set up in the form of _______ .
a) a trust
b) a company incorporated under the Indian Companies Act
c) By an Act of parliament
d) partnership e) None of these

31. Apart from its sponsors, a mutual fund will have which of the following?
a) trustees
b) Asset Management company
c) custodian
d) All the above e) None of these

32. What is the main function of an Asset Management Company (AMC)?
a) hold the securities of various schemes
b) manage the funds by making investments in various types of securities
c) hold its property for the benefit of the unit holders
d) All the above e) None of these

33. NAV is required to be disclosed by the mutual fund on which basis?
a) once in 5 years
b) once in 15 years
c) depending on the type of scheme
d) for every 10 years e) None of these

34. The aim of 'balanced funds' is to provide _______
a) growth (capital appreciation)
b) regular income
c) both'growth and regular income'
d) lumpsum income e) None of these

35. How many 'bancassurance models' are there?
a) corporate agency model or distribution alliance model
b) Joint venture model
c) Merger between a bank and an insurer
d) Build or buy own insurance operation
e) All the above

Praturi Potayya Sarma

Answers

1) b	8) d	15) e	22) e	29) d
2) b	9) b	16) d	23) b	30) a
3) a	10) e	17) b	24) c	31) d
4) c	11) a	18) e	25) b	32) b
5) e	12) a	19) c	26) d	33) c
6) e	13) c	20) b	27) e	34) c
7) c	14) b	21) b	28) d	35) e

7న 'టైమ్' మోడల్ ఎంసెట్

పోటీ పరీక్షల ప్రముఖ కోచింగ్ సంస్థ 'టైమ్'.. ఎంసెట్‌కు సిద్ధమవుతున్న వారికోసం ఈ నెల 7న హైదరాబాద్‌లో ఉచిత ఆన్‌లైన్ మోడల్ ఎగ్జామ్‌ను నిర్వహించనున్నది. ఈ ఏడాది నుంచి తెలంగాణ ఎంసెట్ కూడా ఆన్‌లైన్‌లో నిర్వహించనున్న విషయం తెలిసిందే. అదే విధంగా విద్యార్థులు ఈ నెల 8న 'టైమ్' వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ మాక్ టెస్టులు కూడా ప్రాక్టీస్ చేసుకోవచ్చు. త్వరలో TIME4EAMCET పేరుతో ఒక మొబైల్ యాప్‌ను టైమ్ ప్రారంభించనుంది. ఆన్‌లైన్ మోడల్ ఎంసెట్‌ను రాయాలనుకునే వారు కింద ఇచ్చిన వెబ్‌సైట్ లింక్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.
వెబ్‌సైట్: https://www.time4education.com/local/articlecms/page.php?id=1319

జ్ఞానాత్మక రంగానికి చెందనిది ఏది?

2012 లో అడిగిన ప్రశ్నలు

1. **శూన్య పరికల్పనకు ఉదాహరణ**
1) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉంది
2) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉండే అకాశం అసలు లేదు
3) నీటి లోతుకు పీడనానికి సంబంధం లేదు
4) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉండవచ్చు.

2. **కిందివానిలో ప్రయోగాత్మక జ్ఞానానికి ఉదాహరణ కానిది**
1) సాపేక్ష సిద్ధాంతం
2) న్యూటన్ గమన నియమం
3) బాయిల్ నియమం 4) అర్కిమెడిస్ సూత్రం

3. **'ద్రవరూపంలో లభించే లోహం పాదరసం'- ఇది ఒక?**
1) సిద్ధాంతం 2) సత్యం
3) సాధారణీకరణం 4) పరికల్పన

4) **చంద్రుని చలనాన్ని వివరించే 27 నక్షత్రాల గురించి వివరించిన వేదం?**
1) రుగ్వేదం 2) యజుర్వేదం
3) అధర్వణ వేదం 4) సామవేదం

5. **π విలువను కచ్చితంగా లెక్కించడాన్ని తెలియ జేసిన శాస్త్రవేత్త?**
1) భాస్కరాచార్య 2) కోపర్నికస్
3) ఆర్యభట్టు 4) అరిస్టాటిల్

6. **ఏ నియమానికి ఐన్‌స్టీన్‌కు ప్రథమ నోబెల్ బహుమతి లభించింది?**
1) ద్రవ్యరాశి శక్తి సమతుల్యత
2) రెలెటివిటి సిద్ధాంతం 3) ఫొటో ఎలక్ట్రిక్ ఎఫెక్ట్
4) బ్రౌనియన్ నియమం

7. **వినియోగదారునికి సౌఖ్యవంతమైన జీవనాన్ని అందించడానికి దోహదపడే విజ్ఞాన విలువ?**
1) ఔపయోగిక విలువ
2) వృత్తి విలువ
3) సౌందర్య విలువ
4) ఉత్తేజాన్ని కలిగించే విలువ

8. **సెక్స్‌టంట్ పరికరం పనిచేసే విధానాన్ని బోధించేటప్పుడు ఉపాధ్యాయుడు సహ సంబంధాన్ని అవలంభించగల పాఠ్య విషయాలు**
1) రసాయన శాస్త్రం, రేఖాగణితం
2) భౌతిక శాస్త్రం, భూగోళ శాస్త్రం
3) రసాయన శాస్త్రం, భూగోళశాస్త్రం
4) భౌతికశాస్త్రం, రసాయన శాస్త్రం

9. **విద్యార్థులు 'ప్రయోగానికి కావల్సిన పరికరాలు సమర్థంగా వాడగలిగారు'. వారిలో కింది ఏ నైపుణ్యం పెంపొందుతుంది?**
1) పరిశీలన 2) హస్తలాఘవ
3) నివేదన 4) చిత్ర లేఖన

10. **కిందివానిలో జ్ఞానాత్మక రంగానికి చెందనిది?**
1) విశ్లేషణ 2) సంశ్లేషణ
3) అభిరుచి 4) వినియోగం

11. **ఒక విద్యార్థి 'పీడనానికి, ఘణపరిమాణానికి మధ్యగల సంబంధం చూపే గ్రాఫ్‌ను వ్యాఖ్యానం చేయును' అనే ప్రవర్తన మార్పు కింది ఏ లక్షణానికి సంబంధించింది?**
1) జ్ఞానం 2) వినియోగం
3) నైపుణ్యం 4) అవగాహన

12. **'లక్ష్యాల సాధన కంటే విద్యార్థుల భాగస్వామ్యం ముఖ్యం' అనే వాదాన్ని లేవదీసిన వారు?**
1) ల్యూటమ్ 2) జుకోసన్ 3) కెల్లి 4) సాకట్

13. **ఈ కింది పద్ధతిలో విద్యార్థి స్వయం ప్రతిపత్తి కలిగి ఉండడు.**
1) చారిత్రక పద్ధతి 2) ప్రయోగశాల పద్ధతి
3) ప్రకల్పన పద్ధతి 4) సమస్యా పరిష్కార పద్ధతి

14. **ఈ కింది పాఠంలో దేనిని వ్యక్తిగత ప్రయోగశాల పద్ధతి ద్వారా సమర్థంగా బోధించవచ్చు?**
1) నైట్రిక్ ఆమ్లం తయారు చేయుట
2) ధ్వని రికార్డింగ్, పునరుత్పాదన
3) సాపేక్ష సిద్ధాంతం
4) కటకాల్లో ప్రతిబింబ లక్షణాలు

15. **'పాఠ్య విషయాన్ని విద్యార్థి తన సామర్థ్యానికి తగిన వేగంతో అభ్యసిస్తాడు అనేది కార్యక్రమయుత అభ్యసనానికి చెందిన ఈ కింది సూత్రం.**
1) క్రియాత్మక ప్రతిస్పందన సూత్రం
2) తక్షణ పునశ్చరణ సూత్రం
3) స్వీయగమన సూత్రం
4) విద్యార్థి పరీక్షా సూత్రం

16. **'సూక్ష్మ బోధన తగ్గించిన బోధనా వ్యూహం'. కానీ దీనిలో ఈ కింది అంశం తగ్గించబడదు.**
1) లక్ష్యాత్మక పరిశీలన
2) తరగతి కాలం
3) పాఠ్యాంశ నిడివి
4) తరగతి పరిమాణం

17. **ఈ కిందివానిలో సమ్మిళిత కృత్యం కానిది**
1) సింహావలోకనం 2) ప్రదర్శన
3) సామాన్యీకరణం 4) నియోజనం

18. **ఈ కింది వానిలో ఒకటి పరోక్ష అనుభవం.**
1) విద్యార్థి ప్రదర్శనను పరిశీలించుట
2) విద్యార్థి క్షేత్ర పర్యటనకు వెళ్లుట
3) విద్యార్థి మ్యూజియాన్ని దర్శించుట
4) విద్యార్థి దూరదర్శినిలో పాఠాన్ని చూడటం

టెట్ / డిఎస్సీ
ప్రత్యేకం



19. **త్రిమితీయ ఉపకరణములను తెరపై ప్రతిక్షేపించడానికి ఏ పరికరాన్ని వినియోగిస్తారు?**
1) ఎల్‌సిడి ప్రొజెక్టరు 2) స్లైడ్ ప్రొజెక్టరు
3) ఫిల్మ్ ప్రొజెక్టరు 4) అపార దర్శక ప్రొజెక్టరు

20. **కిందివాటిలో ఒకటి గ్రాఫిక్ ఉపకరణము**
1) పోస్టర్ 2) డయేరియా
3) మాక్ ఆఫ్ 4) రికార్డింగ్

21. **ఈ కింది వాటిలో ఏ బోధనోపకరణం విద్యార్థి దృష్టిని ఆకట్టుకోవడంలో ఎక్కువ ఫలవంతంగా ఉంటుంది.**
1) చార్ట్ 2) చిత్రం
3) నిజవస్తువు 4) నమూనా

22. **ఈ కిందివానిలో ఏ ప్రయోగశాల రిజిష్టరులో విద్యార్థి సంతకం తప్పనిసరి?**
1) ఆర్డరు రిజిష్టరు 2) రిక్వయిర్‌మెంట్ రిజిష్టరు
3) స్టాక్ రిజిష్టరు 4) ఇష్యూ రిజిష్టరు

23. **ఒక విద్యార్థి ప్రమాదవశాత్తు గాఢ ఆమ్లము తాగినట్లయితే అధిక నీటితో పాటు అతనికి ఇవ్వాల్సిన ద్రావణం?**
1) నిమ్మరసం 2) మిల్క్ ఆఫ్ మెగ్నీషియా
3) సోడియం బైకార్బోనేట్ 4) సోడియం క్లోరైడ్

24. **రెండు దండయాస్కాంతాలు, ఇనుప రజను, సిల్క్ దారం ఉపయోగించి ఈ కింది భావనను ప్రదర్శించలేము**
1) విద్యుదయస్కాంతం 2) దిగ్దర్శక ధర్మం
3) అయస్కాంత ధృవాల నియమం
4) అయస్కాంత బలరేఖలు

25. **పాఠశాల తన విద్యా లక్ష్యాలు సాధించడానికి విద్యార్థి నిర్వహించే కార్యకలాపాల సమాహార రూపమే పాఠ్య ప్రణాళిక అని ఎవరు అన్నారు?**
1) కన్నింగ్ హోమ్ 2) సామ్యూల్
3) క్రో అండ్ క్రో 4) అల్బెర్టి అండ్ అల్బెర్టి

26. **మనదేశ సంస్కృతి, సంప్రదాయాలను భద్రపరిచి ముందు తరాలకు అందించే పాఠ్య ప్రణాళికా సూత్రం?**
1) సమైక్యతా సూత్రం 2) కలిపి ఉంచే సూత్రం
3) పరిరక్షణ సూత్రం 4) ఉపయోగితా సూత్రం

27. **సైన్స్ పాఠంలోని ప్రదర్శన వస్తువులను మూల్యాంకనం చేయడానికి ఎన్‌సిఇఆర్‌టి వారి నియమావళి ప్రకారం ఈ కింది అంశానికి ఎక్కువ మార్కులు ఇచ్చారు.**
1) శాస్త్రీయ పద్ధతి 2) నవీన కల్పనా శక్తి
3) క్షుణత 4) సాంకేతిక నైపుణ్యం

28. **సెకండరీ విద్యార్థుల కోసం కేరళ శాస్త్ర సాహిత్య పరిషత్ ప్రచురించే మాసపత్రిక?**
1) యుణికా 2) శాస్త్ర కేరళం
3) శాస్త్రగతి 4) పరిషత్ వార్త

29. **రసాయన సమీకరణాలు రాయడం, గణించడంలో విద్యార్థులకు గల ప్రత్యేక అడ్డంకులను కనుగొనటానికి ఈ కింది మూల్యాంకనాన్ని వాడతారు?**
1) రూపన 2) సంకలన
3) సమస్య నిర్ధారణ 4) స్థాన నిర్ధిష్టత

30. **ఈ కిందివానిలో ఒకటి సరైన సమాధానాన్ని ఎంపిక చేసే రకం కాదు**
1) తప్పు ఒప్పు సమాధాన ప్రశ్నలు
2) జతపరిచే ప్రశ్నలు 3) ఖాళీలను పూరించే ప్రశ్న
4) బహుళైచ్ఛిక ప్రశ్నలు

31. **పరిపుచ్ఛ నిర్వహించే వారు కొన్ని ప్రశ్నలను అడిగి వాటి స్పందనలను స్వయంగా కింది ఏ ఎంక్వయిరీ ఫారమ్‌లో నింపుతారు**
1) ప్రశ్నావళి 2) షెడ్యూల్
3) చెక్‌లిస్ట్ 4) ఏదీకాదు

32. **ఖాళీలను పూరించే ప్రశ్నలకు రాసే సరైన విధానం?**
1) బయోగ్యాస్---------శక్తి వనరు
2) ------------తరగని శక్తి వనరు
3) -----------గ్యాస్------శక్తి------
4) -------గ్యాస్ తరగని-------

2014లో అడిగిన ప్రశ్నలు

33. **ఎల్లప్పుడూ ఒక నిజమైన ప్రవచనము శాస్త్రీయ భావనను న్యాయపర్చే పాత్ర పాటిస్తుంది**
1) అవి విశ్వజనీనమైన నిత్య సత్యాలు
2) అవి లక్ష్యాత్మకతను కలిగి ఉండవు
3) వాటి హద్దు మీరకుండా స్థాపించిన సత్యాలకు లోబడి ఉంటాయి
4) కాలగమనంలో మార్పులు చెందవు

34. **సూర్య చంద్ర క్యాలెండరును రూపొందించిన ఖగోళ శాస్త్రవేత్తలు ఏ దేశస్థులు**
1) గ్రీసు 2) ఈజిప్టు
3) ఇంగ్లాండ్ 4) ఇండియా



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

35. **'జ్ఞానం మరింత జ్ఞాన సముపార్జన కోసం' అనే భావాన్ని సాధించడానికి ప్రధానంగా ఉపయోగపడే విలువ?**
1) నైతిక 2) బౌద్ధిక
3) సాంస్కృతిక
4) వృత్తిపరమైన

36. **'విలువల వర్గీకరణ అంత సంతృప్తికరంగా లేదు' అని బ్లూమ్ విద్యాలక్ష్యాల వర్గీకరణను విమర్శించిన వారు?**
1) సాకెట్ 2) జాక్సన్
3) ల్యూటన్ 4) ఆర్నెల్

37. **'కంపించే ప్రతి వస్తువు ధ్వనిని ఉత్పత్తి చేస్తుంది' అనే భావనాభ్యసనంలో అభివృద్ధి అయ్యే ముఖ్య స్పష్టీకరణ**
1) సాధారణీకరించును
2) సరైన ప్రయోగ విధానం సూచించును
3) కారణాలు తెలుపును 4) ప్రాగుక్తీకరించును

38. **విద్యార్థులు వివిధ రకాల దారాల మందాలను కనుగొనడానికి చేసే ప్రాజెక్టు?**
1) అధ్యయన 2) అన్వేషణ
3) పరిశీలన 4) సృజనాత్మకత

39. **రెండు వేర్వేరు పదార్థాలతో తయారు చేసిన రెండు ఏకరీతి కాఫీ కప్పుల్లో ఉష్ణ నిల్వ ధర్మాన్ని పోల్చే ప్రయోగం రకం?**
1) ఉదాహరణ 2) ఉత్పాదన3) పరిమాణాత్మక ఫలితాలు కనుగొనడం 4) నిరూపణ


40. **అనుకూల శాబ్దిక పునర్బలనం ఎంపిక చేయండి**
1) తల ఊపడం 2) ముఖ కవళికలు మార్చడం
3) బహుమానం
4) మాటల ద్వారా ప్రశంసించడం

41. **కిందివానిలో అధ్యయన పర్యటనల కన్నా మూర్త అనుభవాన్ని ఇచ్చేవి?**
1) ప్రదర్శనలు 2) నాటకీకరణాలు
3) టీవీ కార్యక్రమాలు 4) నిశ్చల చిత్రాలు

సమాధానాలు

1) 3	10) 3	19) 1	28) 2	37) 1
2) 1	11) 4	20) 1	29) 3	38) 3
3) 2	12) 2	21) 3	30) 3	39) 4
4) 2	13) 1	22) 4	31) 3	40) 4
5) 3	14) 4	23) 2	32) 1	41) 2
6) 3	15) 3	24) 1	33) 3	
7) 1	16) 1	25) 4	34) 2	
8) 2	17) 2	26) 3	35) 2	
9) 2	18) 4	27) 1	36) 4	

అడ్మిషన్స్



వామ్నికామ్

పుణెలోని వైకుంఠ మెహతా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కో-ఆపరేటివ్ మేనేజ్‌మెంట్(వామ్నికామ్) పీజీ డిప్లొమా కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

పీజీ డిప్లొమా కోర్సు - అగ్రి బిజినెస్ & మేనేజ్‌మెంట్

అర్హత: డిగ్రీ. క్యాట్/మ్యాట్/గ్జాట్/సీమ్యాట్/ఎటిఎంఎ ఉత్తీర్ణత. **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 2018 మార్చి 31
వెబ్‌సైట్: https://vamnicom.gov.in/content/post-graduatediplomamanagement

షిప్పింగ్ కార్పొరేషన్

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్ కోర్సులో ప్రవేశానికి అవివాహితుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.
సీట్ల సంఖ్య: 40. **అర్హత:** బిఇ, బిటెక్(మెకానికల్)
వయోపరిమితి: 28 సంవత్సరాలు
ఎంపిక: ఆన్‌లైన్ రాత పరీక్ష
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 2018 జనవరి 20
హార్డ్‌కాపీల సమర్పణకు చివరి తేదీ: 2018 జనవరి 23
రాత పరీక్ష తేదీ: 2018 ఫిబ్రవరి 4
వెబ్‌సైట్: http://www.shipindia.com/careers/fleet-personnel.aspx

ఎన్‌పిటిఐ

నైవేలీలోని నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌పిటిఐ)లో గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ కోర్సు

అర్హత: బిఇ(మెకానికల్/ఎలక్ట్రికల్/ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్/ప్రొడక్షన్/కంట్రోల్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్/ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్)
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 19
చిరునామా: The Director / Head of Institute
National Power Training Institute,
Southern Region, Block-14 Neyveli- 607 803,
Tamilnadu.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 6, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రకటనలు, బోధన రంగాల వారికి అనుకూలం. చిన్నారుల విషయంలో బాధ్యతను నిర్వర్తిస్తారు. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతములు, చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రయాణాల్లో అసౌకర్యం కలుగుతుంది. వేడుకలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. కుటుంబ సభ్యుల వైఖరి ఆవేదన కలిగిస్తుంది. రియల్ ఎస్టేట్, గృహ నిర్మాణ రంగాల వారికి ఉత్సాహం కలిగించే సమాచారం అందుతుంది. సంకల్పం ఫలిస్తుంది.

మిథునరాశి: (మే21-జూన్21): సన్నిహితుల ఆరోగ్యం కలవరపెడుతుంది. విద్య, ప్రయాణాలు, కాంట్రాక్టు వ్యవహారాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రవాణా, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): బహుమతులు అందుకుంటారు. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో ఆర్థికంగా లాభిస్తుంది. పెట్టుబడుల్లో నిదానం అవసరం. విలువైన వస్తువులు సేకరిస్తారు. అదనపు అదాయం కోసం చేసే ప్రయత్నాలుఫలిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.

సింహరాశి: (జూలై24-ఆగస్టు23): ఉద్యోగం, నూతన వ్యాపార విషయాల్లో ప్రోత్సాహకరం. ఆరోగ్యంపై దృష్టి సారిస్తారు. పట్టుదలతో పనిచేసి లక్ష్యాలు సాధిస్తారు. విందు, వినోదాల్లో పరిమితి పాటించాలి. వ్యాపార వ్యవహారాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూలం. సినీ, రాజకీయ రంగాల వారికి శుభప్రదం. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ఆటంకాలు ఎదురవుతాయి. దూరంలో ఉన్న ప్రియతముల కలయిక ఆనందం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. గృహ రుణాలు మంజూరవుతాయి. సహకార సంఘాలు, కాలనీ సమావేశాల్లో అసౌకర్యం కలుగుతుంది. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. వేడుకలు, శుభకార్యాలకు ఏర్పాట్లు చేస్తారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. ఇంటర్వ్యూలలో ఆశించిన ఫలితాలు రాకపోవచ్చు. ప్రముఖులతో సమావేశాలు సత్ఫలితాలనిస్తాయి. పెద్దల సహకారంతో విద్యా సంస్థలతో పనులు పూర్తిచేస్తారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): అంచనాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో బంధుమిత్రుల సహకారం లభిస్తుంది. సంకల్పం ఫలిస్తుంది. ఆర్థికపరమైన సమావేశాలు, చర్చల్లో నిరాశ తప్పకపోవచ్చు. దూర ప్రయాణాలకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): రుణ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. సంస్మరణలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. పాత వస్తువుల విక్రయంపై దృష్టి సారిస్తారు. లక్ష్య సాధనలో గత అనుభవం తోడ్పడుతుంది. పెట్టుబడులపై దృష్టి పెడతారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రత్యర్థులపై కన్నేయండి. బృంద కార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. న్యాయ పోరాటాల్లో విజయం దోబూచులాడే అవకాశం ఉంది. దూరంలో ఉన్న బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): కొత్త పనుల ప్రారంభానికి అనుకూల సమయం కాదు. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. సహోద్యోగుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. వృత్తిపరమైన శిక్షణకు అనుకూలం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

సిటీ డైరీ 2018

ప్రారంభం
విషయం: క్రెడాయ్ ప్రాపర్టీ షో ప్రారంభం
సమయం: ఉదయం 8.30 గంటలకు
వేదిక: ఎ కన్వెన్షన్ సెంటర్, బృందావన్ కాలనీ

పుస్తకావిష్కరణ
విషయం: పెళ్లయితే పేరెంట్స్ అవుతారు పుస్తకావిష్కరణ
సమయం:ఉదయం 11 గంటలకు
వేదిక: ప్రెస్‌క్లబ్

సదస్సు
విషయం: దళిత క్రైస్తవుల సదస్సు
సమయం:ఉదయం 10 గంటలకు
వేదిక: ప్రెస్‌క్లబ్

సెమినార్
విషయం: సమాలోచన ఆధ్వర్యంలో డెకలైజేషన్ ఆఫ్ ఇండియన్ మైండ్స్ సెమినార్
సమయం:సాయంత్రం5.30గంటలకు
వేదిక: కె.ఎల్.రావు భవన్, సివిల్ కోర్టు వద్ద

జన్మభూమి
విషయం: జన్మభూమి
సమయం:ఉదయం 9 గంటలకు
వేదిక:12వ డివిజన్ దర్శిపేట, రాజరాజేశ్వరి కళ్యాణ మండపం
సమయం:ఉదయం 10 గంటలకు
వేదిక:కె.ఎల్.రావు నగర్,30వ డివిజన్
సమయం:ఉదయం 11.15 గంటలకు
వేదిక: కమ్యూనిటి హాల్, రాజీవ్‌నగర్
సమయం:మధ్యాహ్నం 12 గంటలకు
వేదిక:31వ డివిజన్, కార్మికనగర్, కోళ్ల ఫారం వద్ద



శిక్షణలో పాల్గొన్న ఫొటోగ్రాఫర్లు

ఫొటోగ్రాఫర్లకు ఉచిత శిక్షణ

కానూరు (పెనమలూరు రూరల్), జనవరి 4 : నగరానికి చెందిన ఆకృతి ప్రింటెక్స్ ఆధ్వర్యంలో గురువారం మన కళ్యాణ వేదికలో ఫొటోగ్రాఫర్లకు ఉచిత శిక్షణ తరగతులను నిర్వహించారు. రాష్ట్రంలో తొలిసారిగా కెనాన్ డ్రీమ్ లాబో 5000 మోడల్ ప్రింటర్‌ను ఆకృతి ప్రింటెక్స్ రూ. 4 కోట్లతో కొనుగోలు చేసి గురువారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోడె ప్రసాద్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ ఉచితంగా శిక్షణ ఇస్తున్న ఆకృతి సంస్థను అభినందించారు. సంస్థ ఎండీ మధుసూదన రెడ్డి మాట్లాడుతూ కలర్ బాలెన్స్, వాతావరణం, వస్త్రాలంకరణ ఫొటోలపై ఎలాంటి ప్రభావం చూపుతాయి అంశంపై, లైట్ రూం యాప్ ద్వారా ఫొటోల నాణ్యతను పెంచే విధానంపై తరగతులను నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకృతి ప్రింటెక్స్ ఎండీ సాంబశివరావు, నిపుణులు కేరళకు చెందిన అబ్రహాన్ తారకన్, శేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆకృతి ల్యాబ్‌లో కానన్ డ్రీమ్ ల్యాబ్ ప్రారంభం

గాంధీనగర్, జనవరి 4 : స్థానిక ఆకృతి ల్యాబ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన కానన్ డ్రీమ్ ల్యాబ్ - 5000 మోడల్ ప్రింటర్‌ను మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు గురువారం ప్రారంభించారు. కానన్ ఇండియా సీఈవో కజుటడ కొబయాషి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా కాన్ డ్రీమ్ ల్యాబ్‌లను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముప్పా వెంకటేశ్వరరావు, టీడీపీ యువ నాయకుడు దేవినేని అవినాష్, సనత్‌దత్తా, పి.సాంబశివరావు, మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

విభజన చట్టాన్ని పూర్తిగా అమలు చేయాలి

▸▸ రాజ్యసభలో కేవీపీ రామచంద్ర రావు డిమాండ్

న్యూఢిల్లీ, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న హామీలను పూర్తిగా నెరవేర్చలేదని, చట్టాన్ని పూర్తిగా అమలు చేయాలని కాంగ్రెస్ ఎంపీ కేవీపీ రామచంద్రరావు డిమాండ్ చేశారు. గురువారం రాజ్యసభ జీరో అవర్‌లో ఆయన ఈ అంశంపై మాట్లాడారు. విభజన చట్టం అమల్లోకి వచ్చి నాలుగేళ్లు గడిచినా కీలకాంశాలు అమలు చేయలేదన్నారు.

ఫాతిమా విద్యార్థుల కోసం ఆర్డినెన్స్

▸▸ కేంద్ర మంత్రికి వైవీ సుబ్బారెడ్డి వినతి

న్యూఢిల్లీ, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): కడపలోని ఫాతిమా వైద్య కళాశాలలో అడ్మిషన్లు కోల్పోయిన 100 మంది విద్యార్థులకు అదే కాలేజీలో సీట్లు కేటాయించాల్సిందిగా భారతీయ వైద్య మండలి (ఎంసీఐ)ని కోరాలని కేంద్ర వైద్య ఆరోగ్య మంత్రి జేపీ నడ్డాకు వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి విజ్ఞప్తి చేశారు. అలా కుదరని పక్షంలో ఇతర ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో 100 సూపర్ న్యూమరీ సీట్లను సృష్టించి వారికి అడ్మిషన్లు కల్పించడానికి ఆర్డినెన్స్ తీసుకురావాలని గురువారం ఢిల్లీలో కేంద్ర మంత్రికి వినతి పత్రం అందించారు. కాలేజీ యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం తప్పిదం వల్ల విద్యార్థులకు అన్యాయం జరిగిందని తెలిపారు. హైకోర్టు, సుప్రీం కోర్టును ఆశ్రయించినా విద్యార్థులకు ఊరట కలగలేదని పేర్కొన్నారు.

సినిమా గైడ్

అలంకార్	అమెజాన్ అడ్వెంచర్
అన్నపూర్ణ	హలో
అప్సర	ఎంసీఏ
శ్రీదుర్గాకళామందిర్	మాయదారి మల్లిగాడు
జయరామ్	ప్రాజెక్ట్ జడ్
కళ్యాణచక్రవర్తి	రాజా ది గ్రేట్
కపర్థి	ఫిదా
నవరంగ్	ఇన్సిడియస్
నీలిమ	2 కంట్రీస్
రాజ్	ఎంసీఏ
రామ్‌గోపాల్	ఒక్కక్షణం
రాజకుమారి	ఎంసీఏ
రాఘవేంద్ర	ఎంసీఏ
స్వర్ణప్యాలెస్	2 కంట్రీస్
శకుంతల	సారథి
శైలజ	జూమంజి
శ్రీనివాసమహల్	2 కంట్రీస్
స్వాతి	ఒక్క క్షణం
సౌమ్య	సారథి
వెంకటేశ్వరప్యాలెస్	ఖాకీ
వెంకటస్వర్ణ ప్యాలెస్	ఒక్కక్షణం
యువరాజ్	జూమంజి/ఇన్సిడియస్

పాయకాపురం

రవీంద్ర సినిమాస్	ఎంసీఏ/హలో/అమెజాన్ అడ్వెంచర్
స్వర్ణలక్ష్మి	ఒక్కక్షణం
శ్రీవెంకటేశ్వరడీలక్స్	2 కంట్రీస్

పటమట

దుర్గామహల్	గృహం
రామకృష్ణ	ది లాస్ట్ హర్రర్
వినాయక్	ఎంసీఏ
విజయలక్ష్మి (కానూరు)	ఎంసీఏ

పోరంకి

బాలాజీ సినీవిల్లా	హలో
వెంకటకృష్ణ	ఎంసీఏ
శ్రీనివాస	2 కంట్రీస్

కంకిపాడు

శ్రీవిజయలక్ష్మి	ఎంసీఏ
శ్రీచంద్ర	ఇది నా ప్రేమకథ
శ్రీరామచంద్ర	దేవిశ్రీ ప్రసాద్

గన్నవరం

శాంతి	ఒక్క క్షణం
శ్రీవెంకటేశ్వర	2 కంట్రీస్

ఇబ్రహీంపట్నం

బాలాజీ	ఒక్క క్షణం
శ్రీ స్వర్ణ సినీమ్యాక్స్	2 కంట్రీస్/ఇన్సిడియస్
శివకృష్ణ(కొండపల్లి)	ఎంసీఏ

ఊర్వశి ఐనాక్స్: ఇన్సిడియస్, ఒక్కక్షణం, హలో, ఎంసీఏ
మీరజ్ సినిమాస్: అమెజాన్ అడ్వెంచర్, ఒక్కక్షణం, జూమంజి, ఎంసీఏ, హలో, ఇన్సిడియస్
వై స్ర్కీన్స్: అమెజాన్ అడ్వెంచర్, హలో, 2 కంట్రీస్, ఎంసీఏ, ఒక్కక్షణం
పీవీఆర్ సినిమాస్: ఎంసీఏ, ఒక్కక్షణం, జూమంజి, హలో, అమెజాన్ అడ్వెంచర్, ఇన్సిడియస్, టైగర్ జిందాహై
క్యాపిటల్ సినిమాస్: జూమంజి, ఇన్సిడియస్, ఒక్కక్షణం, హలో, ఎంసీఏ, మళ్లీ రావా, అమెజాన్ అడ్వెంచర్, టైగర్ జిందాహై, ప్రాజెక్ట్-జడ్, ఖోఖో, పిచ్ పర్‌ఫెక్ట్
ఎల్‌ఈపీఎల్ ఐనాక్స్: ఒక్కక్షణం, ఇన్సిడియస్, ఎంసీఏ, జూమంజి, టైగర్ జిందాహై, హలో, అమెజాన్ అడ్వెంచర్

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూపాయల్లో)

బ్రాయిలర్ బర్డ్	89, 96, 106
చికెన్ విత్ స్కిన్	172
చికెన్ స్కిన్‌లెస్	182

వెన్‌కాబ్ (రూపాయల్లో)

ఫారం ధర	86
రిటైల్ ధర	108
చికెన్ విత్ స్కిన్	157
చికెన్‌స్కిన్‌లెస్	178

నెక్ కోడిగుడ్ల ధర

విజయవాడ జోన్ రైతు ధర
రూ. 3.88

బులియన్

బిస్కెట్ (100 గ్రా)	రూ.3,04,000
బిస్కెట్ బంగారం	
22 క్యారెట్లు (10గ్రా)	రూ.28,300
వెండి (కిలో)	రూ.40,200
వెండి (10 గ్రా)	రూ.402



తనిఖీలలో పాల్గొన్న జీఆర్పీ సిబ్బంది

రైల్వేస్టేషన్‌లో విస్తృత తనిఖీలు

రైల్వేస్టేషన్, జనవరి 4: పండుగల నేపథ్యంలో ప్రయాణికుల రద్దీ దృష్ట్యా రైల్వేస్టేషన్‌లో గురువారం జీఆర్పీ, ఆర్పీఎఫ్ సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. రైల్వే ఎస్పీ కెవి.మోహనరావు ఆదేశాల మేరకు సాధారణ తనిఖీలలో భాగంగా ఈ తనిఖీలు చేస్తున్నామని జీఆర్పీ సీఐ జి.రత్నరాజు తెలిపారు. ప్రయాణికుల భద్రతా దృష్ట్యా ఈ తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని 1, 2, 3, 4, 5 ప్లాట్‌ఫాంలు, విశ్రాంతి మందిరాలు, ఫుట్‌బ్రిడ్జిలు, క్లోక్‌రూంలు, తారాపేట టెర్మినల్, పార్శిల్ కార్యాలయం సమీపంలో డాగ్‌స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ప్రయాణికులు లగేజీని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలువురు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. ఈ తనిఖీలను రైల్వే డిఎస్పీ ఎం.సత్తిబాబు పర్యవేక్షించారు. జీఆర్పీ సీఐ రత్నరాజు, జిఆర్పీ, ఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన స్కేటింగ్ చాంపియన్ షిప్ పోటీలు

విజయవాడ స్పోర్ట్స్, జనవరి 4: స్థానిక దండమూడి రాజగోపాలరావు ఇండోర్ స్టేడియంలోని స్కేటింగ్ క్రీడా ప్రాంగణంలో రెండు రోజుల పాటు జరిగిన బాల, బాలికల పెయిర్ స్కేటింగ్, ఫిగర్ స్కేటింగ్, ఫ్రీ స్టైల్ స్కేటింగ్ పోటీలు గురువారం సాయంత్రం ముగిశాయి.

విజేతల వివరాలు

పెయిర్ స్కేటింగ్ నాలుగు నుంచి ఆరేళ్ల విభాగంలో సమీక్ష అండ్ సిహెచ్ యువన్‌లు (విశాఖపట్నం) ప్రథమ స్థానాన్ని, సుగ్రీత అండ్ అర్నబ్‌పాల్ (విశాఖపట్నం) ద్వితీయ స్థానాన్ని, డై అండ్ ప్రణీత్ (కృష్ణా), జానీ అండ్ దిలీప్‌లు (విశాఖపట్నం) తృతీయ స్థానాన్ని సాధించారు. అలాగే 6 నుంచి 8 సంవత్సరాల విభాగంలో ఎ.వైనవి అండ్ లక్షిత్ (విశాఖపట్నం) ప్రథమ, ఎస్.అన్షి అండ్ బి.వి.ఎన్.సుహాస్ (విశాఖపట్నం) ద్వితీయ, జెస్సిల అండ్ కె.సుహాస్‌లు (విశాఖపట్నం) తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నారు.

ఫిగర్ స్కేటింగ్ 4 నుంచి 6 సంవత్సరాల బాలుర విభాగంలో బి.రుషిల్ (విశాఖ), సిహెచ్.యువన్ (విశాఖ), అర్నబ్‌పాల్ (విశాఖ)లు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించారు. బాలికల విభాగంలో పి.సమీక్ష (విశాఖ), ఎస్.అన్షి (విశాఖ), డి.హృతి (కృష్ణా) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించారు. 6 నుంచి 8 సంవత్సరాలలోపు బాలుర విభాగంలో విశాఖకు చెందిన బి.కౌషిక్‌బాబు, లక్షిత్, శ్రీవస్తవ్‌లు, బాలికల విభాగంలో ఎం.కుషి, అత్విపైనవి, శివకోటి క్షేత్ర వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాన్ని సాధించారు.

ఫ్రీ స్కేటింగ్ విభాగంలో....

4 నుంచి 6 సంవత్సరాలలోపు బాలికల విభాగంలో విశాఖకు చెందిన బి.బుషిల్ ప్రథమ, సిహెచ్.యువన్, అభినవ్‌లు ద్వితీయ, అర్నబ్‌పాల్ తృతీయ స్థానాన్ని సాధించారు. బాలికల విభాగంలో విశాఖకు చెందిన ఎస్.అస్తా, జెస్సిక, పి.సమీక్ష వరుసగా ప్రథమ,ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించారు. 6 నుంచి 8 సంవత్సరాల లోపు బాలుర విభాగంలో విశాఖకు చెందిన బి.కౌషిక్ బాబు, లక్షిత్, కె.సుహాస్, బాలికల విభాగంలో విశాఖకు చెందిన ఎం.కుషి, శివకోటి, అత్విపైనవి వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నారు.



క్రీడాకారులకు బహుమతి అందజేస్తున్న బాలిరెడ్డి

ముగిసిన రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలు

- విజేత నెల్లూరు జిల్లా

మైలవరం, జనవరి 4: మైలవరం లకిరెడ్డి హనిమిరెడ్డి స్టేడియంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి సీనియర్ అంతర్ జిల్లాల ఫుట్‌బాల్ పోటీలు గురువారంతో ముగిశాయి. రాష్ట్రంలో 13 జిల్లాలకు 10 జిల్లాల క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన నెల్లూరు, కృష్ణా జిల్లాలకు లకిరెడ్డి బాలిరెడ్డి (యూఎస్‌ఏ) బహుమతులు అందజేశారు. తృతీయస్థానంలో సంయుక్త విజేతలైన చిత్తూరు, తూర్పుగోదావరి జిల్లాలకు కుడుముల తిమ్మారెడ్డి బహుమతి అందజేశారు. అనంతరం బాలిరెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని చాటాలని, మైలవరంలో రానున్న రోజుల్లో మరిన్ని క్రీడలు నిర్వహించనున్నట్లు బాలిరెడ్డి ప్రకటించారు.

ఇన్‌క్యాప్ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు నేడు

విజయవాడ, జనవరి 4(ఆంధ్రజ్యోతి): నగరంలో ఇన్‌క్యాప్ ఫోకసింగ్ ఎక్స్‌లెంట్ సంస్థ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు శుక్రవారం సాయంత్రం 6 గంటలకు నిడమనూరులోని ఫ్యాక్టరీ ఆవరణలో జరగనున్నట్లు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సి. భగవంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథిగా స్పీకర్ కోడెల శివప్రసాద్, గౌరవ అతిథులుగా ఎంపీలు జేసీ దివాకరరెడ్డి, మాగంటి వెంకటేశ్వరరావు, ఎమ్మెల్యే వల్లభనేని వంశీ, నూజివీడు సీడ్స్ ఎండీ ప్రభాకరరావు, ఎఫ్‌ట్రానిక్స్ ఎండీ రామకృష్ణలు హాజరుకానున్నట్లు తెలిపారు.

రిజిస్టర్డ్ ఫార్మాసిస్టులు రెన్యువల్ చేయించుకోవాలి

వన్‌టౌన్, జనవరి 4:

జిల్లా రిటైల్ మందుల షాపులలో పని చేస్తున్న రిజిస్టర్డ్ ఫార్మాసిస్టులు గత ఏడాది ఆగస్టు నుంచి ఆన్‌లైన్‌లో రెన్యువల్ చేయించుకోవాలని జిల్లా కెమిస్టు అండ్ డ్రగ్గిస్టు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పిఎస్ పట్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లా సంఘ కార్యాలయంలోనే రెన్యువల్ చేయించుకోవాలని ఆయన తెలిపారు.

ఫార్మాసిస్టు సర్టిఫికెట్ ఒరిజినల్, పాస్‌బుక్, ఆధార్ కార్డు, పాస్‌పోర్టు సైజు రెండు ఫొటోలు, 10వ తరగతి మార్కులిస్టు, ఎస్ఎస్ఎల్‌సీ ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకురావాలని పేర్కొన్నారు. వివరాలకు 0866-2422767, 2422769, 93465 60012 నెంబర్లను సంప్రదించాలని ఆయన తెలిపారు.

భక్తులకు శ్రీవారి నేత్ర దర్శనం


నేత్ర దర్శనంలో శ్రీవారు

విజయవాడ కల్చరల్, జనవరి 4 : నిత్యోత్సవాల్లో భాగంగా శ్రీవారు తిరునామాలు చిన్నవి చేసుకుని నేత్రాలు తెరచి గురువారం భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం గోవిందనామస్మరణ మధ్య గజవాహనంపై తిరుమాడవీధుల్లో ఊరేగారు. పటమట రైతు బజారు ఎగ్జిబిషన్ మైదానంలో శ్రీవారి ఉత్సవమూర్తులకు శ్రీలక్ష్మీ శ్రీనివాసా వాసవీ సేవా సమితి ఆధ్వర్యంలో సడలింపు, పూలంగిసేవ, తిరుప్పావడ, కల్యాణోత్సవం, డోలోత్సవం, సహస్ర దీపాలంకరణ, ఆర్జిత బ్రహ్మోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమానికి ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి ఎల్.వి.సుబ్రహ్మణ్యం హాజరయ్యారు. కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించారు.

సడలింపు...

ప్రాతఃకాల పూజలు పూర్తయ్యాక తలుపులు వేసి స్వామి ఆభరణాలను తొలగించి కర్పూర నామాన్ని తగ్గించారు. దీంతో శ్రీనివాసుడి నేత్రాలు భక్తులకు కనిపించాయి. వాటిని నేత్రపర్వంగా తిలకించి పులకించారు. అనంతరం శ్రీవారికి 24మూరల పట్టు అంచు ధోవతి, 12 మూరల ఉత్తరీయాన్ని కట్టారు. బంగారు వర్ణపాదాలు, హస్తాలు, శంఖుచక్రాలు, కర్ణాభరణాలు, బంగారు వర్ణ సాలగ్రామహారాలు అలంకరించి పంచ హారతులిచ్చారు.

పూలంగిసేవ...

స్వామివారిని తులసీ, వివిధ రకాల పుష్పాలతో ఆపాదమస్తకం అలంకరించారు. శ్రీవారి దివ్యమనోహర విగ్రహం భక్తులకు కనువిందు చేసింది.

తిరుప్పావడ...

మంగళవాయిద్యాల మధ్య పాశురాలు వర్ణిస్తూ, సంబరాలతో స్వామికి అన్నకూటోత్సం నిర్వహించారు. నైవేద్య సమయంలో తిరుప్పావడ కైంకర్యం చేశారు. సుమారు 450 కిలోల అన్న ప్రసాదాన్ని, లడ్డు, వడ, దోసె, పాయసం, జిలేబీ తదితర పిండివంటలను నైవేద్యంగా అర్పించారు. వైభవంగా కల్యాణం నిర్వహించారు. కల్యాణానికి రెండువేల మంది హాజరయ్యారు. ఏడు వేల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకుని అన్నసంతర్పణలో పాల్గొన్నారు. సాయంత్రం సహస్ర దీపాలంకరణ, ఊంజల్ సేవలను నిర్వహించారు. చిన్నారులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యాలు, మహిళా బృందాల కోలాటాల మధ్య స్వామి గజవాహనంపై తిరుమాడ వీధుల్లో ఊరేగారు.


ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి సుబ్రహ్మణ్యాన్ని సత్కరిస్తున్న కమిటీ సభ్యులు

ధార్మిక చింతన సన్మార్గంలో నడిపిస్తుంది

ఎల్.వి.సుబ్రహ్మణ్యం, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి

ప్రజలు ధార్మిక చింతనతో ఉంటే సమాజం సన్మార్గంలో నడిపిస్తుందని ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి ఎల్.వి. సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. శ్రీవారిని గురువారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ సన్మార్గం ప్రజల్లో ఆచారాలతోపాటు భక్తి, క్రమశిక్షణ, సంప్రదాయం నేర్పుతుందన్నారు. నిత్యం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తే ప్రకృతి కూడా ప్రశాంతంగా ఉండి సర్వ మానవాళి క్షేమంగా ఉంటుందన్నారు. అర్చకులు ఆయనకు స్వామివారి శేషవేస్త్రాలు, జ్ఞాపిక అందించారు. అనంతరం కమిటీ సభ్యులు గరిమెళ్ల నాని, డి. శ్రీనివాస్, మానేపల్లి, గొల్ల శ్రీధర్, ఉదయగిరి, మామిడి కృష్ణ, రెడ్డి గుప్తా ఆయనను సత్కరించారు.

పెనమలూరు నియోజకవర్గం

2018లోనే పోలవరం పూర్తి చేయాలి

తోట్లవల్లూరు, జనవరి 4 : పోలవరం ప్రాజెక్టును 2018-19లోనే పూర్తి చేయాలని డీసీసీ అధ్యక్షుడు ధనేకుల మురళీమోహన్‌రావు అన్నారు. తోట్లవల్లూరు సాయిబాబా గుడి ఆవరణలో గురువారం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి మొవ్వా మోహనరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గన్నే కోటేశ్వరరావుతో కలిసి కాంగ్రెస్ మహాపాదయాత్ర వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోలవరంపై గందరగోళ ప్రకటనలు చేస్తున్నాయని ఆరోపించారు.

హవ్వ! ఇదేం పని

- పెదపులిపాక కృష్ణా తీరంలోకి చెత్త తరలింపు
- డంపింగ్ యార్డుగా మార్చేస్తున్న అధికారులు
- నదీ జలాలు కలుషితమవుతాయని ఆందోళన
- పంచాయతీ నిర్వాకంపై స్థానికుల ఆగ్రహం

పెదపులిపాక (పెనమలూరు రూరల్): పవిత్రమైన కృష్ణా జలాలను కలుషితం చేయొద్దని ప్రభుత్వం చెబుతుంటే.. దిగువ స్థాయి సిబ్బంది అందుకు భిన్నంగా వ్యవహరిస్తూ నదీ తీరాన్ని, జలాలను చెత్త, వ్యర్థాలతో నింపేసి అపవిత్రం చేస్తున్నారు.

పెదపులిపాకను గత కొన్నేళ్లుగా చెత్త డంపింగ్ సమస్య వేధిస్తోంది. గ్రామానికి డంపింగ్ యార్డు కేటాయించినా.. వినియోగించకుండా పశువుల ఆసుపత్రి సమీపంలో చెరువు పక్కన పడవేస్తున్నారు. చెరువు వద్ద నుండి రహదారి పొడవునా గుట్టల కొద్దీ చెత్త పేరుకుపోయి నిల్వ ఉండటంతో దుర్వాసన వెదజల్లుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అనధికార చెత్త డంపింగ్ యార్డుకు సమీపంలో పశువుల ఆసుపత్రి, అంగన్‌వాడీ కేంద్రం, రెవెన్యూ కార్యాలయం, వాటర్ ట్యాంకులు ఉన్నాయి. ఇటీవల జరిగిన పల్లెనిద్రలో గ్రామస్థులు సమస్యను జిల్లా ప్రత్యేకాధికారి కృష్ణకుమారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ నెల 6న గ్రా మంలో జన్మభూమి జరగనున్న నేపథ్యంలో పశువుల ఆసుపత్రి రోడ్డులోని చెత్తను డంపింగ్ యార్డుకు తరలించకుండా కృష్ణా నదీతీరంలోకి ట్రాక్టర్ల ద్వారా హడావిడిగా తరలించారు.


పెదపులిపాక చెరువు పక్కన చెత్తను ట్రాక్టర్‌లో తరలిస్తున్న పంచాయతీ సిబ్బంది


కృష్ణా నది తీరంలో గుట్టల కొద్దీ డంప్ చేసిన చెత్త, వ్యర్థాలు

పెదపులిపాక - చోడవరం మార్గంలోని మలుపు (ఉంగరం కట్ట)లో 70 సెంట్ల స్థలాన్ని డంపింగ్ యార్డుకు కేటాయించారు. అయినా దానిని వినియోగించకుండా గత ఐదేళ్లుగా చెరువు వద్దే చెత్తను డంపింగ్ చేస్తు న్నారు. ఇక్కడ నిల్వ ఉన్న 70 ట్రాక్టర్ల చెత్తను యంత్రాల సాయంతో గురువారం ఉదయం నుంచి సాయంత్రం తరలించారు.

నదీతీరం కలుషితం

పెదపులిపాక నదీతీరంలో ప్రభుత్వం పుష్కర ఘాట్ నిర్మించింది. ఇక్కడి నదీ జలాలు స్వచ్ఛంగా ఉండటంతో కార్తీక మాసం, మహాశివ రాత్రి సమయాల్లో భక్తులు చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో వస్తుంటారు. ఇదే నదీ తీరాన వాటర్ ప్లాంట్ నిర్మించి నదీ జలాలను శుద్ధి చేసి యనమలకుదురు, కానూరు, తాడిగడప, పోరంకి గ్రామాలకు తాగునీరు సరఫరా చేస్తున్నారు. ఇపుడు నదిని వ్యర్థాలతో నింపితే భూ గర్భ జలాలు కలుషితమై అనారోగ్యాలకు గురవుతామని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.



నిబంధనలు గాలికి

ఉయ్యూరు, జనవరి 2: నిబంధనలకు నీళ్లొదిలి వాహనాలు యథేచ్ఛగా తిరుగుతున్నాయి. నంబర్ ప్లేట్లపై నంబర్లు లేకుండా పార్టీల నాయకులు, సినీ నటుల బొమ్మలు, పేర్లు ముద్రించి కళ్లముందే తిరుగుతూ హల్‌చల్ చేస్తున్నా పోలీసులు, రవాణాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. ఈ విధంగా తిరిగే ద్విచక్రవాహనాలు పట్టణంలో రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. కొన్ని సంవత్సరాలు గడుస్తున్నా రిజిస్ట్రేషన్ నంబర్లు లేకుండా, ఫొటోలు, పేర్లు ముద్రించి తిరుగుతున్నాయి. ప్రమాదాలు జరిగినప్పుడు ఇలా తిరిగే వాహనాలను గుర్తుపట్టడం కష్టసాధ్యమైన పరిస్థితుల్లో సంబంధిత అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.


ఉయ్యూరులో చెంబులకు దండలు వేసి ప్రదర్శన


మద్దూరులో చెంబును పూడ్చిపెడుతున్న గ్రామస్థులు

బహిరంగ మల విసర్జన రహిత పట్టణంగా తీర్చిదిద్దాలి

ఉయ్యూరు, జనవరి 4: ఉయ్యూరును బహిరంగ మల విసర్జన రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని పట్టణ ప్రత్యేకాధికారి శరత్‌బాబు అన్నారు. ఆత్మగౌరవ దీక్షలో భాగంగా గురువారం ఖాళీ చెంబులకు పూలదండలు వేసి ఊరేగించారు. మరుగుదొడ్లు వినియోగించి పర్యావరణాన్ని కాపాడదామని ప్రతిజ్ఞ చేయించారు. వైస్ చైర్మన్ టి.శ్రీనివాసబాబు, 4వ వార్డు కౌన్సిలర్ సోలె సురేష్‌బాబు, కమిషనర్ బి.వి.శేఖర్‌రావు, విద్యుత్ శాఖ ఏఈ సుందరరావు, టీడీపీ నాయకుడు పి.భాస్కరరావు పాల్గొన్నారు.

మద్దూరులో చెంబుకు సమాధి

మద్దూరు (కంకిపాడు), జనవరి 4: ఆత్మ గౌరవాన్ని కాపాడుకునేందుకు చెంబుకు స్వస్తి పలకాలని సర్పంచ్ వల్లె నరసింహారావు అన్నారు. మండల పరిధిలోని మద్దూరులో గురువారం ఆత్మగౌరవ దీక్షలో భాగంగా మానవహారం నిర్వహించారు. పంచాయతీ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు పాల్గొని మల విసర్జన మానాలంటూ నినాదాలు చేసి ప్రతిజ్ఞ చేశారు. గ్రామంలో చెంబును ఊరేగించి పూడ్చి పెట్టారు. బహిరంగా మల విసర్జన నిషేధిత గ్రామంగా ప్రకటించారు. కార్యదర్శి చింతా కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

కంకిపాడులో... పంచాయతీ సిబ్బంది, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది అంగన్‌వాడీ కార్యకర్తలు పాఠశాల విద్యార్థులు ర్యాలీ చేశారు. గ్రామ కూడళ్లలో చెంబులను పాతిపెట్టి ప్రతిజ్ఞ చేశారు. అలాగే ఉప్పలూరు, కాసరనేనివారి పాలెంలో ర్యాలీలు జరిగాయి. కార్యదర్శులు వెంకటేశ్వరరావు, సుధాకర్ బాబు పాల్గొన్నారు.

యనమలకుదురు కరకట్టపై మితిమీరుతున్న ఆకతాయిల ఆగడాలు

పెనమలూరు, జనవరి 2: యనమలకుదురు నుంచి చోడవరం వరకు కృష్ణానది కరకట్టపై అసాంఘిక కార్యకలాపాలతో పాటు ఆకతాయిల ఆగడాలు పెరిగిపోవడంతో ప్రజలు, వాహనదారులు బెంబేలెత్తిపోతున్నారు. గత కొంత కాలంగా కరకట్టపై మద్యం తాగిన వ్యక్తులు రాత్రిళ్ల వాహనాలను ఆపి దౌర్జన్యాలు చేయటం, ఎదురు తిరిగితే దాడులకు పాల్పడి వారి జేబుల్లో ఉన్నవి బలవంతంగా లాక్కొని పంపిం చేస్తున్నారు.

డిసెంబరు 31వ తేదీ రాత్రి కరకట్టపై మితి మీరిన మందుబాబుల ఆగడాలకు భార్యాభర్తలు గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. తోట్లవల్లూరు మండలానికి చెందిన ఉపాధ్యాయ దంపతులు విజయవాడ నుంచి రాత్రి 10 గంటలకు కరకట్టపై ఇంటికి వెళుతుంటే ఆకతాయిలు చేసిన హడావిడికి బైక్‌పై నుంచి కిందపడి ఇద్దరూ గాయపడ్డారు. నిత్యం రాత్రి వేళల్లో కరకట్ట దిగువన బార్ అండ్ రెస్టారెంట్స్‌లో పూటుగా తాగి హడావిడి చేయడంతో వాహ నదారులు కరకట్టపై ప్రయాణించాలంటే ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుంటున్నారు. ఇక కరకట్ట దిగువన రాత్రిళ్లు వ్యభిచారం, గంజాయి విక్రయాలు సాగుతున్నాయి. అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు చర్యలు లేకపోవడంతో బరితెగించారని ప్రజలు విమర్శిస్తున్నారు. స్థానిక పోలీసులు స్పందించి కరకట్టపై నిఘా పెంచి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

సంక్షిప్తం

కోడి పందేల నిర్వాహకులపై బైండోవర్ కేసులు

పెనమలూరు, జనవరి 4: మండలంలో కోడిపందేల నిర్వాహకులు, కోళ్లకు కత్తులు కట్టే వారిపై పోలీసులు బైండోవర్ కేసులు నమోదు చేశారు. పటమట హైస్కూల్ రోడ్డుకు చెందిన తమ్మారెడ్డి సాయికృష్ణ, యనమలకుదురుకు చెందిన షేక్ సుల్తాన్ కోళ్లకు కత్తులు కట్టి పందేలు నిర్వహిస్తుంటారు. వీరిద్దరిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు.

కంకిపాడు, జనవరి 4: మండలంలోని ఇద్దరు వ్యక్తులపై పోలీసులు బైండవర్ కేసులు నమోదు చేశారు. గతంలో కోడిపందేలు నిర్వహించటం, కత్తులు కట్టడం వంటి కార్యకలాపాల్లో భాగస్వాములయ్యారన్న ఆరోపణలపై స్థానిక పోలీసులు కేసులు నమోదు చేశారు. గొడవర్రుకు చెందిన కాగిత నాగనరేష్, మంతెనకు చెందిన వీరంకి వెంకట రమణలను బైండోవర్ చేసి తహసీల్దార్ ఎల్లారావు ఎదుట హాజరుపరిచారు.

విధులకు ఆటంకం కలిగించిన నిందితులకు జరిమానా

విజయవాడ క్రైం, జనవరి 4: కేసు విచారణకు వచ్చిన ఏఎస్సైని దుర్భాషలాడి, విధులకు ఆటంకం కల్గించిన నిందితులకు మొదటి మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు గురువారం రూ.2,400లు జరిమానా విధించింది. వణుకూరుకు చెందిన దివి వెంకట కృష్ణమూర్తి, దివి ధనవంతాచార్యులపై వరంగల్ జిల్లా సుబేదార్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయింది. ఈ కేసు విచారణకు 2009లో ఏఎస్సై మహమ్మద్ మహబుద్దీన్ వణుకూరుకు వచ్చారు. ఇక్కడ ఉన్న నిందితులు ఏఎస్సై విధులకు ఆటంకం కల్గిస్తూ, దుర్భాషలాడారు. ఏఎస్సై ఫిర్యాదు మేరకు పెనమలూరు పోలీసులు కేసు నమోదు చేశారు. దర్యాప్తులో నిందితులు నేరం ఒప్పుకోవటంతో జరిమానా విధిస్తూ మొదటి మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి తీర్పునిచ్చారు.

పింఛను జాబితాపై వాగ్వాదం

పాములలంక (తోట్లవల్లూరు), జనవరి 4 : పాములలంక జన్మభూమి గ్రామ సభలో పింఛన్ జాబితాపై గురువారం ఎంపీపీ కళ్లం వెంకటేశ్వరరెడ్డి, గ్రామ జన్మభూమి కమిటీ సభ్యుడు పాముల ప్రకాష్ మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. జన్మభూమి కమిటీ ఇచ్చిన పింఛన్ల జాబితా మార్చారని, గత జన్మభూమి గ్రామ సభలో చదివిన 23 మంది పేర్లను తొలగించారని ప్రకాష్, 23 పేర్లు చదవ లేదని, అధికారం మీ చేతుల్లో ఉంది మీ ఇష్టం వచ్చినట్టు చేస్తున్నారని వెంకటేశ్వరరెడ్డి ఇలా ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో ఎన్‌ఆర్‌జీజీఎస్ డైరెక్టర్ గురుమూర్తి జోక్యం చేసుకుని గ్రామంలో అందరికీ పింఛన్లు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.

పశ్చిమ నియోజకవర్గం

వన్‌టౌన్ - విద్యాధరపురం - చిట్టినగర్ -వించిపేట
పాత రాజరాజేశ్వరిపేట - కబేళా - భవానీపురం



29వ డివిజన్‌లో జన్మభూమిలో మాట్లాడుతున్న మంత్రి దేవినేని ఉమా, పక్కన ఎమ్మెల్యే జలీల్‌ఖాన్, కార్పొరేటర్ సంధ్యారాణి, తదితరులు

సమస్యల పరిష్కారమే లక్ష్యం

» జన్మభూమిలో మంత్రి ఉమా

కబేళా/వన్‌టౌన్ జనవరి 4 : ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా జన్మభూమి జరుగుతోందని మంత్రి దేవినేని ఉమా, ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ అన్నారు. టీడీపీకి మతం, కులం లేదని, ఆడపడుచులు ఆర్థిక ఉన్నతికి ప్రోత్సహిస్తున్నామని మంత్రి తెలిపారు. అర్హులకు పెన్షన్లు, రేషన్ కార్డులు ఇస్తామన్నారు. రాష్ట్రంలో పేదవాడు లేకుండా చేయడమే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. 29వ డివిజన్‌లోని ఉప్పలపాటి రామచంద్రరావు స్కూల్లో గురువారం జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఇళ్ళు, పింఛన్లు, రేషన్ కార్డులు దరఖాస్తు చేసుకునేందుకు ప్రజలు అధికసంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ మాట్లాడుతూ, రాష్ట్రాభివృద్ధికి సీఎం చంద్రబాబు కష్టపడుతున్నారని, ప్రతిఇంటికి పెద్ద కొడుకన్నారు. ప్రతి ఒక్కరికీ కూడు, గూడు అందజేయడానికి 24గంటలూ పని చేస్తున్నారన్నారు. కొండప్రాంతాల్లో ఇళ్ల పట్టాలకు రిజిస్ట్రేషన్ చేయిస్తామని చెప్పారు. సోషల్ వర్కర్ డి.రాము సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యే జలీల్‌ఖాన్‌కు అందజేశారు. సామాన్యుల కోసమే భవానీ ఐలాండ్‌ను అభివృద్ధి చేస్తున్నారని డిప్యూటీ మేయర్ గోగుల వెంకట రమణారావు తెలిపారు. కార్యక్రమంలో 29వ డివిజన్ కార్పొరేటర్ బట్టిపాటి సంధ్యారాణి, 29వ డివిజన్ అధ్యక్షుడు మైలవరపు కృష్ణ, 28వ డివిజన్ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య అర్జున్, అధికార ప్రతినిధి వేమూరి మల్లికార్జునరావు, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ షేక్ ఖాజా, జిల్లా ప్రధాన కార్యదర్శి దూది బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.


పాతబస్తీలో ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే జలీల్‌ఖాన్, డిప్యూటి మేయర్

39వ డివిజన్‌లో..

డివిజన్‌లోని గాంధీజీ నగరపాలకసంస్థ ఉన్నతపాఠశాల ఆవరణలో గురువారం నోడల్ అధికారి, ఈఈ కోటేశ్వరరావు పర్యవేక్షణలో జన్మభూమి కార్యక్రమం జరిగింది. సీఎం సందేశాన్ని ఈఈ చదివి ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించడానికి సీఎం చంద్రబాబు జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. ప్రజాసమస్యలు పరిష్కారంలో 'పశ్చిమ' దూసుకెళ్తోందన్నారు. అనంతరం డ్వాక్రా గ్రూపులకు మంజూరైన రూ.24.50లక్షల రుణ చెక్కును అందజేశారు.

సంక్షిప్తం


చీకట్లలో ఎర్రకట్ట రోడ్డు

అంధకారంలో .. ఎర్రకట్ట రోడ్డు!

పాతరాజరాజేశ్వరి పేట, జనవరి 4 : ఎర్రకట్ట రోడ్డు అంధకారంగా మారింది. సాయంత్రం వేళల్లో రోడ్డుపై దీపాలు వెలగకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారుల తీరుపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వేలాది వాహనాల రాకపోకలతో ఈరోడ్డు నిత్యం రద్దీగా వుంటుంది. పశ్చిమ నుంచి మధ్య, తూర్పు నియోజకవర్గాలకు వెళ్ళాలంటేనే ఈ దారే దిక్కు. చీకట్లో రోడ్డులో మలుపు, డౌన్ వద్ద తరచు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.


డ్రెయిన్‌లోకి వృథాగా పోతున్న మంచినీరు

తాగునీరు వృథా..!

కేదారేశ్వరపేట(పాతరాజరాజేశ్వరి పేట), జనవరి 4 : స్థానిక కేదారేశ్వరపేట ఐదవరోడ్డులో వాటర్ పైపులైన్ పాడై మంచినీరు వృథాగా పోతోంది. వన్‌టౌన్ నుంచి భారీ పైపులైన్‌కు ఎర్రకట్ట మీదుగా కేదారేశ్వరపేట వద్ద లాక్ ఏర్పాటు చేశారు. ఇక్కడి నుంచి సింగ్‌నగర్ ప్రాంతాలకు వెళుతుంది.పైపు దెబ్బతినడంతో ఉదయం, సాయంత్రం సమయాల్లో నీరుసైడు డ్రెయిన్లోకి పోతోందని స్థానికులు పేర్కొన్నారు. దీనిపై గతంలో అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా తాత్కాలికపనులతో సరిపెడుతున్నారని ఆరోపించారు. తక్షణమే పైపునకు శాశ్వత మరమ్మతులను చేపట్టి, నీటి వృథాను అరికట్టాలని కోరుతున్నారు.

చెడు స్నేహాలకు దూరంగా ఉండాలి

సత్యనారాయణపురం : పిల్లలు చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని మూడవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి జి.ఆనంది అన్నారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యాన ముత్యాలంపాడులోని అమలి ఇంగ్లీషు మీడియం హైస్కూల్లో గురువారం న్యాయవిజ్ఞాన సదస్సు జరిగింది. ఆమె మాట్లాడుతూ చెడు సావాసాల కారణంగా పిల్లలు భవితను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బస్‌స్టాండ్, రైల్వేస్టేషన్‌లో గుంపు లుగా పిల్లలు కనపడితే 1098కి ఫోన్ చేయాలని సూచించారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

» గాంధీజీ స్కూల్ విద్యార్థుల అవగాహన ర్యాలీ



వన్‌టౌన్, జనవరి 4 : స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా పాతబస్తీ బీఆర్‌పీ రోడ్డులో వీఎంసీ సర్కిల్-1 ఈఈ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో బహిరంగ మలమూత్ర విసర్జనపై అవగాహన ర్యాలీ జరిగింది. కోటేశ్వరరావు మాట్లాడుతూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మల, మూత్ర విసర్జన చేయరాదని, వ్యర్థాలను వేయరాదని ఈఈ చెప్పారు. గాంధీజీ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు కాళేశ్వరరావు మార్కెట్ సెంటర్ నుంచి పంజాసెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అధ్యాపకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేరుకుపోతున్న చెత్త..



వించిపేట, జనవరి 4 : పారిశుధ్య సిబ్బంది ఎప్పటికపుడు చెత్తను తొలగించకపోవడంతో వీధులు అధ్వానంగా మారుతున్నాయి. స్వచ్ఛ నగరానికి అందరూ సహకరించాలని పాలకులు కోరుతుంటే కొన్నిచోట్ల చెత్తకుప్పలు, కాల్వల్లో వ్యర్థాలు దర్శనమిస్తున్నాయి. సకాలంలో చెత్త తీయకపోవడం వల్లనే ఇలాంటి పరిస్థితులు ఎదురవుతున్నాయి. గొల్లపాలెం గట్టు రోడ్డు, నైజాంగేట్, అబ్దుల్‌ఖాదర్ వీధి, పోర్మెన్ బంగళా రోడ్డు, తదితర ప్రాంతాల్లో చెత్త వ్యర్థాల గుట్టలు రోడ్డుపైనే రోజులు తరబడి ఉంటున్నాయి. దీంతో భరించలేనంతగా కంపుకొడుతోంది. వ్యర్థాలు అడ్డుపడటంతో కాల్వలు పొంగి రోడ్డుపై మురుగు పరుగు తీస్తోంది. అధికారులు స్పందించి సకాలంలో చెత్తను తీయించడానికి చర్యలు తీసుకోవాల్సి ఉంది.

కోడిపందేలు నిర్వహిస్తే కఠినచర్యలు

» నియంత్రణకు ప్రత్యేక కమిటీ
- వెస్ట్ జోన్ ఏసీపీ జి.రామకృష్ణ

విద్యాధరపురం : సంక్రాంతి పండుగ పురస్కరించుకుని హైకోర్టు ఆదేశాల మేరకు కోడి పందేలు, జూద క్రీడల నియంత్రణకు ప్రత్యేక కమిటీని నియమించినట్టు వెస్ట్ జోన్ ఏసీపీ జి.రామకృష్ణ తెలిపారు. గురువారం పాతబస్తీలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ పేరుతో కోడిపందేలు, జూద క్రీడలు నిర్వహించకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్టు తెలిపారు. దానిలో భాగంగా మండల లెవల్ కమిటీని నియమించినట్టు చెప్పారు. కమిటీలో పోలీసు, రెవెన్యూశాఖల అధికారులతో పాటు వెటర్నరీ డాక్టర్, జంతు సంరక్షణ సంస్థ ప్రతినిధులు ఉంటారని, తెలిపారు. ఈ కమిటీ ముందస్తుగా కోడి పందేలు, జూద క్రీడలు నిర్వహించే ప్రాంతాల్లో పర్యటించి పలు సూచనలు ఇవ్వనున్నట్టు తెలిపారు. ఆయా ప్రాంతాలను సెల్ ఫోన్‌లో చిత్రీకరించి పైస్థాయి అధికారులకు పంపించాలని కమిటీని ఆదేశించినట్టు తెలిపారు. ఎక్కడైనా కోడిపందేలు, జూదక్రీడలు నిర్వహించినా బాధ్యులపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.


కొత్తూరుతాడేపల్లి పొలాల్లో పర్యటించిన కమిటీ సభ్యులు

కొత్తూరు తాడేపల్లిలో కమిటీ పర్యటన

నగర పోలీసు కమిషనర్ గౌతం సవాంగ్ ఆదేశాల మేరకు కొత్తపేట సీఐ దుర్గారావు, రెవెన్యూ అధికారి, వెటర్నరీ డాక్టర్, జంతు సంరక్షణ సంస్థ ప్రతినిధులు గురువారం సాయంత్రం కొత్తూరు తాడేపల్లి పొలాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను కోడి పందేలు నిర్వహించేవారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎవరైన నిర్వహిస్తే తక్షణమే సమాచారం తెలియజేయాలని సీఐ దుర్గారావు గ్రామస్థులకు సూచించారు.

తరుముకొస్తున్నాయ్..!

పూర్ణానందంపేటలో శునకాల బెడద..

పూర్ణానందంపేట(పాతరాజరాజేశ్వరి పేట), జనవరి 4 : స్థానిక పూర్ణానందంపేట వీధుల్లో కుక్కల బెడద అధికమైంది. డివిజన్‌లో ఏ సందులో చూసినా కుక్కలు గుంపులు, గుంపులుగా చేరి అటుగా వెళ్లేవారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. స్థానికులు, వాహనదారులు వాటికి భయపడి చుట్టూ తిరిగి రావాల్సివస్తున్నదని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. కుక్కలు ఎడబడటంతో కిందపడి పలువురికి గాయాలైన సంఘటనలు ఉన్నాయి. రాత్రి వేళల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉంటోందని, ఉద్యోగాలు చేసుకొని ఇళ్ళకు వెళ్లాలంటే సాహసం చేయాల్సి వస్తోందని స్థానికులు వాపోతున్నారు. కుక్కలకు చర్మవ్యాధులు ఉండటంతో ఎలాంటి రోగాలు వస్తాయోనని స్థానికులు భయాందోళన చెందుతున్నారు.



సబ్‌ప్లాన్‌పై అవగాహన ఉండాలి

గాంధీనగర్, జనవరి 4 : దళిత, గిరిజన సంఘాల నేతలకు సబ్‌ప్లాన్‌పై అవగాహన ఉండాలని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రాష్ట్ర కార్యదర్శి అల్లాడి దేవకుమార్ సూచించారు. ప్రెస్‌క్లబ్‌లో గురువారం సంఘ సర్వసభ్య సమావేశం జరిగింది. ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం కేటాయిస్తున్న సబ్‌ప్లాన్ నిధులు పక్కదారి పట్టకుండా చూసుకోవాల్సిన బాధ్యత దళిత గిరిజన సంఘాల నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. సమావేశంలో డి.బి.ఆర్.సి. జిల్లా కో-ఆర్డినేటర్ ఎ.రమాదేవి, జయరాజ్, పుల్లయ్య, ప్రభాకర్ పాల్గొన్నారు.

ముగ్గు సింగారాలు

సంక్రాంతి పండుగ వచ్చిందంటే ముగ్గులు కనబడని ఇళ్లు ఉండవు. ఎంతో ఆసక్తిగా ఇంటి ముందు రంగవల్లులను తీర్చి దిద్దుతారు. కాలం మారుతున్నా ముత్యాలముగ్గులకు ఆదరణ పెరుగుతూనే ఉంది. మహిళల్లో సృజన.. వారు వేసే ముగ్గులోనే ప్రతిబింబిస్తుంది. ముగ్గు సింగారాలు నగరంలోని ఇళ్ల వాకిళ్ల ముంగిట కనపడుతూనే ఉంటాయి.

- సత్యనారాయణపురం



సత్యనారాయణపురం ఎన్నార్పీ రోడ్డులో రంగవల్లుల మధ్య గొబ్బెమ్మలు పెడుతున్న విద్యార్థిని

- **సంస్కృతిలో ముగ్గులకు ప్రాధాన్యం**
- **ముత్యాల ముగ్గులకు ఆదరణ**
- **నగర వీధులకు రంగవల్లుల కళ**

మన సంస్కృతిలో ముగ్గుకు ఎంతో ప్రాధాన్యముంది. దేవతల శక్తి కేంద్రాలుగా భావించి పూజించే యంత్రాల రూపం ముగ్గును పోలి ఉంటుంది. యంత్రాల్లోని ప్రతి ఆవరణను క్రమ రూపంలో తీర్చిదిద్దే పద్ధతి ముగ్గులు వేసే విధానానికి దగ్గరగా ఉంటుంది. దీన్ని బట్టి దేవతలను ఆవాహనం చేయడానికి యంత్రాల్లా ముగ్గులు పనిచేస్తాయని తెలుస్తోంది. సూర్యోపాసనలో ప్రధానంగా వేసే ముగ్గు ఇందుకు ఆధారంగా నిలుస్తుంది.



హోమాల ప్రారంభంలో బియ్యపు పిండితో చతురస్రాకారంలో మండలం ఏర్పాటు చేయాలని మంత్రభాగం స్పష్టం చేస్తోంది.

ఎన్నో గణిత రహస్యాలు

ముగ్గుల్లో ఎన్నో గణిత రహస్యాలు దాగి ఉన్నాయి. సరి, బేసి చుక్కలు అంటూ ముగ్గులు వేసే వారిలోని గణిత శాస్త్రపరిజ్ఞానానికి సూచికలుగా నిలుస్తాయి. బిందువులు, రేఖలు, సౌష్టవం వంటి గణిత నియమాలు ముగ్గుల్లో దాగి ఉన్నాయి. రంగవల్లులను ఎటు నుంచి చూసినా ఒకే విధంగా ఉంటుంది.

కళ్లాపి ఎందుకు చల్లాలి

ముగ్గు వేసే ముందు వాకిలి శుభ్రం చేసి ఆవు పేడ కలిపిన నీళ్లతో కళ్లాపి చల్లమంటారు పెద్దలు. అలా చేస్తే పరిసరాల పరిశుభ్రత, క్రిమికీటకాల నుంచి రక్షణ ఉంటుంది. ధనుర్మాసంలో ఆవు పేడతో చేసిన గొబ్బెమ్మలను ఉంచి పూజిస్తారు. వీటివల్ల మహిళలకు చర్మవ్యాధులు దూరంగా ఉంటాయని పెద్దలు చెబుతారు.

బియ్యపు పిండి

సూక్ష్మజీవులకు ఆహారం

బియ్యం పిండితో వేసే ముగ్గులు సూక్ష్మజీవులకు ఆహారంగా ఉపయోగ పడతాయి. ఆరోగ్యకరమైన పోటీకి ముగ్గులు ఆధారంగా నిలుస్తాయి. గొబ్బిళ్ల పాటలు, పేరంటాలు, ఏకకాలంలో సామాజిక, సాహిత్యా వికాసానికి కృషి చేస్తాయి.

కంప్యూటర్ స్టిక్కర్లు

గతంలో మాదిరి ఇంటి ముందు ముగ్గులు వేయాలనుకున్నా సమయం లేక పెద్ద పెద్ద ముగ్గులు వేయడం లేదు. కొంతమంది చిన్నవాటితోనే సరిపెడుతున్నారు. మరికొంతమందికి సమయం ఉండక రెడీమేడ్‌గా దొరికే కంప్యూటర్ డిజైన్ స్టిక్కర్ ముగ్గులు కొంటున్నారు. ఇవి తక్కువ రేటుకే దొరుకుతుండటంతో వాటినే కొంటున్నారు. ఇవి ఇళ్లలో తప్ప బయట అంటించడానికి పనికి రావు.

ముగ్గులకు పెరుగుతున్న ఆదరణ

ఆధునిక కాలంలో ముగ్గులకు ఆదరణ పెరుగుతోంది. సంస్కృతి సంప్రదాయాలను తెలియ జేయడానికి పాఠశాలల్లోను, కాలనీల్లో, స్వచ్ఛంద సంస్థలు ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నారు. యువత ముగ్గులు వేసేందుకు ఆసక్తి చూపడం విశేషం. సంక్రాంతి నెలకావడం, కొత్త సంవత్సరం సందర్భంగా సత్యనారాయణపురం, గాంధీనగర్, మధురానగర్, ముత్యాలంపాడు, పటమట, చిట్టినగర్, వన్‌టౌన్, భవానీపురంలోని వీధులు రంగవల్లులతో కళకళలాడుతున్నాయి.



సంక్షిప్తం



పబ్లిక్ టాయిలెట్లు శిథిలం

వించిపేట, జనవరి 4 : నగరంలోని ప్రధాన సెంటర్లలో చాలాచోట్ల పబ్లిక్ టాయిలెట్లు కనిపించడం లేదు. ఉన్నా.. వాటి నిర్వహణ లేక అధ్వానంగా మారాయి. మరికొన్నిచోట్ల శిథిలావస్థకు చేరాయి. వించిపేట గాంధీబొమ్మ సెంటర్‌లో పబ్లిక్ టాయిలెట్ ఉంది. కానీ శిథిలావస్థకు చేరడంతో అత్యవసరమైతే దీన్ని ఉపయోగించలేకుండా ఉంది. నిర్వహణ లేక దానిలో సామగ్రి పాడయ్యాయి. లోపల యూరినల్స్ పళ్లాల్లో ఒకటే ఉంది. మిగిలిన రెండూ లేవు. నీటి సౌకర్యమూ లేదు. ఇలాంటి పరిస్థితుల్లో ఎవరూ దీన్ని ఉపయోగించడం లేదు. ఇటునుంచి దుర్వాసన వెళ్తోంది. అధికారులు స్పందించి దీన్ని బాగు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

చిత్తూరు నాగయ్య వర్ధంతి

గాంధీనగర్, జనవరి 4 : ఎంతోమందిని ఆదరించిన సినీ నటుడు చిత్తూరు వి.నాగయ్య వర్ధంతిని గుర్తుపెట్టుకుని నిర్వహించడం అభినందనీయమని తుర్లపాటి కుటుంబరావు అన్నారు. నివేదిత సంక్షేమ సేవాసంఘం నిర్వాహకురాలు కొత్తజ్యోతి ఆధ్వర్యాన గురువారం ప్రెస్ క్లబ్‌లో నాగయ్య వర్ధంతి జరిగింది. పేదలకు నిత్యావసరాలు అందించడానికి సంస్థ నిర్వహిస్తున్నామని నిర్వాహకురాలు జ్యోతి తెలిపారు. మాదల పాండురంగారావు, బేబి, కొల్ల వెంకట భుజంగరావు, ప్రభల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



అన్నదాన వితరణలో సామరస్య

గాంధీనగర్, జనవరి 4: లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు మెల్విన్ జోన్స్, ఇంటర్‌నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ సురేష్ అగర్వాల్‌ల పుట్టిన రోజు సందర్భంగా లయన్స్ క్లబ్‌లు రెండో తేదీ నుంచి 13వ తేదీ వరకు పేదలకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించాయి. ఇందులో భాగంగా విజయవాడ లయన్స్ క్లబ్ సామరస్య ఆధ్వర్యంలో గురువారం సీతన్నపేట భవిత స్కూల్‌లో విద్యార్థులకు అన్నదానం చేసినట్టు క్లబ్ అధ్యక్షురాలు ఆర్.శ్రీలక్ష్మీదేవి తెలిపారు.

క్రీడలకూ ప్రాధాన్యమివ్వండి



మౌనికకు కిట్ అందజేస్తున్న రాధిక, పాఠశాల ఉపాధ్యాయులు

సత్యనారాయణపురం : విద్యతోపాటు క్రీడలకూ ప్రాధాన్యమివ్వాలని రాధిక ఫౌండేషన్ చైర్మన్ ఎస్.ఎన్.వి. రాధిక సూచించారు. దుర్గాపురం టి.వెంకటేశ్వరరావు నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో గురువారం జాతీయ బాల్‌బ్యాడ్మింటన్ చాంపియన్ షిప్ పోటీల్లో ద్వితీయ స్థానం పొందిన విద్యార్థిని కె.మౌనికను అభినందించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకూ సమయం కేటాయించాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగించి శారీరక దృఢత్వాన్ని ఇస్తాయన్నారు. పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు జె.సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణలో జరిగిన 63వ జాతీయ స్కూల్‌గేమ్స్ అండర్ -17 బాల్‌బ్యాడ్మింటన్‌షిప్‌లో సిల్వర్‌మెడల్ సాధించడం ఆనందంగా ఉందన్నారు. సత్తా ఉంటే పేదరికం అడ్డు కాదని, మౌనికను విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు. అనంతరం రూ. 10 వేల విలువ చేసే స్పోర్ట్స్ కిట్‌ను అందజేశారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ వెంకట్రావు అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వచ్ఛతే సేవపై విస్తృత ప్రచారం

పాయకాపురం : స్వచ్ఛతే సేవ, స్వచ్ఛ సర్వేక్షణ్‌పై వీఎంసీ.. శివారు ప్రాంతాల్లో విస్తృత ప్రచారం చేస్తోంది. ప్రధాన రోడ్లు, జన సంచారం ఎక్కువగా ఉన్న కూడళ్లలో అధికారులు హోర్డింగులను ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యపరుస్తున్నారు. చెత్తను తడి, పొడిగా వేరు చేద్దాం.... మరుదొడ్లను వినియోగిద్దాం, బహిరంగ మలమూత్ర విసర్జనకు స్వస్తి చెబుదాం.. అంటూ పాయకాపురం ప్రాంతంలో హోర్డింగులు, ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నారు.



పాయకాపురంలో స్వచ్ఛతే సేవ హోర్డింగ్‌లు ఏర్పాటుచేస్తున్న సిబ్బంది

నూజివీడు రోడ్డుపై వ్యర్థాల తొలగింపు

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా పాయకాపురంలోని నూజివీడు రోడ్డు పక్కన పేరుకుపోయిన వ్యర్థాలను గురువారం పారిశుధ్య సిబ్బంది తొలగించారు.

శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగభూషణం పర్యవేక్షణలో స్థానిక పోలీస్‌స్టేషన్, చేపల మార్కెట్, ఏవీఎస్ రెడ్డి రోడ్డు, ప్రకాశ్‌నగర్‌లో వ్యర్థాలను తొలగించి పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరుతూ ఇంటింటికీ కరపత్రాలను పంచారు.

నేడు 19, 56, 58 డివిజన్లలో జన్మభూమి

పాయకాపురం/అజిత్‌సింగ్‌నగర్ : మధ్య నియోజకవర్గంలోని 56వ డివిజన్ వాంబేకాలనీ సి-బ్లాక్ అపార్ట్‌మెంట్ ఆవరణలో శుక్రవారం ఉదయం 9 నుంచి 11 గంటల వరకు జన్మభూమి జరుగుతుందని సంబంధిత అధికారులు తెలిపారు. 58వ డివిజన్‌లోని రాజీవ్‌నగర్, కమ్యూనిటీ హాల్లో ఉదయం 11.15 నుంచి మధ్యాహ్నం 1.15 గంటల వరకు నిర్వహిస్తారు. 19వ డివిజన్‌లో కర్నాటి రామ్మోహన్ మున్సిపల్ స్కూల్లో సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు కార్యక్రమం జరుగుతుంది. నోడల్ అధికారి జె. శ్రీనివాస్ పర్యవేక్షణలో టీమ్ లీడర్లు బి. గుర్నాథ్ బాబు, కె. నారాయణమూర్తి, స్థానిక కార్పొరేటర్ అధ్యక్షతన జన్మభూమి నిర్వహిస్తారు.

సంక్షిప్తం



చెడు స్నేహాలకు దూరంగా ఉండాలి

సత్యనారాయణపురం : పిల్లలు చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని మూడవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి జి.ఆనంది అన్నారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యాన ముత్యాలంపాడులోని అమలి ఇంగ్లీషు మీడియం హైస్కూల్లో గురువారం న్యాయవిజ్ఞాన సదస్సు జరిగింది. ఆమె మాట్లాడుతూ చెడు సావాసాల కారణంగా పిల్లలు భవితను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బస్‌స్టాండ్, రైల్వేస్టేషన్‌లో గుంపులుగా పిల్లలు కనపడితే 1098కి ఫోన్ చేయాలని సూచించారు. బాల్య వివాహాలు జరిగితే పోలీసులకు ఫోన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో న్యాయవాదులు టి.రాము, కె.ఎస్.జయ కుమార్ పాల్గొన్నారు.



ట్యాంకర్లే ఆధారం

పాయకాపురం : సుందరయ్యనగర్ కరకట్ట వాసులు మంచినీటి కోసం ఇప్పటికీ ట్యాంకర్లపైనే ఆధార పడుతున్నారు. కరకట్టపై సుమారు వందకు పైగా కుటుంబాలు ఉంటున్నాయి. ఇక్కడ కుళాయిలు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ట్యాంకర్ల కోసం ఎదురు చూడాల్సి వస్తోంది. చాలా కాలంగా నీళ్ల చాలక ఇబ్బంది పడుతున్నామని అలాగే సర్దుకుంటున్నామని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి మంచినీటి కుళాయిలు ఏర్పాటుచేయాలని కోరుతున్నారు.

సీపీఎం నేతల ఆందోళన

పాయకాపురం, జనవరి 4 : స్థానిక 54వ డివిజన్‌లో గురువారం జరిగిన జన్మభూమిలో సీపీఎం నేతలను అరెస్టు చేసి పాయకాపురం పీఎస్‌కు తరలించడంతో ఆ పార్టీ నేతలు స్టేషన్ ఎదుట ఆందోళన చేశారు. సీపీఎం 'పశ్చిమ' కార్యదర్శి డి.వి. కృష్ణ, ఆ పార్టీ నేతలు కె.దుర్గారావు, సాంబిరెడ్డి పలువురు కార్యకర్తలతో కలిసి అక్రమ అరెస్టులను ఆపాలంటూ నినాదాలు చేశారు. పోలీసులు నేతలతో సంప్రదించి ఆందోళనకారులను శాంతింపజేశారు. అదుపులోకి తీసుకున్న ఆరుగురిని సొంత పూచీకత్తుపై విడిచిపెట్టడంతో నాయకులు ఆందోళన విరమించారు.

ముగ్గు సింగారాలు



సత్యనారాయణపురం ఎన్నార్పీ రోడ్డులో రంగవల్లుల మధ్య గొబ్బెమ్మలు పెడుతున్న విద్యార్థిని

సంక్రాంతి పండుగ వచ్చిందంటే ముగ్గులు కనబడని ఇల్లు ఉండవు. ఎంతో ఆసక్తిగా ఇంటి ముందు రంగవల్లులను తీర్చి దిద్దుతారు. కాలం మారుతున్నా ముత్యాలముగ్గులకు ఆదరణ పెరుగుతూనే ఉంది. మహిళల్లో సృజన.. వారు వేసే ముగ్గులోనే ప్రతిబింబిస్తుంది. ముగ్గు సింగారాలు నగరంలోని ఇళ్ల వాకిళ్ల ముంగిట కనపడుతూనే ఉంటాయి.

- సత్యనారాయణపురం

- **సంస్కృతిలో ముగ్గులకు ప్రాధాన్యం**
- **ముత్యాల ముగ్గులకు ఆదరణ**
- **నగర వీధులకు రంగవల్లుల కళ**

మన సంస్కృతిలో ముగ్గుకు ఎంతో ప్రాధాన్యముంది. దేవతల శక్తి కేంద్రాలుగా భావించి పూజించే యంత్రాల రూపం ముగ్గును పోలి ఉంటుంది. యంత్రాల్లోని ప్రతి ఆవరణను క్రమ రూపంలో తీర్చిదిద్దే పద్ధతి ముగ్గులు వేసే విధానానికి దగ్గరగా ఉంటుంది. దీన్ని బట్టి దేవతలను ఆవాహనం చేయడానికి యంత్రాల్లా ముగ్గులు పనిచేస్తాయని తెలుస్తోంది. సూర్యోపాసనలో ప్రధానంగా వేసే ముగ్గు ఇందుకు ఆధారంగా నిలుస్తుంది.



హోమాల ప్రారంభంలో బియ్యపు పిండితో చతురస్రాకారంలో మండలం ఏర్పాటు చేయాలని మంత్రభాగం స్పష్టం చేస్తోంది.

ఎన్నో గణిత రహస్యాలు

ముగ్గుల్లో ఎన్నో గణిత రహస్యాలు దాగి ఉన్నాయి. సరి, బేసి చుక్కలు అంటూ ముగ్గులు వేసే వారిలోని గణిత శాస్త్రపరిజ్ఞానానికి సూచికలుగా నిలుస్తాయి. బిందువులు, రేఖలు, సౌష్టవం వంటి గణిత నియమాలు ముగ్గుల్లో దాగి ఉన్నాయి. రంగవల్లులను ఎటు నుంచి చూసినా ఒకే విధంగా ఉంటుంది.

కళ్లాపి ఎందుకు చల్లాలి

ముగ్గు వేసే ముందు వాకిలి శుభ్రం చేసి ఆవు పేడ కలిపిన నీళ్లతో కళ్లాపి చల్లమంటారు పెద్దలు. అలా చేస్తే పరిసరాల పరిశుభ్రత, క్రిమికీటకాల నుంచి రక్షణ ఉంటుంది. ధనుర్మాసంలో ఆవు పేడతో చేసిన గొబ్బెమ్మలను ఉంచి పూజిస్తారు. వీటివల్ల మహిళలకు చర్మవ్యాధులు దూరంగా ఉంటాయని పెద్దలు చెబుతారు.

బియ్యపు పిండి సూక్ష్మజీవులకు ఆహారం

బియ్యం పిండితో వేసే ముగ్గులు సూక్ష్మజీవులకు ఆహారంగా ఉపయోగ పడతాయి. ఆరోగ్యకరమైన పోటీకి ముగ్గులు ఆధారంగా నిలుస్తాయి. గొబ్బిళ్ల పాటలు, పేరంటాలు, ఏకకాలంలో సామాజిక, సాహిత్యా వికాసానికి కృషి చేస్తాయి.

ముగ్గులకు పెరుగుతున్న ఆదరణ

ఆధునిక కాలంలో ముగ్గులకు ఆదరణ పెరుగుతోంది. సంస్కృతి సంప్రదాయాలను తెలియ జేయడానికి పాఠశాలల్లోను, కాలనీల్లో, స్వచ్ఛంద సంస్థలు ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నారు. యువత ముగ్గులు వేసేందుకు ఆసక్తి చూపడం విశేషం. సంక్రాంతి నెలకావడం, కొత్త సంవత్సరం సందర్భంగా సత్యనారాయణపురం, గాంధీనగర్, మధురానగర్, ముత్యాలంపాడు, పటమట, చిట్టినగర్, వన్‌టౌన్, భవానీపురంలోని వీధులు రంగవల్లులతో కళకళలాడుతున్నాయి.



కంప్యూటర్ స్టిక్కర్లు

గతంలో మాదిరి ఇంటి ముందు ముగ్గులు వేయాలనుకున్నా సమయం లేక పెద్ద పెద్ద ముగ్గులు వేయడం లేదు. కొంతమంది చిన్నవాటితోనే సరిపెడుతున్నారు. మరికొంతమందికి సమయం ఉండక రెడీమేడ్‌గా దొరికే కంప్యూటర్ డిజైన్ స్టిక్కర్ ముగ్గులు కొంటున్నారు. ఇవి తక్కువ రేటుకే దొరుకుతుండటంతో వాటినే కొంటున్నారు. ఇవి ఇళ్లలో తప్ప బయట అంటించడానికి పనికి రావు.

క్రీడలకూ ప్రాధాన్యమివ్వండి



మౌనికకు కిట్ అందజేస్తున్న రాధిక, పాఠశాల ఉపాధ్యాయులు

సత్యనారాయణపురం : విద్యతోపాటు క్రీడలకూ ప్రాధాన్యమివ్వాలని రాధిక ఫౌండేషన్ చైర్మన్ ఎస్.ఎన్.వి. రాధిక సూచించారు. దుర్గాపురం టి.వెంకటేశ్వరరావు నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో గురువారం జాతీయ బాల్‌బ్యాడ్మింటన్ చాంపియన్ షిప్ పోటీల్లో ద్వితీయ స్థానం పొందిన విద్యార్థిని కె.మౌనికను అభినందించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకూ సమయం కేటాయించాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగించి శారీరక దృఢత్వాన్ని ఇస్తాయన్నారు. పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు జె.సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణలో జరిగిన 63వ జాతీయ స్కూల్‌గేమ్స్ అండర్ -17 బాల్‌బ్యాడ్మింటన్‌షిప్‌లో సిల్వర్ మెడల్ సాధించడం ఆనందంగా ఉందన్నారు. సత్తా ఉంటే పేదరికం అడ్డు కాదని, మౌనికను విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు. అనంతరం రూ. 10 వేల విలువ చేసే స్పోర్ట్స్ కిట్‌ను అందజేశారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ వెంకట్రావు అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వచ్ఛతే సేవపై విస్తృత ప్రచారం

పాయకాపురం : స్వచ్ఛతే సేవ, స్వచ్ఛ సర్వేక్షణ్‌పై వీఎంసీ.. శివారు ప్రాంతాల్లో విస్తృత ప్రచారం చేస్తోంది. ప్రధాన రోడ్లు, జన సంచారం ఎక్కువగా ఉన్న కూడళ్లలో అధికారులు హోర్డింగులను ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యపరుస్తున్నారు. చెత్తను తడి, పొడిగా వేరు చేద్దాం.... మరుదొడ్లను వినియోగిద్దాం, బహిరంగ మలమూత్ర విసర్జనకు స్వస్తి చెబుదాం.. అంటూ పాయకాపురం ప్రాంతంలో హోర్డింగులు, ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నారు.

నూజివీడు రోడ్డుపై వ్యర్థాల తొలగింపు

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా పాయకాపురంలోని నూజివీడు రోడ్డు పక్కన పేరుకుపోయిన వ్యర్థాలను గురువారం పారిశుధ్య సిబ్బంది తొలగించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగభూషణం పర్యవేక్షణలో స్థానిక పోలీస్‌స్టేషన్, చేపల మార్కెట్, ఏవీఎస్ రెడ్డి రోడ్డు, ప్రకాశ్‌నగర్‌లో వ్యర్థాలను తొలగించి పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరుతూ ఇంటింటికీ కరపత్రాలను పంచారు.



పాయకాపురంలో స్వచ్ఛతే సేవ హోర్డింగ్‌లు ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

సబ్‌ప్లాన్‌పై అవగాహన ఉండాలి

గాంధీనగర్, జనవరి 4 : దళిత, గిరిజన సంఘాల నేతలకు సబ్‌ప్లాన్‌పై అవగాహన ఉండాలని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రాష్ట్ర కార్యదర్శి అల్లాడి దేవకుమార్ సూచించారు. ప్రెస్‌క్లబ్‌లో గురువారం సంఘ సర్వసభ్య సమావేశం జరిగింది. ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం కేటాయిస్తున్న సబ్‌ప్లాన్ నిధులు పక్కదారి పట్టకుండా చూసుకోవాల్సిన బాధ్యత దళిత గిరిజన సంఘాల నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. సమావేశంలో డి.బి.ఆర్.సి. జిల్లా కో-ఆర్డినేటర్ ఎ.రమాదేవి, జయరాజ్, పుల్లయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

అధికార యంత్రాంగమే ప్రజల ముంగిటకు...



మాట్లాడుతున్న మేయర్ శ్రీధర్, పక్కన ఎమ్మెల్యే ఉమా


నృత్య ప్రదర్శన చేస్తూ ఎమ్మెల్యే ఉమాకు స్వాగతం


పోలీసులతో సీపీఎం నేతల వాగ్వాదం

జన్మభూమి సభలో ఎమ్మెల్యే ఉమా

అజిత్‌సింగ్‌నగర్/గుణదల : సమస్యల పరిష్కారానికి అధికార యంత్రాంగాన్ని ప్రజల ముందుకు తీసుకొచ్చి జన్మభూమి - మా ఊరును టీడీపీ ప్రభుత్వం వేదికగా మార్చిందని ఎమ్మెల్యే బొండా ఉమా తెలిపారు. 52వ డివిజన్ న్యూరాజరాజేశ్వరిపేట కేర్ అండ్ షేర్ స్కూల్ ప్రాంగణంలో గురువారం జన్మభూమి-మా ఊరు నిర్వహించారు. తొలుత నోడల్ అధికారి, సర్కిల్ -2 ఈఈ శ్రీనివాస్ ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పునరావాస ప్రాంతమైన న్యూరాజరాజేశ్వరిపేట ఇళ్ల నిర్మాణం గత టీడీపీ ప్రభుత్వ పాలనలోనే జరిగిందని గుర్తు చేశారు. నేడు ఇక్కడున్న పక్కా గృహాలకు పట్టాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. చంద్రన్న బీమా ద్వారా పలువురికి స్కాలర్‌షిప్‌లు అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రావణి, టీడీపీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ నందెపు జగదీష్, మాజీ ఫ్లోర్ లీడర్ ఎరుబోతు రమణారావు, అధికారులు పాల్గొన్నారు. బాలామృతహస్తంలోని బాలలకు అంగన్‌వాడీ సిబ్బంది భోగిపండ్లు పోశారు. గర్భిణులకు సామూహిక సీమంతం చేశారు.

టీడీపీ ప్రభుత్వానికి రుణపడి ఉంటాం

ఏ ప్రభుత్వం మమ్మల్ని మనుష్యులుగానే గుర్తించలేదు..ఓటు హక్కు కల్పించడంతో పాటు రేషన్‌కార్డులు ఇచ్చి పుణ్యం కట్టుకున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదే నంటూ న్యూఆర్ఆర్ పేట ప్రాంతానికి చెందిన హిజ్రాలు హర్షం వ్యక్తం చేశారు. జీవితాంతం టీడీపీకి రుణపడి ఉంటామని తెలిపారు.


బాలభవన్ చిన్నారులకు భోగి పళ్లు

సీపీఎం నేతల అరెస్ట్

పేదలకు ఇళ్ల ఇవ్వాలని సభా ప్రాంగణంలో నిరసన వ్యక్తం చేస్తున్న 52వ డివిజన్ సీపీఎం నేతలు శ్రీనివాస్, రమణ, మొహిదిన్‌బీని పోలీసులు అదుపులోకి తీసుకుని, సింగ్‌నగర్ పీఎస్‌కు తరలించారు.

54వ డివిజన్‌లో..

మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో జరిగిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో ఎమ్మెల్యే బొండా ఉమా, మేయర్ కోనేరు శ్రీధర్, కార్పొరేటర్ మహ్మద్ కరీమున్నీసా, సూపర్‌బజార్ చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు పాల్గొన్నారు.

● సభా ప్రాంగణంలో నిరసన వ్యక్తం చేసిన సీపీఎం నగర నేత బి.రమణారావుతో పాటు పలువురు నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల తీరుకు నిరసనగా పాయకాపురం పీఎస్ ఎదుట ధర్నా చేశారు.

బాలభవన్ చిన్నారుల సందడి

ఎంబీపీ స్టేడియంలో గురువారం జరిగిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో 54వ డివిజన్ బాలభవన్ చిన్నారుల సందడి కనిపించింది. ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ద్వారా మహిళలు, పిల్లలకు అందుతున్న సంక్షేమ పథకాలను ప్రదర్శిస్తూ సభా ప్రాంగణంలో ప్రత్యేక వేదికను ఏర్పాటు చేశారు. చిన్నారులకు భోగి పళ్ల పోయడంతో పాటు గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. సీడీపీవో మనోరంజని, సూపర్ వైజర్ సుజాత, అంగన్‌వాడీ టీచర్ ప్రభావతి పాల్గొన్నారు.

జన్మభూమితోనే పేదలకు న్యాయం

జన్మభూమితోనే పేదలకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే బొండా ఉమా అన్నారు. ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ కాలేజీ ప్రాంగణంలో గురువారం జన్మభూమి సభ జరిగింది. తొలుత ఎమ్మెల్యే ఉమా సొంత నిధులతో 20 మంది మహిళలకు సామూహిక సీమంతాలు చేశారు. మహిళలు నృత్య ప్రదర్శనతో స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ అన్ని శాఖలను ఒకే వేదికపైకి తీసుకొచ్చి సమస్యలను పరిష్కరించడానికే జన్మభూమి నిర్వహిస్తున్నామని చెప్పారు. 250మందికి తెల్లరేషన్ కార్డులు, 115మందికి పింఛన్లు, 700మందికి చంద్రన్న బీమా బాండ్లను పంపిణీ చేశామని చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గన్నే వెంకటనారాయణ ప్రసాద్(అన్నా), అర్బన్ ప్రధాన కార్యదర్శి పట్టాభిరామ్, స్థానిక కార్పొరేటర్ కంచర్ల నాగశేషారాణి, మహిళా శిశు సంక్షేమశాఖ అధికారి సునీత, డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్, దాసాంజనేయస్వామి ఆలయ పాలక మండలి చైర్మన్ వల్లభనేని సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

పోలీసుల స్పెషల్ డ్రైవ్



సత్యనారాయణపురం : మూడవ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సత్యనారాయణపురం, గాంధీనగర్‌లో ట్రాఫిక్ ఏసీపీ శ్రావణ్‌కుమార్, సీఐ మురళీకృష్ణ ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. రోడ్లపై అడ్డగా ఉన్న హోకర్లు, తోపుడు బండ్లు, వాహనాలు, సైన్‌బోర్డులను తొలగించారు. సీఐ మురళీకృష్ణ మాట్లాడుతూ నెల నుంచి ఎన్నార్పీ రోడ్డులో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని స్థానికుల నుంచి ఫిర్యాదులు వచ్చాయన్నారు. నిబంధనలకు విరుద్ధంగా రోడ్లపై అడ్డుగా వ్యాపారాలు చేస్తున్న సత్యనారాయణపురం, గాంధీనగర్‌లోని హోకర్లను తొలిగించామని చెప్పారు. వారిని తాత్కాలికంగా బీఆర్టీఎస్ రోడ్డులోని ఖాళీ స్థలంలో, వాటర్‌ట్యాంక్ వద్ద వ్యాపారాలు చేసుకోవాలని సూచించామన్నారు. వారు వినకపోవడంతో చర్యలు తీసుకున్నామని చెప్పారు. వారంపాటు ఇదేవిధంగా నిత్యం డ్రైవ్ కొనసాగుతుందన్నారు. డ్రైవ్‌లో ఎస్సై బోస్, లా అండ్ ఆర్డర్ ఎస్సైలు పాల్గొన్నారు.

బొండా సుజాత పుట్టినరోజు వేడుకలు

గుణదల/మధురానగర్ : ఎమ్మెల్యే బొండా ఉమా సతీమణి సుజాతకు ఐదో డివిజన్ టీడీపీ బృందం గురువారం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆమెకు పుష్పగుచ్ఛం అందజేశారు. డివిజన్ ఇన్‌చార్జి వల్లభనేని సతీష్,కార్యదర్శి తోట పాండు, శశి, రవి, డేవిడ్ తెలిపారు.

● ఎమ్మెల్యే బొండా ఉమా మహేశ్వరరావు భార్య సుజాత జన్మదినం పురస్కరించుకుని గురువారం మొగల్రాజపురంలో ఎమ్మెల్యే ఇంటి వద్ద వృద్ధులకు చీరలను పంపిణీ చేశారు. తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శి పోలవరపు చంద్రబాబు, సూపర్ బజార్ చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు, బీసీ నేతలు తాళ్లూరి పుల్లయ్య, మస్తాన్, తదితరులు తీసుకొచ్చిన కేక్‌ను ఎమ్మెల్యే దంపతులు కట్ చేసి వృద్ధులకు పంచారు.

చిత్తూరు నాగయ్య వర్ధంతి

గాంధీనగర్, జనవరి 4 : ఎంతోమందిని ఆదరించిన సినీ నటుడు చిత్తూరు వి.నాగయ్య వర్ధంతిని గుర్తు పెట్టుకుని నిర్వహించడం అభినందనీయమని తుర్లపాటి కుటుంబరావు అన్నారు. నివేదిత సంక్షేమ సేవాసంఘం నిర్వాహకురాలు కొత్తజ్యోతి ఆధ్వర్యాన గురువారం ప్రెస్‌క్లబ్‌లో నాగయ్య వర్ధంతి జరిగింది. పేదలకు నిత్యావసరాలు అందించడానికి సంస్థ నిర్వహిస్తున్నామని నిర్వాహకురాలు జ్యోతి తెలిపారు. మాదల పాండురంగారావు, బేబి, కొల్ల వెంకట భుజంగరావు, ప్రభల శ్రీనివాస్, పి.విజయలక్ష్మి, ఐ.శ్రీదేవి, డి.కరుణశ్రీ బోలిశెట్టి రాధాకృష్ణ పాల్గొన్నారు.

కోడిపందేల నిర్వాహకులు బైండోవర్

పాయకాపురం, జనవరి 4 : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కోడి పందేలకు అడ్డుకట్ట వేయడానికి ముందస్తు చర్యగా ఏడుగురు కోడిపందేల నిర్వాహకులపై పాయకాపురం పోలీసులు గురువారం బైండోవర్ కేసులు నమోదు చేశారు. గతంలో కోళ్లకు కత్తులు కట్టడం, పందేలు నిర్వహించిన నున్నకు చెందిన దారావతు భాస్కర్‌నాయక్, భీమవరపు శ్రీనివాసరెడ్డి, బెతపూడి మురళీకృష్ణ, తన్నేరు నాగరాజు, దారావతు బాలాజీనాయక్, చల్లా వెంకటేశ్వరరావు, రాంబాబు తదితరులను అదుపులోకి తీసుకున్నారు. ఏడుగురు వ్యక్తులపై బైండోవర్ కేసులు నమోదు చేసి రూరల్ ఎమ్మార్వో ఎదుట హాజరుపరిచారు.

అన్నదాన వితరణలో సామరస్య


సీతన్నపేట భవిత స్కూల్‌లో విద్యార్థులకు అన్నదానం చేస్తున్న క్లబ్ సభ్యులు

గాంధీనగర్, జనవరి 4: లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు మెల్విన్ జోన్స్, ఇంటర్‌నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ సురేష్ అగర్వాల్‌ల పుట్టిన రోజు సందర్భంగా లయన్స్ క్లబ్‌లు రెండో తేదీ నుంచి 13వ తేదీ వరకు పేదలకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించాయి. ఇందులో భాగంగా విజయవాడ లయన్స్ క్లబ్ సామరస్య ఆధ్వర్యంలో రెండో తేదిన మొగల్రాజపురం సున్నపుబట్టీలు ఇందిరానగర్‌లో, మూడో తేదిన సూర్యారావుపేట దాసరివారి వీధిలో పేదలకు, గురువారం సీతన్నపేట భవిత స్కూల్‌లో విద్యార్థులకు అన్నదానం చేసినట్టు క్లబ్ అధ్యక్షురాలు ఆర్.శ్రీలక్ష్మీదేవి తెలిపారు. ముఖ్య అతిథులు జీఎస్‌టీ నాయకులు సుభాష్‌బాబు, పాస్ట్ గవర్నర్ గోపీనాథ్‌లు విచ్చేసి లయన్స్ చేస్తున్న సేవలను వివరించారు. కార్యక్రమంలో ఆర్‌సీలు లయన్ దివ్యవాణి, జయలలిత, జెడ్‌సీ లక్ష్మీపార్వతి, టి.స్వర్ణకుమారి, కె.లక్ష్మీపద్మజ, జి.లక్ష్మి, టి.రమ్య, తదితరులు పాల్గొన్నారు.


ఎస్ఆర్ఆర్ కాలేజీ విద్యార్థుల ర్యాలీ

బహిరంగ మల, మూత్ర విసర్జన వద్దు

గుణదల, జనవరి 4 : బహిరంగ ప్రాంతాల్లో మల, మూత్ర విసర్జన చేయడంతో అనారోగ్యం కలుగుతుందని ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వెలగా జోషి అన్నారు. ఆత్మగౌరవదీక్ష స్ఫూర్తితో ఎస్ఆర్ఆర్ విద్యార్థులు ఏలూరు రోడ్డులో అవగాహన ర్యాలీ నిర్వహించారు. బహిరంగ మలవిసర్జన చేయొద్దని ప్లకార్డులు ప్రదర్శించారు.

కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు : డీసీపీ

విజయవాడ, జనవరి 4: నిబంధనలు అతిక్రమించి కోడిపందేలు, జూదాలు నిర్వ హిస్తే కఠిన చర్యలు తప్పవని డీసీపీ గజరావ్ భూపాల్ హెచ్చరించారు. కందలంపాడు పరిధిలోని మామిడి తోటలను గురువారం ఆయన పరిశీలించారు. ఎక్కువగా కోడి పందే లు నిర్వహించే ప్రాంతాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ తహసీల్దార్, ఎంపీడీవో, పశుసంవర్ధక శాఖ ఎన్జీవోలతో సమన్వయ కమిటీలు ఏర్పా టు చేసి గ్రామాల్లో నిత్యం పర్యటిస్తుండాలన్నారు.

సంక్షిప్తం

ఏటీపీ కృషితోనే ఐలా ఏర్పాటు

- పాలకవర్గం పదవీ కాలంపై కమిషనర్ వివరణ ఇవ్వాలి
- ఏటీపీ అధ్యక్షుడు రాజనాల

ఆటోనగర్, జనవరి 4 : ఆటో మొబైల్ టెక్నీషియన్స్ అసోసియేషన్ పాలకవర్గం చేసిన కృషి కారణంగానే ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ (ఐలా)ను ప్రభుత్వం ఆనాడు ఆటోనగర్‌లో ఏర్పాటు చేసిందని ఏటీపీ అధ్యక్షుడు రాజనాల వెంకట రమణరావు (బాబ్జి) అన్నారు. ఆటోనగర్‌లో ఎగ్జిబిషన్ సొసైటీ హాలులో గురువారం ఐలా మాజీ ఛైర్మన్ యడమ వీరయ్య అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐలా పాలకవర్గం ఆ విషయాన్ని మరిచి ఏటీపీ కార్యాలయం ఆస్తి పన్నుపై రాద్ధాంతం చేస్తున్నారన్నారు. గుంటతిప్ప డ్రయిన్ పూడికతీతలోనే నాలుగు లక్షలు అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు.. ఐలా మాజీ ఛైర్మన్ యడమ వీరయ్య మాట్లాడుతూ ఆటోనగర్‌లో ఐలా పాలకవర్గం పదవికాలంపై తీవ్రచర్చ నడుస్తోందని, కమిషనర్ దీనిపై పూర్తి వివరణ ఇవ్వాలన్నారు. కాలపరిమితి పెంపు విషయం ముందుగా సొసైటిల రిజిస్ట్రార్ తెలిపి బైలాలో నమోదు చేయాలని తెలిపారు.ఏటీపీ కార్యదర్శి శివకుమార్ ఉపాధ్యక్షుడు రాఘవరావు, సత్యన్నారాయణ, మహ్మద్ సాధిక రాజా, కోశాధికారి సయ్యద్‌షా సాహెబ్ హుస్సేన్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

నేడు కార్పొరేషన్ పాఠశాలలో డిజిటల్ సామగ్రి పంపిణీ

పటమట, జనవరి 4 : పటమటలంకలోని కార్పొరేషన్ పాఠశాలలో డిజిటల్ తరగతులకు అవసరమైన సామగ్రిని ప్రవాసాంధ్రుడు దొడ్డపనేని శ్రీకాంత్ అందజేయనున్నారు. వీటిని ఆయన తన తల్లి దొడ్డపనేని విజయలక్ష్మి ద్వారా శుక్రవారం ఉదయం ఇస్తారు. ఇప్పటివరకు ఆయన రామవరప్పాడు, మొగల్రాజపురం, పటమటలంకలోని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతులకు అవసరమైన కంప్యూటర్, ప్రొజెక్టర్, స్క్రీన్ వంటి రూ.1.5 లక్షలు విలువైన సామాగ్రిని ఆయన అందించారు.

12, 23 డివిజన్లలో జన్మభూమి నేడు

కార్పొరేషన్, జనవరి 4 : ఐదో విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమాలు నాలుగో రోజు కార్యక్రమాలు నియోజకవర్గాల వారిగా ఈ విధంగా ఉన్నాయి. 12వ డివిజన్‌లోని దర్శిపేట, రాజరాజేశ్వరి కల్యాణమండపంలో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు జరుగుతుంది. అలాగే 23వ డివిజన్‌లో కృష్ణలంక, ఏపీఎస్ఆర్ఎంసీ హైస్కూలులో ఉదయం 11 గంటలనుంచి మధ్యాహ్నం 1 గంట వరకు చేపడతారు. నోడల్ అధికారి ఎం. ఐజాక్ ప్రభాకర్ పర్యవేక్షణలో, టీమ్ లీడర్లు ఎస్. సుహాసిని, కె. కోటేశ్వరరావు, స్థానిక కార్పొరేటర్ల అధ్యక్షతన సభలను నిర్వహిస్తారు.

ముగ్గు సింగారాలు


సత్యనారాయణపురం ఎన్నార్పీ రోడ్డులో రంగవల్లుల మధ్య గొబ్బెమ్మలు పెడుతున్న విద్యార్థిని

సంక్రాంతి పండుగ వచ్చిందంటే ముగ్గులు కనబడని ఇళ్లు ఉండవు. ఎంతో ఆసక్తిగా ఇంటి ముందు రంగవల్లులను తీర్చి దిద్దుతారు. కాలం మారుతున్నా ముత్యాలముగ్గులకు ఆదరణ పెరుగుతూనే ఉంది. మహిళల్లో సృజన.. వారు వేసే ముగ్గులోనే ప్రతిబింబిస్తుంది. ముగ్గు సింగారాలు నగరంలోని ఇళ్ల వాకిళ్ల ముంగిట కనపడుతూనే ఉంటాయి.

\- విజయవాడ

- సంస్కృతిలో ముగ్గులకు ప్రాధాన్యం
- ముత్యాల ముగ్గులకు ఆదరణ
- నగర వీధులకు రంగవల్లుల కళ



మన సంస్కృతిలో ముగ్గుకు ఎంతో ప్రాధాన్యముంది. దేవతల శక్తి కేంద్రాలుగా భావించి పూజించే యంత్రాల రూపం ముగ్గును పోలి ఉంటుంది. యంత్రాల్లోని ప్రతి ఆవరణను క్రమ రూపంలో తీర్చిదిద్దే పద్ధతి ముగ్గులు వేసే విధానానికి దగ్గరగా ఉంటుంది. దీన్ని బట్టి దేవతలను ఆవాహనం చేయడానికి యంత్రాల్లా ముగ్గులు పనిచేస్తాయని తెలుస్తోంది. సూర్యోపాసనలో ప్రధానంగా వేసే ముగ్గు ఇందుకు ఆధారంగా నిలుస్తుంది. హోమాల ప్రారంభంలో బియ్యపు పిండితో చతురస్రాకారంలో మండలం ఏర్పాటు చేయాలని మంత్రభాగం స్పష్టం చేస్తోంది.

ఎన్నో గణిత రహస్యాలు

ముగ్గుల్లో ఎన్నో గణిత రహస్యాలు దాగి ఉన్నాయి. సరి, బేసి చుక్కలు అంటూ ముగ్గులు వేసే వారిలోని గణిత శాస్త్రపరిజ్ఞానానికి సూచికలుగా నిలుస్తాయి. బిందువులు, రేఖలు, సౌష్టవం వంటి గణిత నియమాలు ముగ్గుల్లో దాగి ఉన్నాయి. రంగవల్లులను ఎటు నుంచి చూసినా ఒకే విధంగా ఉంటుంది.

కళ్లాపి ఎందుకు చల్లాలి

ముగ్గు వేసే ముందు వాకిలి శుభ్రం చేసి ఆవు పేడ కలిపిన నీళ్లతో కళ్లాపి చల్లమంటారు పెద్దలు. అలా చేస్తే పరిసరాల పరిశుభ్రత, క్రిమికీటకాల నుంచి రక్షణ ఉంటుంది. ధనుర్మాసంలో ఆవు పేడతో చేసిన గొబ్బెమ్మలను ఉంచి పూజిస్తారు. వీటివల్ల మహిళలకు చర్మవ్యాధులు దూరంగా ఉంటాయని పెద్దలు చెబుతారు.

బియ్యపు పిండి సూక్ష్మజీవులకు ఆహారం

బియ్యం పిండితో వేసే ముగ్గులు సూక్ష్మజీవులకు ఆహారంగా ఉపయోగ పడతాయి. ఆరోగ్యకరమైన పోటీకి ముగ్గులు ఆధారంగా నిలుస్తాయి. గొబ్బిళ్ల పాటలు, పేరంటాలు, ఏకకాలంలో సామాజిక, సాహిత్యా వికాసానికి కృషి చేస్తాయి.

కంప్యూటర్ స్టిక్కర్లు

గతంలో మాదిరి ఇంటి ముందు ముగ్గులు వేయాలనుకున్నా సమయం లేక పెద్ద పెద్ద ముగ్గులు వేయడం లేదు. కొంతమంది చిన్నవాటితోనే సరిపెడుతున్నారు. మరికొంతమందికి సమయం ఉండక రెడీమేడ్‌గా దొరికే కంప్యూటర్ డిజైన్ స్టిక్కర్ ముగ్గులు కొంటున్నారు. ఇవి ఇళ్లలో తప్ప బయట అంటించడానికి పనికి రావు.

ముగ్గులకు పెరుగుతున్న ఆదరణ

ఆధునిక కాలంలో ముగ్గులకు ఆదరణ పెరుగుతోంది. సంస్కృతి సంప్రదాయాలను తెలియ జేయడానికి పాఠశాలల్లోను, కాలనీల్లో, స్వచ్ఛంద సంస్థలు ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నారు. యువత ముగ్గులు వేసేందుకు ఆసక్తి చూపడం విశేషం. సంక్రాంతి నెలకావడం, కొత్త సంవత్సరం సందర్భంగా సత్యనారాయణపురం, గాంధీనగర్, మధురానగర్, ముత్యాలంపాడు, పటమట, చిట్టినగర్, వన్‌టౌన్, భవానీపురంలోని వీధులు రంగవల్లులతో కళకళలాడుతున్నాయి.



సంక్షేమమే జన్మభూమి లక్ష్యం

- మేయర్ కోనేరు శ్రీధర్ , గద్దె రామ్మోహన్,


సీమంతం వేడుకల్లో గద్దె రామ్మోహన్, మేయర్ శ్రీధర్ తదితరులు

పటమట, జనవరి 4 : అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలందేలా చూడటమే జన్మభూమి లక్ష్యమని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. గురువారం 11వ డివిజన్‌లోని తోటవారివీధిలో జరిగిన జన్మభూమిలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం వచ్చిన తర్వాతే నగరాభివృద్ధి మొదలైందన్నారు. మేయర్ కోనేరు శ్రీధర్ మాట్లాడుతూ తెలుగుదేశం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమన్నారు. జన్మభూమిలో భాగంగా ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి వైద్య ఖర్చుల నిమిత్తం డివిజన్‌లో లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. అలాగే 21 మంది గర్భిణులకు సీమంతం చేశారు. కార్పొరేటర్లు వీరంకి డాంగే కుమారి, చెన్నుపాటి గాంధీ, నజీర్ హుస్సేన్, డివిజన్ నాయకులు గద్దె ప్రసాద్, ముమ్మనేని ప్రసాద్, పేరేపి ఈశ్వర్, రామాయణపు శ్రీనివాస్, గల్లా సదాశివరావు, నోడల్ ఆఫీసర్ ఐజాక్ ప్రభాకర్, ఏఎస్‌డీ. ఉదయ్ భాస్కర్, అర్బన్ తహసీల్దార్ శివరావు, అడిషనల్ కమిషనర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

● **రాణిగారితోట :** రాష్ట్రంలో కుల, మత, రాజకీయాలకు అతీతంగా నిర్వ హించుకునే పండుగ జన్మభూమి అని గద్దె రామ్మోహన్ అన్నారు. 16వ డివిజన్ రాణిగారితోట సిమెంటు గోడౌన్‌లో గురువారం జన్మభూమి జరిగింది. ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయా లేదా అనే విషయాన్ని పరిశీలించడమే కాక ఇంకా ఏ విధమైన పథకాలు, అభివృద్ధి చేయాలనే విషయాన్ని ప్రజల నుంచి తెలుసు కునేందుకు ప్రతి ఏడాది జన్మభూమి నిర్వహించనున్నట్లు తెలిపారు.

గత జన్మభూమిలో 160 మంది పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోగా వారిలో 113 మందికి, రేషన్ కార్డుల కోసం 290 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 275 మందికి కార్డులు ఇస్తున్నట్లు తెలిపారు. మంజూరు కాని వారు మళ్లీ దరఖాస్తు చేసుకుంటే ఇస్తామని తెలిపారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ జె.నివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేయడానికే ఈ కార్యక్రమాలన్నారు. అనంతరం డ్వాక్రా గ్రూపులకు కోటి 50 లక్షలు, చంద్రన్న బీమా చెక్కులు పంపిణీ చేశారు. డివిజన్‌లో నూతనంగా నిర్మించిన మరుగుదొడ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 35 మంది గర్భిణులకు చీరలు పంపిణీ చేశారు.

అన్నదాన వితరణలో సామరస్య


సీతన్నపేట భవిత స్కూల్‌లో విద్యార్థులకు అన్నదానం చేస్తున్న క్లబ్ సభ్యులు

గాంధీనగర్, జనవరి 4: లయన్స్ క్లబ్ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్, ఇంటర్‌నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ సురేష్ అగర్వాల్ పుట్టిన రోజు సందర్భంగా లయన్స్ క్లబ్‌లు 13వ తేదీ వరకు పేదలకు అన్నదానాలు నిర్వహించాలని నిర ్ణయించాయి. ఇందులో భాగంగా గురువారం సీతన్నపేట భవిత స్కూల్‌లో విద్యార్థులకు అన్నదానం చేసినట్టు క్లబ్ అధ్యక్షురాలు ఆర్.శ్రీలక్ష్మీదేవి తెలిపారు. ముఖ్య అతిథులు జీఎస్‌టీ నాయకులు సుభాష్‌బాబు, పాస్ట్ గవర్నర్ గోపీనాథ్‌లు లయన్స్ సేవలను వివరించారు. ఆర్‌సీలు లయన్ దివ్యవాణి, జయలలిత, జెడ్‌సీ లక్ష్మీపార్వతి, టి.స్వర్ణకుమారి, కె.లక్ష్మీపద్మజ, జి.లక్ష్మి, టి.రమ్య, తదితరులు పాల్గొన్నారు.

తెలుగు యువత జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా లీలాప్రసాద్


నియామక పత్రాన్ని అందుకుంటున్న లీలాప్రసాద్

కానూరు (పెనమలూరు రూరల్) జనవరి 4: తెలుగు యువత జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా కానూరుకు చెందిన కాట్రగడ్డ లీలాప్రసాద్‌ను నియమిస్తు జిల్లా తెలుగు యువత కమిటీ ఉత్తర్వులను జారీ చేసింది. గురువారం ఎమ్మెల్సీ బాబూ రాజేంద్ర ప్రసాద్ నుంచి లీలాప్రసాద్ నియామక పత్రాన్ని అందుకున్నారు.

సర్వం ఇక్కడే

- ఏడాది క్రితం నిర్మించిన పీహెచ్‌సీ భవనం
- రెండతస్తుల భవనం .. వైద్యానికి కేవలం గది మాత్రమే
- వారానికి అరగంట మాత్రమే వైద్య సేవలు

మొగల్రాజపురం , జనవరి 4 : పేరుకు ప్రసూతి ఆస్పత్రి అయినా సర్వం (కొన్ని విభాగాలు) అక్కడే. పేదల ఆరోగ్యం అంటే పాలకులకు ఎంత చులకనో ఈ ఆస్పత్రికి వెళితే తెలుస్తుంది. వైద్యుడు చుట్టపు చూపుగా వస్తుంటారు. కారణం ఆయన్ని సీఎంఎస్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. వారానికి అరగంట వస్తుంటారు. ఆ సమయంలో వచ్చిన వారికి మాత్రమే వైద్యం. లేకపోతే ప్రయివేట్ ఆస్పత్రులకు వెళ్లాల్సిందే. ఈ ఆస్పత్రి కథాకమీషు ఏమిటో తెలుసుకుందాం..

ఏడో డివిజన్ జనాభా 30 వేలు. అంతా కొండ ప్రాంతం.. రోజు కూలీ చేసుకునే వారు, ఆటో మొబైల్ రంగంలో పని చేసే కార్మికులు , చేతి వృత్తుల వారు ఇలా అంతా పేద, మధ్య తర గతి ప్రజలు నివసించే ప్రాంతం. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) కార్పొరేషన్ 1991లో నిర్మించింది. రోగుల తాకిడి పెరగడంతో దానిని 1997లో ఆయుర్వేదిక్ ఆసుపత్రిగా మార్చి 11 పడకలు ఏర్పాటు చేశారు. డాక్టర్‌ను, ఇద్దరు సిబ్బందిని నియమించారు. తరువాత పాత ఆరోగ్య కేంద్రాన్ని తొలగించి అదనపు పడకల కోసం ప్రత్యేకంగా రెండంతస్తుల భవనం నిర్మించారు. వైద్యుడికి గది, ఔట్ పేషంట్‌లకు ఒక గది, మిగిలినవి వార్డులకు కేటాయించారు. భవన నిర్మాణం అయిపోయిన తరువాత కేవలం వైద్యుడి కోసం ఒక గది ఇచ్చారు. బల్ల, టేబుల్ ఆలమరతో దానిని సరిపెట్టేశారు. మిగిలిన గదుల్లో శానిటరీ కార్యాలయం, మెప్మా కంప్యూటర్ ట్రైనింగ్ కేంద్రం, శానిటరీ సిబ్బంది విశ్రాంతి తీసుకునే విశ్రాంతి గది, సమావేశాలకు ఒక గది కేటాయించారు. కింద భాగంలో ఆసుపత్రికి కేటాయించిన గది బయట తడి పొడి చెత్త ప్రచార సామగ్రిని పెట్టారు.

ఈ - ఆసుపత్రి ఏర్పాటు చేస్తాం



డాక్టర్ అప్పుడప్పుడు వస్తుంటారు. ఆయనకు సీయంవోహెచ్ భాధ్యతలు కూడా ఇచ్చారు. భవనంలో ఉన్న వాటిని తొలగించి పూర్తిగా ఆసుపత్రికే కేటాయిసాం. దీనిలో ఈ- ఆసుపత్రిని ఏర్పాటు చేద్దామని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ చెప్పారు. త్వరలో దీనిని అమలు చేస్తాం.

- దొమకొండ జ్యోతి రత్నాకర్ , కార్పొరేటర్


భవనం పై బాగంలో సమావేశాలకు ఏర్పాటు చేసుకున్న గది

● వారానికి అరగంటే వైద్యం

ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలో ఉండాల్సిన వైద్యుడికి సీఎంఎస్‌గా అదనపు బాధ్యతలు ఇచ్చారు. ఆయన వారానికి అరగంట కుదిరితే వచ్చి వెళుతుంటారు. ఆసుపత్రిలో ఉండే నర్సులు పాత రికార్డులో రాసిన మేరకు మందులు ఇచ్చి పంపు తారు. కొత్తవారు వస్తే డాక్టర్ బయటకు వెళ్లారు రారని సమాధానం చెప్పి పంపుతారు. దీంతో గర్భిణులు, జ్వరాలు వచ్చిన వారు ప్రయివేట్ ఆస్పత్రికి వెళ్లాల్సిందే.


ఏడో డివిజన్‌లోని పీహెచ్‌సీ ముందు తోపుడు బండ్లు , ఇతర సామగ్రి


వైద్యుడి కోసం కేటాయించిన గది బయట నిద్రిస్తున్న శానిటరీ సిబ్బంది కార్పొరేషన్ సామగ్రి

సంక్షిప్తం

దుప్పట్లు, పండ్లు పంపిణీ


రగ్గులు, పండ్లు పంచిపెడుతున్న బెజవాడ నజీర్

పటమట, జనవరి 4 : ఏ ఆసరా లేని అభాగ్యులకు, వృద్ధులకు యువజన చైతన్య వేదిక సభ్యులు రగ్గులు, పండ్లను బుధవారం రాత్రి నగరంలో వివిధ ప్రాంతాలలో పంపిణీ చేశారు. యువజన చైతన్య వేదిక అధ్యక్షుడు బెజవాడ నజీర్ మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. కార్యదర్శి మద్దెబోయిన ప్రవీణ్‌యాదవ్, షేక్ రబ్బానీ, చిరంజీవి, ప్రతాప్ పాల్గొన్నారు.

4వ డివిజన్‌లో పారిశుధ్య చర్యలు


అంబేద్కర్ వీధిని శుభ్రం చేయిస్తున్న దాసరి మల్లీశ్వరి

మాచవరం, జనవరి 4 : నాలుగో డివిజన్‌లోని అంబేద్కర్ వీధిని కార్పొరేటర్ దాసరి మల్లీశ్వరి దగ్గరుండి గురువారం శుభ్రం చేయించారు. వీధిలో ని పిచ్చి మొక్కలను తొలగించారు. ప్రజలను కలుసుకుని సమస్యలను తెలుసుకున్నారు. సమస్యలు తన దృష్టికి తీసుకురావాలని పరిష్కార పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

అర్ధరాత్రి మందుబాబుల హంగామా


న్యూఆర్టీసీ కాలనీలో రోడ్డుపై యువకులు విసురుకున్న టమోటాలు

పటమట, జనవరి 4 : అర్ధరాత్రి మందుబాబులు, యువకులు చేస్తున్న హంగామాతో న్యూ ఆర్టీసీ కాలనీ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. డిసెంబర్ 31 వ తేదీ అర్ధరాత్రి సుమారు 30 మంది యువకులు మద్యం సేవించి, సైలెన్సర్లు తీసి వేసి ద్విచక్రవాహనాలను అడ్డగోలుగా నడుపుతూ, కాలనీ వాసులను భయభ్రాంతులకు గురి చేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఆ తరువాత రామాలయం వీధిలోని పార్కులో మద్యం సేవించి అలజడి చేశారు. అంతటితో ఆగక మంగళ, బుధ, అర్ధరాత్రి కొంత మంది యువకులు మద్యం సేవించి, బిగ్గరగా బైకు హారన్లు మోగిస్తూ హడావుడి చేశారు. తరువాత వారిలో వారే ఒకరిపై ఒకరు టమోటాలు, గుడ్లతో దాడి చేసుకుంటూ నానా బీభత్సవం సృష్టించడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. మూడు రోజుల నుంచి కాలనీ వాసులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారు. పోలీసు అధికారులు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కాలనీ వాసులు కోరుతున్నారు.

బహిరంగ మల విసర్జన వల్లే రోగాలు

- ఆత్మగౌరవ దీక్ష స్ఫూర్తిగా విద్యార్థుల ర్యాలీ



గుణదల, జనవరి 4 : బహిరంగ ప్రదేశాల్లో మల విసర్జన చేయడం వల్లనే అనారోగ్యాలు వస్తున్నాయని ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వెలగా జోషి అన్నారు. ఐదో విడత జన్మభూమిలో భాగంగా ఆత్మగౌరవ దీక్ష స్ఫూర్తిగా ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఏలూరు రోడ్డులో అవగాహన ర్యాలీ నిర్వహించారు. బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయడం వల్ల వచ్చే నష్టాలను తెలియజేస్తూ ప్లకార్డులతో విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ వెలగా జోషి మాట్లాడుతూ.స్వచ్ఛభారత్‌లో నగరం ముందంజలో ఉండేలా చూడాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. మురికి వాడల్లో నివసించే ప్రజల్లో యువత అవగాహన తీసుకురావాల్సిన అవసరం ఉందని చెప్పారు. బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన, మూత్రవిసర్జన చేయకుండా చూస్తే అంటువ్యాధులను తరిమికొట్టేందుకు వీలుంటుందన్నారు.

క్లిక్.. పోస్ట్

Click.. Post

అయ్యప్పనగర్, పటమట, ఆటోనగర్, పటమటలంక, బెంజ్‌సర్కిల్, భారతీనగర్ మొగల్రాజపురం, గుణదల, కృష్ణలంక, రాణిగారితోట, లబ్బీపేట తదితర ప్రాంతాల్లో సమస్యలు మీ దృష్టికి వచ్చిన వెంటనే ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. క్లుప్తంగా సమస్య రాసి, మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.

వాట్సాప్ నెంబర్ 9985411602

పూడిక తీశారు

క్లిక్ పోస్టుకు స్పందన



పటమట జనవరి 4 : స్థానిక మురళీ ఫార్చ్యూన్ హోటల్ ఎదురు వీధిలో పొంగుతున్న మ్యాన్‌హోల్‌లో పూడికను గురువారం మధ్యాహ్నం శానిటరీ అధికారులు తీశారు.

గన్నవరం నియోజకవర్గం

నగర వనం నిర్మాణ పనుల పరిశీలన

జక్కంపూడి (విజయవాడ రూరల్), జనవరి 4: జక్కంపూడిలో ఏర్పాటు చేస్తున్న నగర వనం నిర్మాణ పనులను ఆంధ్రప్రదేశ్ అర్బన్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ చంద్రమోహన్ రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ ఏడాది మార్చినాటికి నగర వనం నిర్మాణ పనులను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు. నగర వనం డిజైన్‌లో స్వల్ప మార్పులు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ప్రసాద్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ హరిగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

వార్తలు



పనులు ప్రారంభించిన సర్పంచ్ కాకాని అరుణ

హనుమాన్‌జంక్షన్, జనవరి 4: బాపులపాడులో రూ.16 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ కాకాని అరుణ గురువారం ప్రారంభించారు. గూడపాటి రత్నశేఖర్ ఇంటినుంచి జి.రాంబాబు ఇంటివరకు 400 మీటర్ల పొడవున సీసీరోడ్డు నిర్మిస్తున్నారు. కార్యక్రమంలో వార్డుసభ్యులు జూలాది విజయ్‌కుమారి, దుట్టా శ్రీలక్ష్మి, ముత్యాలసావిత్రి, జె.శిరీష పాల్గొన్నారు.

మరుగుదొడ్లు లేకపోతే అనారోగ్యమే

హనుమాన్‌జంక్షన్, జనవరి 4: గ్రామీణ ప్రాంతాల్లో నేటికీ చాలా కుటుంబాల వారు మరుగుదొడ్లు వినియోగించటం లేదని, ఎవరైతే మరుగుదొడ్లు వాడరో వారు అనారోగ్యానికి గురవుతారని బాపులపాడు సర్పంచ్ అరుణ హెచ్చరించారు. ఆత్మగౌరవదీక్ష గురువారం నాటికి 17వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా బ్రిలియంట్ స్కూల్ విద్యార్థులకు మరుగుదొడ్ల వాడకం, వాటివల్ల లాభాలు అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు.



ఇరువైపుల చెత్తను తొలగిస్తున్న గ్యాస్ ఏజెన్సీ కార్మికులు

గ్యాస్ కంపెనీ కార్మికుల శ్రమదానం

హనుమాన్‌జంక్షన్, జనవరి 4: జన్మభూమి-మాఊరు కార్యక్రమాల్లో భాగంగా గురువారం బాపులపాడు-వేలేరు ప్రధాన రహదారికి ఇరువైపుల పెరిగిపోయిన పిచ్చిచెట్లను మారుతీగ్యాస్ ఏజన్సీ కార్మికులు శ్రమదానంతో తొలగించారు.

దివ్యాంగుల పాఠశాలకు ఆర్థిక సాయం

హనుమాన్‌జంక్షన్, జనవరి 4: స్థానిక నూజివీడు రోడ్డులోని ఆదిత్య దివ్యాంగుల పాఠశాల నిర్వహణార్థం అప్పనవీడుకు చెందిన తులవ గాయత్రి రూ.1500 ఆర్థిక సాయాన్ని గురువారం ప్రిన్సిపాల్ ఆకుల వెంకటరమణకు అందించారు. ఆమె తన జన్మదిన వేడుకలను దివ్యాంగుల విద్యార్థుల మధ్య జరుపుకుని పాఠశాలకు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో ఎం. కోటేశ్వరరావు, పి.వి.ఎస్ చలం, ఎన్. కొండలరావు, వి.రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రూ.21 కోట్లతో తాగునీటి పథకం

» ప్రపంచ బ్యాంకు నిధులతో కృష్ణాజలాలు » సంక్రాంతికి కొత్తూరు తాడేపల్లికి నీటి సరఫరా » జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

కె తాడేపల్లి (విజయవాడ రూరల్), జనవరి 4: విజయవాడ రూరల్ మండలంలోని గ్రామాలకు కృష్ణానీటిని సరఫరా చేసేందుకు రూ.21 కోట్లతో తాగునీటి పథకాన్ని ఏర్పాటు చేయనున్నట్లు జలవనరులశాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు వెల్లడించారు. ఇందుకయ్యే మొత్తాన్ని ప్రపంచ బ్యాంక్ రుణంగా అందజేయనున్నట్లు తెలిపారు. గొల్లపూడి, రాయనపాడు, పైడూరపాడు, జక్కంపూడి, కొత్తూరు తాడేపల్లి, అంబాపురం, పీ నైనవరం, పాతపాడు, నున్న గ్రామాలకు ఈ పథకం త్వరలోనే అందుబాటులోకి రానున్నట్లు తెలియజేశారు. కొత్తూరు తాడేపల్లి జడ్పీ హైస్కూల్‌లో గురువారం జరిగిన జన్మభూమి మా ఊరు గ్రామ సభకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి ఉమ లబ్ధిదారులకు పింఛన్లు, చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా



కొత్తూరు తాడేపల్లిలోని జన్మభూమి గ్రామసభలో మాట్లాడుతున్న మంత్రి ఉమ



రైతు దొంతగాని శివరామకృష్ణయ్యకు రొటేవేటర్‌ను అందజేస్తున్న అంజనీకుమారి

మాట్లాడుతూ, కొత్తూరు తాడేపల్లికి రూ.50 లక్షల వ్యయంతో కృష్ణాజలాలను సంక్రాంతి నాటికి సరఫరా చేయనున్నట్లు తెలిపారు. రైతురథం పథకం కింద మంజూరైన ట్రాక్టర్‌ను రైతు దొంతగాని శివరామకృష్ణయ్యకు జడ్పీటీసీ సభ్యురాలు కందిమళ్ల అంజనీకుమారి అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఇస్లావత జ్యోతి, ఉప సర్పంచ్ దొంతగాని వెంకటేశ్వరరావు, ఎంపీపీ వడ్లమూడి జగన్మోహనరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు లక్కంరాజు పుండరీక వరద వర్మ, డిప్యూటీ కలెక్టర్ (అండర్ ట్రైనీ తహసీల్దార్) ఎ.రవీంద్రరావు, మండల ప్రత్యేకాధికారి ఎస్.మనోహరరావు, ఎంపీడీఓ కొడాలి అనురాధ, వ్యవసాయాధికారి మురళీకిశోర్, హౌసింగ్ ఏఈ నెహ్రూ, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ నాంచారయ్య, పంచాయతీరాజ్ ఏఈ సోమేశ్వరరావు పాల్గొన్నారు.

జన్మభూమిని ఉపయోగించుకోండి
సాంఘిక సంక్షేమశాఖ కమిషనర్ రామారావు

జన్మభూమి మా ఊరు గ్రామ సభలను ప్రజలను ఉపయోగించుకోవాలని సాంఘిక సంక్షేమశాఖ కమిషనర్, జిల్లా ప్రత్యేకాధికారి రామారావు అన్నారు. జక్కంపూడిలో గురువారం సాయంత్రం జరిగిన గ్రామ సభకు ఆయన హాజరయ్యారు. జన్మభూమి వేదికగా అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కొమ్ము రవి, గొల్లపూడి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జాలిపర్తి గోపాలకృష్ణ పాల్గొన్నారు.

కరుణామూర్తి దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలి

పెద అవుటపల్లి(ఉంగుటూరు) జనవరి 4: కరుణామూర్తి దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని జానంపేట విజ్ఞాన నిలయం ప్రసిడెంట్ రెవ.ఫాదర్ ఇన్నయ్య పోలిశెట్టి అన్నారు. 13 నుంచి జరుగనున్న పెద అవుటపల్లి బ్రదర్ జోసఫ్ తంబి 73వ వర్ధంతి మహోత్సవాల సందర్భంగా నవదిన ప్రార్థనలను పతాకావిష్కారణతో గురువారం ఆయన ప్రారంభించారు. ఇన్నయ్య మాట్లాడుతూ, ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారన్నారు. తిరుసభ కుటుంబాలు ఆధ్యాత్మికంగా సిద్ధపడాలని సూచించారు.



ప్రార్థనలు నిర్వహిస్తున్న పాదర్లు

కల్దారోణనగర్ సంఘస్తులు స్తుతి గీతాలతో కొనియాడారు. కార్యక్రమంలో పాదర్లు దేవదాసు, ఇన్నబాబు, జోసఫ్, ప్రాన్సిస్, కన్యా స్త్రీలు, ఉపదేశులు పాల్గొన్నారు.



కునుకు సత్యనారాయణ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళి అర్పిస్తున్న వంశీమోహన్

కునుకు సత్యనారాయణకు వంశీ నివాళి

హనుమాన్‌జంక్షన్ రూరల్ జనవరి 4: బాపులపాడు మండలం ఉమామహేశ్వరపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ అభిమాని కునుకు సత్యనారాయణ (70)గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన భౌతిక కాయాన్ని ఎమ్మెల్యే వంశీమోహన్ సందర్శించి నివాళులర్పించారు. ఎంపీపీ తుమ్మల కోమలి, మండల తెలుగుదేశం పార్టీ కార్యదర్శి చెన్నుబోయిన శివయ్య, మాజీ సర్పంచ్ సూరిబాబు, ఆళ్ల భాను తదితరులు పాల్గొన్నారు.

ఛాంపియన్ బాపులపాడు విద్యార్థులకు అభినందన

హనుమాన్‌జంక్షన్, జనవరి 4: బాపులపాడు మండల ఉన్నత పాఠశాలల ఆటల పోటీల్లో ఓవరాల్ ఛాంపియన్‌షిప్ సాధించిన బాపులపాడు హైస్కూల్ విద్యార్థులను గ్రామప్రముఖులు గురువారం అభినందించారు. హైస్కూల్లో ఏర్పాటుచేసిన అభినందన సభలో హైస్కూల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ సుంకర సుభాష్ చంద్రబోస్, వైస్ చైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్‌లు క్రీడాపోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందనలతో ముంచెత్తారు. విద్యార్థులకు చదువు, ఆటలు రెండుకళ్ల లాంటివని ఏ ఒక్కదాన్ని విస్మరించకూడదని



విద్యార్థులను అభినందిస్తున్న గ్రామ ప్రముఖులు

అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కాకాని అరుణ, హెచ్ఎం కొమ్మా విజయ్, ఎస్ఎంసి చైర్మన్ కుమార్ పాల్గొన్నారు.



బాపులపాడు హైస్కూల్లో కెరీర్ గైడెన్స్ ప్రోగ్రామ్‌లో మాట్లాడుతున్న మారుబోయిన కోటేశ్వరరావు

ఏకాగ్రతతో చదివితే ఉత్తమ ఫలితాలు

హనుమాన్‌జంక్షన్, జనవరి 4: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఏకాగ్రతతో చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చునని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, మానవతా సంస్థ చైర్మన్ మారుబోయిన కోటేశ్వరరావు అన్నారు. గురువారం బాపులపాడు హైస్కూల్లో పదో తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ ప్రోగ్రామ్ నిర్వహించారు. కార్యక్రమంలో కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఆత్మవిశ్వాసం, ఏకాగ్రతతో చదువుతుంటే ఊహించని ఫలితాలు సాధించవచ్చన్నారు. పదోతరగతి తరువాత ఏకోర్సు చేయటం వల్ల ఉద్యోగ అవకాశాలు ఉంటాయనే అంశంపై సుదీర్ఘంగా వివరించారు. విశ్రాంత ఉపాధ్యాయులు ఘంటా సత్యనారాయణ, నరహరిశెట్టి బాబురావు, వెంకటశేషాచలం పాల్గొన్నారు.

యుద్ధప్రాతిపదికన బైపాస్ రోడ్డు నిర్మాణం చేపట్టాలి

హనుమాన్‌జంక్షన్, జనవరి 4: హనుమాన్‌జంక్షన్‌లో ట్రాఫిక్ సమస్య జఠిలంగా మారిన దృష్ట్యా బైపాస్ రోడ్డును యుద్ధప్రాతిపదికన నిర్మించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బైపాస్ రోడ్డు ఆశయ సాధనసమితి విజ్ఞప్తి చేసింది. గురువారం హనుమాన్‌జంక్షన్‌లో రాజకీయాలకు అతీతంగా యువకులు సమావేశమై బైపాస్‌రోడ్డు ఆశయసాధన కమిటీని ఏర్పాటు చేశారు. సమావేశంలో పలుతీర్మానాలు చేశారు. ప్రమాదాలకు కేంద్రంగా జంక్షన్‌సెంటర్ మారిపోయిందని, ప్రతినిత్యం ప్రమాదాలు జరుగుతుండటంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని పేర్కొన్నారు.

కమిటీ కన్వీనర్‌గా రేవిణిశెట్టి

బైపాస్‌రోడ్డు ఆశయ సాధనసమితి కన్వీనర్‌గా రేవిణిశెట్టి జితేంద్రకుమార్, కోకన్వీనర్లుగా వెలగపల్లి ప్రదీప్, షేక్ బాషా, నితీష్‌కుమార్, నత్తా నాగరాజు, గౌరవ సలహాదారుగా తవ్వా మూర్తి, కార్యవర్గసభ్యులుగా పింగళి జోజిబాబు, రాచప్రోలు అశోక్‌కుమార్ తదితరులు నియమితులయ్యారు.

రేమల్లెలో ఓడీఎఫ్ ర్యాలీ

హనుమాన్ జంక్షన్ రూరల్ జనవరి 4: ఆత్మగౌరవ దీక్షలో భాగంగా గురువారం బాపులపాడు మండలం రేమల్లెలో ఓడీఎఫ్ ర్యాలీ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ తొమ్మండ్రుశేఖర్ బాబు, పంచాయతీ కార్యదర్శి చాగంటిపాటి ఆంజనేయులు ఆధ్వర్యంలో హనుమాన్‌జంక్షన్ గీతాంజలి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించి మరుగుదొడ్లపై అవగాహన కల్పించారు.



ఓడీఎఫ్ ర్యాలీ నిర్వహిస్తున్న గీతాంజలి ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

గన్నవరం
నియోజకవర్గం

• గన్నవరం • బాపులపాడు • ఉంగుటూరు • విజయవాడ రూరల్

ఆర్థిక ఇబ్బందులకు అరుణా రమేష్‌చంద్ ట్రస్ట్ చేయూత

గన్నవరం జనవరి 2: అల్లాపురం గ్రామానికి చెందిన మన్నెం చలపతిరావు కుమార్తె కొద్ది రోజుల క్రితం మృతి చెందింది. కుటుంబ ఆర్థిక ఇబ్బందులను ఎమ్మెల్యే వంశీ దృష్టికి తీసుకువెళ్లడంతో వల్లభనేని అరుణ-రమేష్‌చంద్ మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ. అయిదు వేలు మండల పార్టీ అధ్యక్షులు పడమట సురేష్ మంగళవారం అందజేశారు. గ్రామపార్టీ అధ్యక్షులు డొక్కు సాంబశివ వెంకన్న బాబు, మాజీ ఏఎంసీ చైర్మన్ నల్లూరి వెంకటేశ్వరరావు, బీఏ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


కోడూరుపాడులో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే వంశీ


ఉంగుటూరు మండలంలో సామూహిక సీమంతాలు నిర్వహిస్తున్న ఎంపీపీ ఇందిర, అధికారులు



వీరపనేనిగూడెంలో ఏరువాక సాగారో అంటూ నృత్యం చేస్తున్న విద్యార్థులు

మినుము కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

కోడూరుపాడు గ్రామ సభలో రైతుల వినతి
చంద్రన్న కానుక, ట్రాక్టర్‌లు అందచేసిన ఎమ్మెల్యే వంశీ

హనుమాన్‌జంక్షన్ రూరల్ జనవరి 4: రానున్న అపరాల సీజన్‌లో మినుము కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని కోడూరుపాడు గ్రామ రైతులు కోరారు. ఈమేరకు బాపులపాడు మండలం కోడూరుపాడులో గురువారం జరిగిన జన్మభూమి గ్రామ సభలో ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ దృష్టికి తెచ్చారు. గురువారం జరిగిన జన్మభూమి గ్రామ సభలు ప్రశాంతంగా సాగాయి. కోడూరుపాడు, అంపాపురం, ఏ.సీతారాపురం, బండారుగూడెం గ్రామాల్లో సభలు జరగ్గా పలువురు రైతులు అపరాలకు గిట్టుబాటు ధర రావడంలేదని, ఫిబ్రవరిలో మండలంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తే రైతులకు మేలు జరుగుతుందనన ఆశాభావం వ్యక్తం చేశారు. తప్పని సరిగా ఏర్పాటు చేస్తామని వంశీ హామీ ఇచ్చారు. అంపాపురం గ్రామంలో రైతు రథం పథకం కింద అవసరమైన రైతులకు ట్రాక్టర్లు మంజూరు చేయాలని కోరారు. కోడూరుపాడులో కొత్తగా మంజూరైన నలుగురికి రేషన్ కార్డులు, చంద్రన్నకానుకలను సభలో పంపిణీ చేశారు. వనం మనం పథకం కింద మొక్కలు నాటారు. సభల్లో ఎంపీపీ తుమ్మల కోమలి, సర్పంచ్‌లు వేమూరి అగస్తయ్య కాకాని సంజయ్ కుమార్, కడగల శ్రీనివాసరావు, అబ్బూరి హేమలత, స్పెషల్ అఫీసర్ పి.సత్యనారాయణ, ఎంపీడీఓ ఆర్.కేశవరెడ్డి, తహసీల్దార్ కె.గోపాల కృష్ణా, డిప్యూటి తహసీల్దార్ మోహనరావు, మండల పరిషత్ కార్యాలయం సూరింటెండెంటు పి. జాన్‌సుధాకర్ ఏఓ డి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బాపులపాడు మండలం కోడూరుపాడులో జరిగిన 5వ విడత జన్మభూమి గ్రామలో రేమల్లె గ్రామానికి చెందిన రైతు తుమ్మల చంద్రశేఖరరావుకు రైతు రథం పథకం కింద మంజూరైన ట్రాక్టరును వంశీమోహన్ అందించారు.

మరో 47 రేషన్ కార్డులు మంజూరు

మండలంలో కార్డులు లేనివారికి రెండవ విడతగా మరో 47 కార్డులు మంజూరైనట్టు బాపులపాడు తహసీల్దార్ కె.గోపాలకృష్ణ తెలిపారు. మండలంలో ఇప్పటి వరకు రేషన్‌కార్డులేని వారికి కొత్తగా 224 మందికి రేషన్ కార్డులు మంజూరు కాగా, మరో 47కార్డులు మంజూరు ఆయ్యాయని పేర్కొన్నారు.

కొత్త రేషన్ కార్డులు వివరాలివే

అంపాపురం 1,ఏ సీతారాంపురం 14, బండారుగూడెం 6, కోడూరుపాడు 4, వీరవల్లి 17, రంగన్నగూడెం 4, వేలేరు 11,రేమల్లె 4, మల్లవల్లి 10, మడిచర్ల 24, కొత్తపల్లి 10, బిళ్లనపల్లి 5, బొమ్ములూరు 5, బాపులపాడు 57, పెరికీడు 6, కె.సీతారాంపురం, 2, కానుమోలు 12, ఆరుగొలను 12, ఒగిరాల 2, తిప్పనగుంట 5, చిరివాడ 10,శేరినరసన్నపాలెం 3 కార్డులు మంజూరయ్యాయి. కొత్తగా వచ్చిన 47 కార్డులు ఏయే గ్రామాలకు వచ్చినది తెలియరాలేదు .

ఉంగుటూరు మండలంలో...

ఉంగుటూరు, జనవరి 4: మండలంలో మానికొండ, నందమూరు, లంకపల్లి గ్రామాల్లో గురువారం జన్మభూమి-మాఊరు గ్రామసభలు నిర్వహించారు. ఎంపిడీవో ప్రసాద్, తహసీల్దార్ శ్రీనివాసరావుల సారధ్యంలో రెండు బృందాలుగా నిర్వహించిన ఈ గ్రామ సభల్లో ఎంపీపీ ఇందిర మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు అధికారులందరు గ్రామ సభలకు వచ్చారని, సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. మానికొండలో పంచాయతీ నీటి కుళాయిలు ఏర్పాటు చేయాలని అధికారులకు చెప్పారు. లంకపల్లిలో మురుగు నీరు వెళ్లేందుకు కాలువలు లేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. అనంతరం గర్భిణీలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. 83 మంది విద్యార్థులకు రూ.3.67లక్షలు చంద్రన్న, కార్పోరేషన్ స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు. అంగన్‌వాడీలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్‌ను పరిశీలించారు. మూడు గ్రామాలనుంచి 321 అర్జీలు రాగా వాటిలో ఎక్కువ నివేశ స్థలాలు, పింఛన్లకు అర్జీలు వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆర్నేపల్లి సింహాచలం, ఈవోపీఆర్‌డీ నరసింహారావు, ఆయా గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జన్మభూమి కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వీరపనేనిగూడెంలో...

వీరపనేనిగూడెం(గన్నవరం) జనవరి 4: వీరపనేనిగూడెం పంచాయతీ ఆవరణలో గురువారం జన్మభూమి సభ నోడల్ ఆఫీసర్ సుధాకర్ అధ్యక్షతన జరిగింది. సీఎం సందేశాన్ని వినిపించి ప్రతిజ్ఞతో సభను ప్రారంభించారు. ఆయా శాఖల అధికారులు ప్రభుత్వ పథకాలను వివరించారు. ములకలమ్మ చెరువు మూడేళ్లుగా నీళ్ల లేకుండా ఉందని రైతు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఇరిగేషన్ ఏఈ రవీంద్ర దీనిపై వివరణ ఇచ్చారు. ప్రభుత్వం బ్రహ్మయ్యలింగం చెరువుతోపాటు ఈ చెరువును కూడా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టిందన్నారు. సర్పంచ్ భూక్యా ఉమాదేవి, ఎంపీటీసీ తిరివీధి పద్మ, నీటి సంఘం అధ్యక్షులు ఆరుమళ్ల కృష్ణారెడ్డి, ఎంపీడీవో వై.ఇందిరా ప్రియదర్శిని, తహసీల్దార్ ఎం.మాధురీ, ఎంఈవో బీజీ మార్గరెట్, ఈవోపీఆర్డీ వివిఎస్ జాన్సన్, కార్యదర్శి సాంబశివరావు పాల్గొన్నారు. జడ్పీహైస్కూల్ విద్యార్థులు ఏరువాక సాగారో ప్రదర్శన ఆకట్టుకుంది.

కొత్తగూడెంలో: కొత్తగూడెం ఎంపీపీ పాఠశాలలో జరిగిన సభలో ఎంపీపీ పట్రా కవిత, జడ్పీటీసీ మరీదు లక్ష్మీదుర్గ పాల్గొన్నారు. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్య క్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు. గర్భిణీలకు సీమంతాలు చేశారు. సర్పంచ్ కోంద్రు ఝాన్సీ, ఏవో తేజశ్వి, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ నాగేశ్వరరావు ఏపీవో వెంకటేశ్వరరెడ్డి, ఏపీవో అమరేశ్వరరావు పాల్గొన్నారు.

దాతల సహకారం మరువలేనిది

హనుమాన్ జంక్షన్ రూరల్ జనవరి 4: బాపులపాడు మండలం వీరవల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు రోజులపాటు నిర్వహించిన 81వ గ్రిగ్ మెమోరియల్ బాలుర ఆటల పోటీల నిర్వహణకు ఆర్థిక, హార్థిక సాయం అంచిన దాతలకు ఆ పాటశాల ప్రధానోపాధ్యాయులు ఎంవిఎల్ నరసింహారావు ధన్యవాదాలు తెలిపారు. దాతల సహకారంతోనే ఆటల పోటీలను విజయవంతంగా నిర్వహించామని పేర్కొన్నారు. దాతలు గోద్రేజ్ కంపెనీ, ఎన్జీఫెర్టిలైజర్సు, బిట్‌ఫార్మా కంపెనీ యాజమాన్యానికి జ్ఞాపికలు అందించి సత్కరించారు. గ్రామ ప్రముఖులు గుండపనేని ఉమావరప్రసాద్, లింగంనేని శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ నందమూరి మురళీకృష్ణ ప్రసాద్, మాజీ సర్పంచ్‌లు పిల్లా రామారావు, అమృతపల్లి సూర్యానారాయణలను సత్కరించారు.

అఖిల పక్షాన్ని ఢిల్లీ పంపేవరకూ ఆందోళనే

సూరంపల్లి(గన్నవరం) జనవరి 4: ఎస్సీ వర్గీకరణకు అఖిల పక్షాన్ని ఢిల్లీ పంపే వరకూ దఫాలుగా ఆందోళనలు కొనసాగిస్తూనే ఉంటామని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి మంద వేణుబాబు అన్నారు. సూరంపల్లిలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కృష్ణమాదిగ చేస్తున్న ఉపవాస దీక్షలకు మద్దతుగా గురువారం రిలే దీక్షలు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఏపీలో చంద్రబాబు, తెలంగాణాలో కేసీఆర్ కేసులతో ఉద్యమాలను ఆపాలనుకోవటం మూర్ఖత్వమన్నారు.

నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే ఎక్స్‌ప్లోరర్స్

నొవోటెల్ సీఈవో కె.చంద్రశేఖర్

గుణదల, జనవరి 4: ఏపీకి అందమైన రూపం తేగల సత్తా నేటి యువతకే ఉందని నొవోటెల్ సీఈవో కె.చంద్రశేఖర్ అన్నారు. ఎనికేపాడులోని ఎస్ఆర్‌కే ఇంజనీరింగ్ కళాశాలలో టెక్నోకల్చరల్ యూత్ ఫెస్టివల్ ఎక్స్‌ప్లోరర్స్ 2018 కార్యక్రమం గురువారం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన నోవోటెల్ సీఈఓ కె.చంద్రశేఖర్ యువతను ఉద్దేశించి మాట్లాడుతూ...యూత్ ఫెస్టివల్ పేరుతో నిర్వహించే ఎక్స్‌ప్లోరర్స్ కార్యక్రమాల ద్వారా యువతలో దాగివున్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు అవకాశం ఉంటుందన్నారు. యువత ఇచ్చే సూచనలపై కొన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకునే పరిస్థితి ఉందని చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న యువత వారి వారి నైపుణ్యతను ఉపయోగించి రూపొందించి అంశాలను ప్రదర్శనగా ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మూడువేల మంది విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం యువతీ, యువకులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి బి.ఎస్.శ్రీకృష్ణ, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ఏకాంబరం నాయడు, ఏపీ జన్‌కో ఏడీఈ శ్యామ్యూల్ జాన్సన్, ట్రాన్స్ వరంగల్ సీఈ బి.రామయ్య, మేనేజ్‌మెంట్ కన్సల్‌టెంట్ ఎంసీ దాస్ పాల్గొన్నారు.

నకిలీ పురుగు మందులు అరికట్టాలి

హనుమాన్‌జంక్షన్ రూరల్ జనవరి 4: వ్యవసాయ రంగంలో రైతుల్ని పట్టి పీడిస్తున్న నకిలీ పురుగుమందులు, విత్తనాల సమస్యను పరిష్కరించాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల అంజిబాబు కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ను కోరారు. గురువారం ఆయనను డిల్లీలో కలిపి ఈమేరకు విజ్ఞప్తి చేసినట్లు అంజిబాబు స్థానిక విలేకరులకు ఫోన్‌లో సమాచారం అందించారు. ఇటీవల బీజేపీ కిసాన్ మోర్చా తరపున గుంటూరు జిల్లాలో పర్యటించి ప్రత్తి పంటలను పరిశీలించిన సందర్భంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యను తాను వివరించినట్లు చెప్పారు. నకిలీ విత్తనాలు కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ఈ రెండింటిని అరికట్టిస్తే రైతులకు ఇంతకంటే మించిన సాయంలేదని తెలిపారు. మంత్రి సానుకూలంగా స్పందించినట్లు అంజిబాబు తెలిపారు. అంజిబాబు వెంట విజయవాడకు చెందిన బీజేపీ కార్పోరేటర్ గణేష్ కూడా ఉన్నారు.

వార్తలు


సీఎం సహాయనిధి అందజేస్తున్న మెండెం రాంబాబు

వైద్య సహాయానికి సీఎం నిధి

గన్నవరం జనవరి 4: వీఎన్‌పురం కాలనీకి చెందిన తుమ్మల కొండలకు మంజూరైన సీఎం సహాయనిధి చెక్కును గురువారం టీడీపీ కార్యాలయంలో నాయకులు మెండెం రాం బాబు, బండ్లమూడి ఆంజ నేయప్రసాద్ అందజేశారు. కిడ్నీ వ్యాధితో బాధపడు తున్న ఆయనకు వైద్య సహాయం కోసం ఎమ్మెల్యే వంశీను ఆశ్రయించారు. సీఎం సహాయనిధి రూ.40 వేలు మంజూరయ్యాయి.

గొల్లనపల్లిలో మార్మోగిన అయ్యప్ప నామస్మరణ

గొల్లనపల్లి(గన్నవరం) జనవరి 4: మండల పరిధిలోని గొల్లనపల్లిలో అయ్యప్ప నామస్మరణ మారుమోగింది. గురువారం గ్రామంలోని అయ్యప్ప స్వాముల ఇరుముడుల కార్యక్రమం వైభవంగా జరిగింది. 40 రోజుల దీక్షను పూర్తిచేసుకున్న మండల టీడీపీ అధ్యక్షులు పడమట సురేష్ ఇరుముల్లు స్వీకరించారు. అయ్యప్ప స్వాములు, భక్తులతో వేణుగోపాల స్వామి ఆలయం కిటకిటలాడింది. గురుస్వామి ప్రసాద్ ఆధ్వర్యంలో భజన జరిగింది.


భవిత కేంద్రంలో కేక్ కట్ చేస్తున్న విద్యసాగర్

భవిత కేంద్రానికి కుర్చీలు వితరణ

గన్నవరం జనవరి 4: స్థానిక మండల పరిషత్ ఆవరణలో ఉన్న భవిత కేంద్రానికి మడుపల్లి విద్యసాగర్ 15 కుర్చీలను అందజేశారు. గురువారం ఆయన తాత సత్యన్నారాయణ జయంతిని పురస్కరించుకుని ప్రత్యేక అవసరాల బాలల మధ్యలో కేక్ కట్ చేశారు. పిల్లలకు స్వీట్లు పంపిణీ చేశారు. భవిత కేంద్రం ఉపాధ్యాయుడు పాలడుగు శ్రీనివాస్ పాల్గొన్నారు.

గ్రామ సభలో సమస్యలు పరిష్కరించుకోవాలి

ఉంగుటూరు, జనవరి 4: మండలంలో ఆత్కూరు, ఎలుకపాడు, వెన్నూతల గ్రామాల్లో శుక్రవారం ఐదో విడత జన్మభూమి- మాఊరు గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ప్రసాద్ తెలిపారు. అన్ని శాఖల అధికారులు గ్రామ సభలకు హాజరుకావాలని, ప్రజలు సమస్యల పరిష్కారానికి అర్జీలు అందచేయాలని సూచించారు.

పెనమలూరు
నియోజకవర్గం

పెనమలూరు - కంకిపాడు - ఉయ్యూరు

తెలుగు యువత జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా కాట్రగడ్డ



కానూరు (పెనమలూరు రూరల్), జనవరి 4: తెలుగు యువత జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా కానూరుకు చెందిన కాట్రగడ్డ లీలా ప్రసాద్ నియమితులయ్యారు. ఈ మేరకు ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్ గురువారం నియామకపత్రం అందజేశారు. తనకు ఈ అవకాశం కల్పించినందుకు ఎంపీ కొనకళ్ల నారాయణరావు, ఎమ్మెల్సీ రాజేంద్ర ప్రసాద్, ఎమ్మెల్యే బోడె ప్రసాద్‌లకు లీలా ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

సంక్షిప్తం

కుమార్తె కనపడటం లేదని ఫిర్యాదు

కానూరు (పెనమలూరు), జనవరి 4: మతిస్థిమితం లేని కుమార్తె కనపడటం లేదని తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం కానూరు మురళీ నగర్‌కు చెందిన శీలం నాగమల్లేశ్వరి గత కొంత కాలంగా మతి స్థిమితం కోల్పోయి ఇంటి వద్దే ఉంటుంది. మంగళవారం తెల్లవారు జామున చూస్తే ఇంట్లో కనిపించలేదు. ఆచూకీ కోసం వెతికి తల్లి లక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

భార్య కనపడటం లేదని..

యనమలకుదురు (పెనమలూరు), జనవరి 4: భార్య కనపడటం లేదని భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం యనమలకుదురుకు చెందిన బట్టు రాజేష్‌కు రజనీతో వివాహమైంది. రజనీతో ఒక వ్యక్తి తరచూ మాట్లాడుతుండగా రాజేష్ మందలించాడు. మంగళవారం రాత్రి నిద్రపోయిన తరువాత రజని ఇంటి నుంచి వెళ్లిపోయింది. తెల్లవారు జామున చూసుకున్న భర్త ఆచూకీ కోసం వెతికి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరికి గాయాలు

గంగూరు (పెనమలూరు), జనవరి 4: గంగూరు వద్ద బందరు రోడ్డుపై జరిగిన ప్రమాదంలో ఆటో డ్రైవర్ గాయపడ్డాడు. భవానీపురానికి చెందిన వేపూరి రాజేష్ గంగూరు వద్ద ఆటోను రోడ్డుపై ఆపి మంచినీళ్లు తాగుతుండగా కారు ఢీకొంది. పోలీసులు కారు డ్రైవర్‌పై కేసు నమోదు చేశారు.

ఆటో ఢీకొని ఒకరికి..

కానూరు పాత చెక్‌పోస్టు వద్ద బందరు రోడ్డుపై ఆటో ఢీకొని ఒకరు గాయపడ్డారు. యనమలకుదురుకు చెందిన వడ్లమాని కుమార్ ద్విచక్ర వాహనంపై వస్తుండగా ఆటో ఢీకొంది. పోలీసులు కేసు నమోదు చేశారు.

తాడిగడపలో విద్యుత్ కోత నేడు

తాడిగడప (పెనమలూరు), జనవరి 4: తాడిగడపలో విద్యుత్ లైన్ల మరమ్మతుల నిమిత్తం శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏఈ వంశీకృష్ణ తెలిపారు. విద్యానగర్ కాలనీ, పద్మజా నగర్, రామనగర్ కట్ట, వసంతనగర్, శ్రీనివాస నగర్, అంబేద్కర్ నగర్, కార్మిక నగర్ ప్రాంతాల్లో ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.



వణుకూరు జన్మభూమి సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్



ఉయ్యూరు జన్మభూమి సభలో ప్రతిజ్ఞ చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

జన్మభూమి గ్రామ సభలో ఎమ్మెల్యే బోడె ప్రసాద్

వణుకూరు (పెనమలూరు), జనవరి 4: సంక్షేమ ఫలాలు అర్హులందరికీ అందించటమే లక్ష్యంగా టీడీపీ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ తెలిపారు. వణుకూరులో సర్పంచ్ కోటా జేజి బాబు అధ్యక్షతన గురువారం జన్మభూమి - మా ఊరు గ్రామ సభ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేస్తుందన్నారు. ఇంటింటికీ తెలుగుదేశంలో సమస్యలు తెలుసుకొని పరిష్కరించినట్లు చెప్పారు. ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కృషి చేస్తుందన్నారు. పట్టిసీమను నిర్మించి కృష్ణా డెల్టాకు తరతరాలుగా నీటి సమస్య లేకుండా చేసిందన్నారు. ఎంపీపీ బొర్రా కనకదుర్గ, వైస్ ఎంపీపీ కోయా ఆనందప్రసాద్, టీడీపీ నాయకురాలు పంచుమర్తి అనురాధ, మండల స్పెషల్ ఆఫీసర్ కృష్ణకుమారి, తహసీల్దార్ వి.మురళీకృష్ణ, ఎంపీడీవో రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

గోసాల గ్రామ సభలో మాటల యుద్ధం

గోసాలలో ప్రశాంతంగా ప్రారంభమైన జన్మభూమి గ్రామ సభ టీడీపీ, వైసీపీ నేతల మాటల యుద్ధంతో ముగిసింది. సర్పంచ్ చోడవరపు సుజాత అధ్యక్షత వహించారు. సభలో ముఖ్యమంత్రి సందేశాన్ని అధికారులు చదివి వినిపించారు. కొత్త పింఛన్లు, రేషన్ కార్డులు అందజేశారు. ఇళ్ల స్థలాలు కేటాయించాలని కొందరు పేదలు దరఖాస్తులు చేసుకున్నారు. గ్రామ సభలో చంద్రబాబును పొగడటంతో వైసీపీ నాయకులు అభ్యతరం తెలిపారు. దీంతో ఎమ్మెల్యేకు, వైసీపీ నాయకులకు వాగ్వాదం చోటుచేసుకుంది. ఎమ్మెల్యే మాట్లాడుతూ అవినీతికి పాల్పడి జైలుకు వెళ్లొచ్చిన నాయకులకు రాష్ట్రాన్ని పరిపాలించే అర్హత, హక్కు లేదన్నారు. వైసీపీ నాయకుడు వల్లే నరసింహారావు కలుగజేసుకొని టీడీపీ అధికారంలో ఉందని చంద్ర బాబు కోర్టు నుంచి స్టే తెచ్చుకుంటున్నారని, బీజేపీతో మద్దతు లేకపోతే చంద్రబాబు జైలుకు వెళ్లేవారన్నారు. దీంతో ఎమ్మెల్యేకు, వైసీపీ నాయకుల మధ్య మాటల యుద్ధం కొనసాగింది. పోలీసులు కలుగజేసుకొని వైసీపీ నేతలను సభ నుంచి తీసుకెళ్లిపోయారు.



కుందేరులో ప్రతిజ్ఞ చేస్తున్న జడ్పీటీసీ సభ్యుడు శివరామకృష్ణప్రసాద్

సమస్యలు పరిష్కరించడమే జన్మభూమి ఉద్దేశం

ఉయ్యూరు, జనవరి 4: అన్ని శాఖల అధికారులను ప్రజల ముందుకు తీసుకువచ్చి సమస్యలు పరిష్కరించడమే జన్మభూమి - మాఊరు కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. నగర పంచాయతీ పరిధిలోని 4, 5 వార్డులకు అంబేద్కర్ నగర్‌లో గురువారం జన్మభూమి సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో రూ.కోట్లతో మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు జరిగాయన్నారు. పట్టిసీమ దండగ అన్న వారి నోళ్లు మూయించేలా నిర్మాణం పూర్తిచేసి కృష్ణా డెల్టాకు సాగు, తాగు నీరు అందించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. చైర్మన్ జంపాన పూర్ణచంద్రరావు, వైస్ చైర్మన్ టి.శ్రీనివాసబాబు, వార్డుల కౌన్సిలర్లు సోలె సురేష్ బాబు, పెనమూడి వాణి, ప్రత్యేకాధికారి శరత్‌బాబు, కమిషనర్ శేఖరరావు, వల్లభనేని సత్యనారాయణ, ఖుద్దూస్ తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసితులకు నివేశన స్థలాలు ఇవ్వాలి

జాతీయ రహదారి విస్తరణలో ఇళ్లు కోల్పోయిన పేద, బడుగు, బలహీన వర్గాలకు నివేశన స్థలాలు చూపించాలని ఆకునూరు సర్పంచ్ కాకాని విజయ్‌కుమార్ ఎమ్మెల్యే బోడె ప్రసాద్‌కు విజ్ఞప్తి చేశారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో జన్మభూమి గ్రామ సభ జరిగింది. కూల్చి వేసిన పశువైద్యశాల స్థానంలో మరో భవనం నిర్మించేందుకు నిధులు కేటాయించాలని కోరారు. ఎంపీపీ టి.గంగారత్నం, జడ్పీటీసీ సభ్యుడు మోహన్ రాజు, ఎంపీడీవో ఝాన్సీరాణి, ఈవోపీఆర్డీ కె.శ్రీనివాసరావు, పొట్లూరి మురళీకృష్ణ, కాకాని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు

కుందేరు/కందలంపాడు (కంకిపాడు), జనవరి 4: ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకే జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జడ్పీటీసీ సభ్యుడు గొంది శివరామకృష్ణ ప్రసాద్ అన్నారు. మండలంలోని కుందేరు, కందలంపాడు గ్రామాల్లో గురువారం జన్మభూమి మా ఊరు గ్రామ సభలు జరిగాయి. డిప్యూటీ సీఈవో ఎం.కృష్ణమోహన్, తహసీల్దార్ ఎల్లారావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు బొమ్మారెడ్డి ఉదయకుమారి, రామస్వామి, టీడీపీ జిల్లా నాయకులు తుమ్మలపల్లి హరికృష్ణ, కోటిరెడ్డి, నాని, బాయిరెడ్డి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పది మందికి జరిమానా

ఉయ్యూరు, జనవరి 4: పట్టణ పరిధిలో మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ పది మందిని గురువారం కోర్టులో హాజరుపర్చారు. ఉయ్యూరు జూనియర్ సివిల్ ఇన్‌చార్జి జడ్జి అనితారెడ్డి ఒక్కొక్కరికీ రూ.2 వేల జరిమానా విధించారు.

300 మందికి వైద్య పరీక్షలు



మందులు అందజేస్తున్న ప్రభాకరరావు, పరమేష్

పోరంకి (పెనమలూరు), జనవరి 4: పోరంకి మంచినేని వెంకటరత్నం చారిటీస్, గుడివాడ గురురాజు హోమియోపతి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని ట్రస్ట్ చైర్మన్ మంచినేని పరమేష్ ప్రారంభించారు. 300 మందికి వైద్య సేవలందించారు. వైద్యులు అన్నే రామకృష్ణ, హేమలత వైద్య సేవలందించారు. పోరంకి ఉప సర్పంచ్ అనుమోలు ప్రభాకర రావు, డి.వి.సుబ్బారావు పాల్గొన్నారు.



కందలంపాడులో మామిడి తోటలను పరిశీలిస్తున్న డీసీపీ గజరావ్ భూపాల్, ఈస్ట్ జోన్ ఏసీపీ విజయభాస్కర్, సీఐ శ్రీధర్‌కుమార్ తదితరులు

కోడిపందేలు, జూదం నిర్వహిస్తే కఠిన చర్యలు: డీసీపీ

కంకిపాడు, జనవరి 4: నిబంధనలు అతిక్రమించి కోడిపందేలు, జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని డీసీపీ గజరావ్ భూపాల్ హెచ్చరించారు. కందలంపాడు పరిధిలోని మామిడి తోటలను గురువారం ఆయన పరిశీలించారు. ఎక్కువగా కోడి పందేలు నిర్వహించే ప్రాంతాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తహసీల్దార్, ఎంపీడీవో, పశుసంవర్ధక శాఖ ఎన్జీవోలతో సమన్వయ కమిటీలు ఏర్పాటు చేసి గ్రామాల్లో నిత్యం పర్యటిస్తుండాలన్నారు. కోడి పందేలు నిర్వహించే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నిర్వాహకులపై బైండవర్ కేసులు నమోదు చేయాలని సూచించారు. ఇప్పటికే కంకిపాడు పరిధిలో 14 మందిని బైండవర్ చేసినట్లు చెప్పారు. హైకోర్టు కోర్టు ఆదేశాల మేరకు కోడిపందేలను నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈస్ట్‌జోన్ ఏసీపీ విజయభాస్కర్, సీఐ కె.శ్రీధర్‌కుమార్, తహసీల్దార్ ఎల్లారావు, ఎంపీడీవో మద్దినేని కృష్ణమోహన్, ఎస్సై హనీష్, వీఆర్వో నరసింహారావు పాల్గొన్నారు.